
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

అమరావతి
విజయవాడ

20

★★★★★ మంగళవారం 29 ఆగస్టు 2017



● విజయోత్సాహం



ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు కేక్ తినిపిస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన మంత్రులు, ఎమ్మెల్సీలు

బెట్టింగ్ మోత



- జిల్లాను తాకిన ఉప ఎన్నిక ఫలితం
- టీడీపీ క్యాడర్‌కు డబుల్ ధమాకా
- వైసీపీ అభిమానులకు 'ఓటమి' నష్టం
- నంద్యాల ఫలితంపై జిల్లాలో కోట్లలో బెట్టింగ్
- బెజవాడలోనూ భారీగా..
- టీడీపీ, వైసీపీ... 1-3, 1-1, 1-2

8

నంద్యాల విజయోత్సాహం జిల్లానూ తాకింది. అక్కడ బెట్టింగుల మోత ఇక్కడ మోగింది. ఉప ఎన్నిక ఫలితం అధికార పార్టీ క్యాడర్‌కు జేబులను నింపగా, పార్టీ ఓటమికి బెట్టింగ్ నష్టంతోడై వైసీపీ క్యాడర్‌ను కుంగదీసింది. ఎన్నిక సమయంలో అక్కడి గెలుపోటములపై జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయల్లో బెట్టింగ్‌లు జరిగాయి. ఫలితం టీడీపీకి అనుకూలంగా రావడంతో వైసీపీ శ్రేణులు భారీగా నష్టపోయాయి.

దసరా ఏర్పాట్లు షురూ



ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేసిన స్టీల్ బారికేడ్లు

6

రహస్య బెల్ట్

- ఫోన్లలో ఆర్డర్లు - ఇళ్లకు వెళ్తున్న సీసాలు
- అసలు ధరపై రూ.20, 30 వసూలు

17

భాషే... మన ఉనికి

'అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంటు సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా'.. నాకు తెలుగు రాదని నిస్సిగ్గుగా చెప్పుకునే ఆంధ్రులకు ప్రముఖ కవి కాళోజీ వేసిన చురక ఇది. మాతృభాషలో ఆలోచించలేనివారు, మాతృభాషలో మాట్లాడలేని వారు, మాతృభాషలో చదవలేనివారు, రాయలేని వారు పరాయి భాషలో తమ సృజనాత్మకతను ఎలా చాటగలరన్నది భాషా శాస్త్రవేత్తలు వేస్తున్న ప్రశ్న. మాతృభాషలో పట్టు సాధించిన నాడే అన్య భాషలపై పట్టు సాధించగలం. పొరుగున ఉన్న రాష్ట్రాలు తమ భాషకు తొలి ప్రాధాన్యమిస్తుంటే, మనం మాత్రం అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన మన భాషను వదిలి, పరాయి భాష వ్యామోహంలో పడి కొట్టుకుపోతున్నాం. భాషకు దూరమయిన తరువాత సహజంగానే మన సంస్కృతికీ దూరమవుతాం. మనదైన భాషను మరచిపోయాక మన ఉనికే ప్రశ్నార్థకమవుతుంది.. ఈ కఠోర వాస్తవాన్ని ఇప్పటికీ గుర్తించకుంటే తరువాత మనం వెనక్కి తిరిగి చూసుకుంటే ఏ ప్రయోజనం ఉండదని భాషాభిమానులు, భాషావేత్తలు హెచ్చరిస్తున్నారు. ఏ దేశమేగినా ఉన్న ఊరిని, కన్నవారిని, అమ్మ భాషను మరువని వారు మాత్రమే తమ ప్రాంత ఘనతను ప్రపంచానికి చాటగలుగుతారు. లేని నాడు ఉనికినే కోల్పోతారని హెచ్చరిస్తున్నారు. పండితులకే పరిమితమైన గ్రాంథిక భాష నుంచి 'వ్యావహారికం' వైపు తెలుగువారిని నడిపించిన గిడుగు పుట్టిన నేల ఇది. ఆయన పుట్టిన ఆగస్టు 29వ తేదీని ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం...

విజయవాడ కల్చరల్ : తెలుగు భాష తియ్యదనం... తెలుగు జాతి గొప్పతనం... తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూలధనం... తల్లిదండ్రి నేర్పినట్టి మాతృభాషరా... తెలుగు మరచిపోతే వాళ్లని నీవు మరిచినట్టురా... అన్నాడో సినీకవి. ఆంగ్లంపై పెరుగుతున్న వ్యామోహం మనల్ని అమ్మ భాషకు దూరం చేస్తోంది. తెలుగు భాషను ప్రమాదంలోకి నెట్టేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలే పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని 'నిర్బంధం' చేస్తున్నాయి. ఇక ప్రైవేటు పాఠశాలలు ఆంగ్లాన్ని బోధించడమే పనిగా పెట్టుకున్నాయి. చాలా మంది ఆంగ్లంలో మాట్లాడటం ఫ్యాషన్‌గా, తెలుగులో మాట్లాడటం నామోషీగా భావిస్తున్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో తెలుగులో మాట్లాడినందుకు జరిమానాలు విధించటం, శిక్షించడం కూడా చూస్తూనే ఉన్నాం. చాలా విద్యాసంస్థలు కేవలం తెలుగును ఒక భాషగా మాత్రమే బోధిస్తున్నాయి. ఇలాంటి వాతావరణంలో తెలుగు భాష ప్రమాదంలో పడిందా... అని ప్రశ్న వేసుకుంటే నిజమనే అనిపిస్తుంది. చదువు విజ్ఞానం కోసం కాదు.. సంపాదనకే అనే భావన నేడు తల్లిదండ్రుల్లో ఉంది. అందుకే తెలుగు మాధ్యమంలో చదివితే ఉన్నత ఉద్యోగాలకు దూరమవుతారనే అపోహతో తెలుగు భాషకు పిల్లల్ని పూర్తిగా దూరం పెట్టేస్తున్నారు. వాస్తవానికి మాతృభాషలో చదవడం, రాయడం వచ్చిన వారు మాత్రమే పరాయి భాషలను తేలిగ్గా నేర్చుకోగలరనేది వాస్తవం.

తెలుగు అడుగు.. గిడుగు...

తెలుగు భాషకు అసలు సిసలైన చిరునామా ఆయన. 'వచనాన్ని' వందలమందికి అందించిన ఆద్యుడు. ఆయనే గిడుగు వెంకట రామమూర్తి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడు. పండితుల భాషగా ఉన్న గ్రాంథిక భాషను కాదని, వ్యావహారిక భాషనే రాజ్య భాషగా చేసేందుకు ఉద్యమించి, విజయం సాధించిన భాషవేత్త. అందుకే గిడుగును అచ్చ తెలుగు పిచ్చర పిడుగు అని తెలుగు ప్రజలు ముద్దుగా పిలుచుకుంటారు. వ్యవహారిక భాష కోసం ఆయన ప్రత్యేకంగా 'తెలుగు' అనే మాసపత్రికను నడిపారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 1925లో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో నాలుగు గంటలపాటు ప్రసంగించి గ్రంథాల్లోని ప్రయోగాలను ఎత్తి చూపి, తన వాదానికి అనుకూలంగా ఆ సభలో తీర్మానం చేయించిన ఘనుడు. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకశక్తి ఉన్న ప్రతిఒక్కరికి దక్కింది. గిడుగు 1863 ఆగస్టు 29న శ్రీకాకుళం జిల్లా ముఖలింగక్షేత్ర సమీపంలోని పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. ఆయన జన్మదినాన్ని ప్రభుత్వం మాతృభాషా దినోత్సవంగా నిర్వహిస్తోంది.

మన భాష మృతభాషగా మారిపోతుంది



అమ్మ భాషను తర్వాతి తరాలకు అందించాల్సిన బాధ్యత మనదే. అందుకే కనుమరుగువుతున్న తెలుగు పదాలను సేకరించి భద్రపరచడంతో పాటు, నేటి ఆంగ్ల వైజ్ఞానిక పదజాలానికి తగిన తెలుగు పదాలను గ్రహించాలి. నేడు అంతర్జాల వినిమయం పెరుగుతోంది. దాని అవసరాలకు తగినట్లు తెలుగు లిఖిత ప్రతులను, శాస్త్ర భాషను అభివృద్ధి చేసి అందుకు సంబంధించిన గ్రంథాలను తీసుకురావాలి. అవి బోధనలో వాడాలి. తద్వారా తెలుగు అభివృద్ధి మరింత వేగవంతం అయి నేటితరం వారిలో ఎక్కువ మందికి అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వాలు ప్రజల్లో మాతృభాషపై అభిమానం పెంపొందించే భాషా దినోత్సవాలు జరపాలి. తెలుగులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేయాలి. ప్రస్తుతం 27 శాతం మంది పిల్లలు మాత్రమే తెలుగు మాధ్యమంలో చదువుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మన భాష మృతభాషగా మారే ప్రమాదం ఉంది. ప్రపంచంలోని 6000 భాషలలో 3000 ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయాని, 2025 నాటికి భారతదేశంలో కేవలం ఐదు భాషలు (హిందీ, బెంగాలీ, మరాఠీ, తమిళం, మలయాళం) మాత్రమే మిగులుతాయని ఐక్యరాజ్య సమితి విద్య సాంస్కృతిక సంస్థ పేర్కొంది. ఇదే నిజమైతే మన భాష మనకు మిగలదు.

- ఈమని శివనాగిరెడ్డి, సిఈవో విజయవాడ కల్చరల్ సెంటర్



● నేడు తెలుగు భాషా దినోత్సవం

● మాతృభాషలోనే మన మూలాలు
● అది మరచిన నాడు మన సంస్కృతికీ దూరమవుతాం

భాష దూరమైతే మూలాలు దూరమైనట్లే



చల్లపల్లి : తెలుగు భాష దూరమైతే మన మూలాలు దూరమైనట్లే. భాష మీద ప్రేమ ముఖ్యం. తెలుగుభాష మీద ప్రేమ సెంటిమెంట్ కాదు. భాషకు దూరమైతే తెలియకుండానే సంస్కృతికి దూరమవుతాం. ఇంట్లో మాట్లాడుకునే భాష ప్రాథమిక భాష. ఆంగ్లంపై మక్కువ పెంచుకుంటే తెలుగులో రెండు వేల పదాలను ఇంట్లో నేర్చుకుని వాక్య నిర్మాణం చేసుకునే అవకాశం లేకుండా పోతుంది. నేటితరాన్ని ఇంగ్లీష్ మీడియంవైపు మళ్లించటం మంచిది కాదు. తెలుగు మీడియంలో చదివిస్తూ ఇంగ్లీష్ నేర్పించటం చాలా ఉత్తమం. తెలుగు చదవటం ద్వారానే సృజనాత్మకత ఉంటుంది. పిల్లలకు ఏడేళ్లు వచ్చే వరకూ వేరే భాష నేర్పించరాదు. భాషకు పునాదులు పడే వయసు అది. ఆ తర్వాతే ఏ భాషైనా నేర్పించవచ్చు. హైస్కూల్ సెక్షన్ వరకూ తెలుగు మీడియంలో విద్యాబోధన చేసి.. ఇంగ్లీష్ మీద పట్టు సాధించేలా తర్ఫీదు ఇవ్వవచ్చు. పోగొట్టుకున్న భాషను మళ్లీ పొందాలంటే తెలుగు మీడియంవైపు దృష్టిసారించాల్సిందే.

- డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, జిల్లా జనవిజ్ఞానవేదిక గౌరవ అధ్యక్షులు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ సభ్యులు

తెలుగు రాని తరాన్ని తయారు చేస్తున్నారు



పాలకులకు చిత్తశుద్ధి ఉంటే మాతృభాషాభివృద్ధిపై దృష్టి సారించాలి. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలవారూ మాతృభాష కోసం పరితపిస్తున్నారు. మన రాష్ట్రంలో మాత్రం ప్రాథమికంగానే తెలుగు మాధ్యమం లేకుండా చేస్తున్నారు. ఇంటర్ వరకు తెలుగు మాధ్యమంలో విద్యావిధానాన్ని తీసుకువస్తామని సిఎం చంద్రబాబు గత రెండేళ్లుగా తెలుగు భాషా దినోత్సవం రోజున చెప్పుకొచ్చారు. తీరా ప్రాథమిక దశలోనే తెలుగును తుంచుతుంటే మాతృభాష ఇంకెక్కడ బ్రతుకుతుంది? అధికార భాషా సంఘం, అకాడమీలను ఏర్పాటు చేసి, తెలుగురాని తరాన్ని తయారు చేసే ప్రయత్నం చేస్తుంటే ఉపయోగమేముంది?

- డాక్టర్ గుమ్మా సాంబశివరావు - సాహితీవేత్త

బోధనా భాషకే బ్రతుకు



ప్రస్తుతం ఏ భాష బ్రతికి ఉండాలన్నా బోధనా భాషగా అది విద్యా విధానంలో ఉండాలి. అలా ఉంటేనే ఆ భాష చిరంజీవిగా వర్ధిల్లుతుంది. ప్రాథమిక విద్యలోనే తెలుగును తొలగిస్తే పదేళ్లకు అంతా తెలుగు మాట్లాడటం మానేస్తారు. రానున్న తరానికి తెలుగు అంటే తెలియని స్థితి ఏర్పడుతుంది. తెలుగు భాషను ఇంటర్మీడియట్ వరకు బోధన భాషగా అమలు చేస్తే తప్ప మరో మార్గం లేదు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివే ఏ విద్యార్థికీ తెలుగు అంటే తెలియదు. కాస్తో కూస్తో పల్లెటూళ్లలోను, వెనుకబడిన వర్గాల విద్యార్థుల్లోనూ తెలుగుభాష నిలిచి ఉంది. ప్రపంచ మార్కెట్ దృష్ట్యా ఉద్యోగాల ముసుగులో మాతృభాషను మరువటం ద్రోహమే.

- గారపాటి ఉమామహేశ్వరరావు - సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్...

అపారమైన జ్ఞాననిధి తెలుగు సొంతం

ఏ సాహిత్యంలో లేని జ్ఞాన నిధి, ఆధ్యాత్మిక వైభవం తెలుగు భాషలోనే ఉంది. ఒక అన్నమయ్య సంకీర్తనలు.. త్యాగరాజ కృతులు.. సంగీతానికే సూత్రాలు. వేమన, పోతన, పద్యాలు సామాజిక, జీవన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి. అటువంటి సాహిత్య సంపదను వదిలి పరభాషను నేర్చుకోవడం అజ్ఞానమనే చెప్పాలి. అన్నమాచార్య, త్యాగరాజస్వామి వంటి వాగ్గేయకారుల కీర్తనల ద్వారా, తెలుగు భాష ఒకవైపు గొప్పగా ప్రవహిస్తుంది.

- తాళ్లపాక శేషాధర రవి ఆచార్యులు (అన్నమయ్య 12వ వారసుడు)

ఆలోచనలో మార్పు రావాలి



తల్లిదండ్రుల ఆలోచనలో మాతృభాష పట్ల మార్పు రావాలి. ప్రభుత్వం కొంత వరకే చేయగలదు. ప్రాధికార సంస్థ అమలు జరిగిన తరువాత భాషా పరంగా ఎదురయ్యే అనేక అడ్డంకులకు పరిష్కారాలు ఆలోచిస్తుంది. తద్వారా వాటి అమలుకు కృషి చేస్తుంది. ప్రాధికారిక సంస్థ, అకాడమీలు అన్ని రంగాల్లో తెలుగు భాషను అమలు చేసే విధంగా తెలుగులో వాడే ఆంగ్ల పదాలకు ప్రత్యామ్నాయంగా నిఘంటువును తీసుకొస్తుంది.

-జి.వి.పూర్ణచంద్, కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

విద్యాధరపురం: పనికి వెళ్లకుండా మద్యానికి బానిసైన యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు భవానీపురం పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం అయోధ్యనగర్‌కు చెందిన తలగట్ల నాగరాజు (35) అదే ప్రాంతానికి చెందిన సరితను 2004లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆర్టిస్టుగా పని చేసే నాగరాజు ఉపాధి నిమిత్తం కొంతకాలం ఖమ్మం వెళ్లాడు. మద్యానికి బానిసై పనులకు వెళ్లకుండా భార్యతో గొడవపడుతూ వేధిస్తున్నాడు. దీంతో బంధువులు మందలించడంతో కొన్ని రోజులు డ్రైవర్‌గా పనిచేశాడు. ఎలాంటి మార్పు లేకుండా భార్యను వేధించటంతో ఆరు



ఆత్మహత్యకు పాల్పడ్డ నాగరాజు

సంవత్సరాల తరువాత నగరానికి వచ్చారు. రెండేళ్ల నుంచి భవానీపురం హెచ్‌బీ కాలనీలోని 300 ఎస్‌ఎఫ్‌టీ బ్లాక్‌లో నివసిస్తున్నారు. పది రోజుల క్రితం నాగరాజు భార్యతో గొడవపడి కొట్టాడు. దీంతో ఆమె పిల్లలను తీసుకుని అదే ప్రాంతంలోని తల్లి వద్దకు వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న నాగరాజు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పనుల కోసం ముందుగా డబ్బులు ఇచ్చిన వారు సోమవారం నాగరాజు ఇంటికి వెళ్లగా ఈ విషయం తెలిసింది. సంఘటనా స్థలంలో 'నా చావుకు ఎవరూ కారకులు కాదు.. నేను చేసిన అప్పులకు నా భార్యకు సంబంధం లేదు.. క్షమించండి.. ఇక సెలవు' అని రాసి ఉన్న సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏడుగురి అరెస్టు

వన్‌టౌన్: వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏడుగురిని గవర్నర్‌పేట పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కేదారేశ్వర పేటకు చెందిన నలుగురు, పాయకాపురానికి చెందిన ఒకరు, వాంబేకాలనీకి చెందిన ఒకరు, రాయనపాడుకు చెందిన మరొ కరు, ఇతర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి, నగరంలోని పలు ప్రాంతాలలో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. సోమవారం కేదారేశ్వరపేటకు చెందిన నలుగురు వ్యక్తులు బందరు లాకుల వద్ద ఆటోలో అనుమానాస్పదంగా ఉండగా స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా మరో ముగ్గురిని కూడా అదుపులోకి తీసుకొని ఏడుగురుపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎంబీఏ విద్యార్థిని

పోరంకి (పెనమలూరు): ఇంటి నుంచి అదృశ్యమైన ఎంబీఏ విద్యార్థిని వివాహం చేసుకుని సోమవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. పోలీసుల కథనం ప్రకారం పోరంకి శ్రీనివాస నగర్‌కు చెందిన ఎంబీఏ విద్యార్థినిని అదే ప్రాంతానికి చెం దిన రవి కుమార్ అపహరించాడని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రవికుమార్‌తో కలసి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన విద్యార్థిని తల్లి దండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. ఇద్దరూ మేజర్లు కావడంతో పోలీసులు వారిని పంపించి వేశారు.

బ్యాంకు ఖాతా నుంచి రూ.50 వేలు తస్కరణ

గుణదల: ఓటీపీ నంబరు ఆధారంగా ఓ వ్యక్తి ఖాతా నుంచి ఆగంతకులు ఆన్‌లైన్‌లో రూ. 50 వేలు డ్రా చేసినట్లు మాచవరం పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. క్రీస్తురాజపురంలో నివసిస్తున్న ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఆగంతకులు ఫోన్‌చేసి తాము బ్యాంకు హెడ్డాఫీసు నుంచి మాట్లాడుతున్నామని, మీ ఓటీపీ నంబరు చెప్పండి అని అడగ్గానే ఆయన నంబరు చెప్పారు. గంటల వ్యవధిలోనే ఖాతా నుంచి రూ.50 వేలు ఆన్‌లైన్‌లో డ్రాచేసేశారు. అదే తరహాలో భవానీపురానికి చెందిన వాసిరెడ్డి వేణుబాబుకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి మీ బ్యాంకు ఏటీఎం కార్డు కాలం చెల్లిందని, నంబరు మార్పు చేయాల్సి ఉంటుంది కాబట్టి ఓటీపీ నంబరు చెప్పండని అడగటంతో ఆయన నంబరు చెప్పారు. ఆన్‌లైన్‌లో చీటింగ్ జరగడంతో మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాచవరం పోలీసులు తెలిపారు.

లారీలో రూ.2లక్షల విలువైన సరకు అపహరణ

కానూరు (పెనమలూరు): కొత్త ఆటోనగర్‌లో ఒక కంపెనీకి ఆయిల్ టిన్నులు దిగుమతి చేసేందుకు వచ్చిన లారీ నుంచి రూ.2 లక్షల సరకు చోరీ అయినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ముంబయి నుంచి లూబ్రికెంట్ ఆయిల్ లోడుతో బయలుదేరిన కేవీ 39 - 9144 నంబర్ గల లారీ ఈ నెల 19న కానూరు కొత్త ఆటోనగర్‌లోని సోషల్ ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు దిగుమతి కోసం వచ్చింది. లారీలో సరకు ను దిగుమతి చేసేందుకు పైకి ఎక్కి చూడగా టార్పాలిన్ కోసి అందులోని రూ.2 లక్షల విలువైన 156 ఆయిల్ టిన్నులు చోరీ చేసినట్లు గుర్తించారు. దిగుమతి ఇన్‌చార్జి వజ్జల హేమంత్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

గుణదల: స్తంభంపై నుంచి జారిపడి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు సోమవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం రాజరాజేశ్వరీపేటకు చెందిన బోని అప్పారావు (37) ఫ్లెక్సీలు కడుతూ జీవనం సాగిస్తున్నాడు. పటమట ప్రాంతంలో మహాత్మాగాంధీ రోడ్డుపై ఆదివారం విద్యుత్ స్తంభాలు ఎక్కి ఫ్లెక్సీలు కడుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అప్పారావును తోటి కార్మికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడి అరెస్టు

పోరంకి (పెనమలూరు): మూడేళ్ల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఒడిశాకు చెందిన కార్మిక కుటుంబం ఐదు నెలల క్రితం పోరంకిలోని ఒక అపార్ట్‌మెంట్ నిర్మాణ పనులకు వచ్చారు. వీరికి మూడేళ్ల బాలిక ఉంది. కోల్‌కతాకు చెందిన రొబిన్‌మందన్ (బిస్వాస్) శనివారం రాత్రి బాలికకు మాయమాటలు చెప్పి పంట పొలాల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

ప్రైవేటు ట్యూటర్‌పై అత్యాచారం కేసు

వన్‌టౌన్: ఓ వివాహితతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న ట్యూటర్‌పై వన్‌టౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. వన్‌టౌన్ బ్రాహ్మణ వీధికి చెందిన మిత్ర సుబ్రహ్మణ్యం (25) ట్యూషన్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను ఏడేళ్ల క్రితం కేదారేశ్వరపేటలోని లోటస్‌లో పలువురు విద్యార్థులకు ట్యూషన్ చెప్పేందుకు ఇంటికి వెళ్లేవాడు. అదే ప్రాంతానికి చెందిన వివాహిత (34) తన ముగ్గురు కుమార్తెలకు ట్యూషన్ చెప్పాలని కోరడంతో వారికి కూడా ప్రతిరోజు ఇంటికి వెళ్లి ట్యూషన్ చెప్పేవాడు. ఈ నేపథ్యంలో ఆమెతో పరిచయం పెంచుకుని వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. కొద్దికాలం తరువాత ఇద్దరి మధ్య గొడవ జరగటంతో బాధితురాలు సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇరువర్గాల పెద్దలు రాజీ చేశారు. రెండేళ్ల నుంచి సుబ్రహ్మణ్యం బ్రాహ్మణ వీధిలో ఓ ఇల్లు అద్దెకు తీసుకొని బాధితురాలితో మళ్లీ మాట్లాడుతూ తన రూమ్‌కు రావాలని బెదిరించాడు. దీంతో ఆమె నిత్యం అతని రూమ్‌కు వెళ్తుంది. కొన్ని రోజుల నుంచి రూ.4.50 లక్షలు ఇవ్వాలని, లేకపోతే నీ ఫొటోలు బయట పెడతానని బెదిరించడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిపై అత్యాచారం కేసు నమోదు చేశారు.

అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

హనుమాన్ జంక్షన్: దొంగచాటుగా రవాణా చేస్తున్న గుట్కా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గన్నవరానికి చెందిన కె.వెంకన్న తాడేపల్లిగూడెం నుంచి రూ.22 వేల విలువైన గుట్కా ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్సై బెజవాడ తులసీధర్ నిఘా ఉంచి అతడు ప్రయాణిస్తున్న వాహనాన్ని నిలువరించి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.

సెప్టెంబర్ 11 నుంచి ఇంటింటికి టీడీపీ: ఉమా

గొల్లపూడి: నియోజకవర్గంలో సెప్టెంబర్ 11వ తేదీ నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి ఉమా తెలిపారు. కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లోని టీడీపీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. గ్రామ గ్రామాన ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలును వివరిస్తానన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: అర్జున్‌రెడ్డి
నారాయణ : వివేకం

పచ్చ పెసల కొనుగోలు కేంద్రం కావాలి

- అరకొరగా పండిన పంట
- వర్షాలకు తడిసిపోతున్న వైనం
- మద్దతు ధర కల్పించాలంటున్న రైతులు

మైలవరం: ఖరీఫ్‌లో అరకొరగా పండిన పచ్చపెసల విక్రయాల కోసం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వారం రోజులుగా మైలవరం మార్కెట్‌యార్డులో పెసలను విక్రయించేందుకు రైతులు పడిగాపులు పడుతున్నారు. పచ్చపెసలు కొనే నాథుడే కరవయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రగూడెంకు చెందిన 10 మంది రైతులు పచ్చపెసలతో మార్కెట్‌యార్డులో ఎదురుచూస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఆరబోసిన పెసలు తడిసిపోయాయి. పట్టాలు కప్పినా ఫలితం లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. తడిసిన పెసలను వారు సోమవారం ఎత్తి తిరిగి వేరే చోట ఆరబోసుకుంటున్నారు. పెసలకు గిట్టుబాటు ధర లేక కొందరు అయిన కాడికి అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.5575 ప్రకటించినప్పటికీ దళారులు రూ.4500కే కొనుగోలు చేసేందుకు సిద్ధపడటం గమనార్హం. గత ఏడాది క్వింటా పెసలు రూ.5050కు ప్రభుత్వం కొనుగోలు చేసింది. అక్టోబర్‌లో పెసల కొనుగోలు కేంద్రం తెరచి ఆఖరిలో అరకొరగా రైతుల వద్ద నుంచి కొనుగోలు జరిపారు. ఈ ఏడాది ఆగస్టులోనే పెసల కొనుగోలు కేంద్రాన్ని తెరచి మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు జరపాలని రైతులు కోరుతున్నారు. పెసలు మద్దతు ధరపై కొనుగోలుకు ఏ ఒక్క వ్యాపారి మార్కెట్ కమిటీ వైపు రావడం లేదని రైతులు వాపోతున్నారు.

పెసలకు మద్దతు ధర ప్రకటించాలి: సీపీఎం

పచ్చపెసలకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్‌లో అరకొరగా పండిన పెసలకు ప్రభుత్వం ఇప్పటివరకూ మద్దతు ధర ప్రకటించకపోవడాన్ని నాయకులు దుయ్యబట్టారు. ఈ మేరకు మైలవరం మార్కెట్‌యార్డులో ఆరబోసిన పచ్చ పెసలను పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకర్లతో రైతుసంఘం జిల్లా కార్యదర్శి పీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పచ్చపెసలకు మద్దతు ధర ప్రకటించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. మంత్రి ఉమా స్పందించి రైతుల గురించి పట్టించుకోవాలన్నారు. పెసల కనీస మద్దతు ధర రూ.6 వేలగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాటికి కొనుగోలు కేంద్రం తెరవాలని లేనిపక్షంలో ఆందోళనకు దిగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి రావూరి సుబ్బారావు, ఎండీ జానీ, రైతులు పాల్గొన్నారు.


తడిసిన పెసలను ఎత్తుతున్న రైతన్నలు

పచ్చ పెసలు కొనే నాథుడే లేడు


పచ్చపెసలు కొనే నాథుడే కరవయ్యారు. అరకొరగా పండిన పెసలను రూ.4500కు అడుగుతున్నారు. తక్షణం ప్రభుత్వ పెసల కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి. మద్దతు ధర ప్రకటించాలని కోరుతున్నాం.
- బడుగు శ్రీనివాసరావు, రైతు

చంద్రబాబుపైనే ముస్లింల విశ్వాసం

జి.కొండూరు: నవ్యాంధ్రను అభివృద్ధి చేయగల సత్తా ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబేనని నమ్మి నంద్యాలలో ముస్లిం సోదరులు టీడీపీకి ఓట్లు వేశారని నియోజవర్గ సమన్వయకర్త, ముస్లిం నేత షేక్ కరిముల్లా తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఒక్కసారి నమ్మితే కడవరకు గుర్తుంచుకునే స్వభావం ముస్లిం సోదరులదన్నారు. టీడీపీకి ఓటు వేసిన ప్రతి ఒక్క ముస్లిం కుటుంబానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భీంరాజుగుట్టలో మౌలిక వసతులు కల్పించాలి


బీసీ సమన్వయ కమిటీకి వినతిపత్రం అందజేస్తున్న భీంరాజుగుట్ట వాసులు

ఇబ్రహీంపట్నం: భీంరాజుగుట్టలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ బీసీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు ఎన్.శంకరరావు కోరారు. బీసీ సమన్వయక కమిటీ సభ్యులు సోమవారం భీంరాజుగుట్టలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 150 కుటుంబాలు నివసిస్తున్న భీంరాజుగుట్టలో డ్రెయినేజీ, తాగునీటి సౌకర్యం, రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించేంత వరకు బీసీ సమన్వయ కమిటీ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డి.మల్లికార్జునరావు, అధికార ప్రతినిధి టి.రాము, వేణుగోపాల్, శ్రీకాంత్, వెంకటేష్, జాని షరీఫ్ రాధ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కొండపల్లి విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులతో కొండపల్లి జడ్పీహెచ్ ఉపాధ్యాయులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు కొండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల(బాలుర) విద్యార్థులు తొమ్మిది మంది ఎంపికయ్యారు. రెండు రోజుల క్రితం కృష్ణలంకలో జరిగిన సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఎంపికైన విద్యార్థులు సెప్టెంబర్ 2వ తేదీ నుంచి జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ ఎ.రాజశేఖర్, విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు జి.బి.కె.సుధారాణి అభినందించారు.

మీ కోసంలో నాలుగు దరఖాస్తులు

రెడ్డిగూడెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో రామకృష్ణనాయక్ తెలిపారు. పెన్షన్ల కోసం 1, పక్కాగృహాల కోసం 1, ఇతరులు 1, కూనపరాజుపర్వలో కొత్తపేటలో రహదారిని సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసి, ఇరువైపులా డ్రెయినేజీ నిర్మించాలని కోరుతూ అర్జీని ఎంపీడీఓ రామకృష్ణనాయక్‌కు గ్రామస్థులు అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు


రైతు శిక్షణలో మాట్లాడుతున్న ఏవో సంధ్యారాణి

రెడ్డిగూడెం: ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల రైతులు తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారిణి కె. సంధ్యారాణి తెలిపారు. మండలంలోని నాగులూరు ఎంపీపీ పాఠశాల ఆవరణలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేలలోని సూక్ష్మజీవులను ఉపయోగించుకుని ఆవు పేడ వంటి వాటితో సేంద్రియ కర్షనం పెంచుకోవచ్చన్నారు. ఎరువులు, పురుగు మందుల కోసం ఖర్చు తగ్గించుకుని ఆదాయం పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.విజయబాబు, ఏఈవో కేవీఎన్ తోయజాక్షుడు, సీఆర్పీ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

గొల్లపూడిలో రెవెన్యూ గ్రామ సభ నేడు

గొల్లపూడి: గొల్లపూడి గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు వీఆర్వో చందు ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు కార్యక్రమం రైతుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు తమ సమస్యలను ఈ సభలో పరిష్కరించుకోవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

జి.కొండూరు: పశువుల్లో సోకే గాలికుంటు వ్యాధి పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని మండల పశు వైద్యాధికారిని ఎం.ప్రమీళారాణి సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. మండలంలోని పశువులకు ఈ నెల 26 నుంచి గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమాన్ని సెప్టెంబర్ 25 వరకు కొనసాగిస్తామన్నారు. మూడు నెలలు దాటిన ప్రతి పశువుకు టీకాలు వేయించాలన్నారు.

ఎన్టీటీపీఎస్ సీ కాలనీలో సరస్వతి పూజ

ఇబ్రహీంపట్నం: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సీ కాలనీలో సరస్వతి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. గరిమెళ్ల రామచంద్రమూర్తి మంత్రోచ్ఛరణల మధ్య విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎన్టీటీపీఎస్ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పరమానందయ్య శిష్యుల హాస్యనాటిక ప్రదర్శించారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఎం.వి.వి.సత్యనారాయణ, కె.వి.రమణ పాల్గొన్నారు.


నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించడంతో టీడీపీ కార్యకర్తలు, నాయకులు సోమవారం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో సంబరాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. -ఇబ్రహీంపట్నం

ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి

రెడ్డిగూడెం: ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఈ నెల 31న ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పామర్రులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాది ప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ ఉపకులాలకు మేలు చేయాలని కోరారు. దండు వీరయ్య మాదిగ నాయకత్వంలో జరిగే ఈ సభకు వేలాదిగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని మల్లాది ప్రసాద్ కోరారు.

గ్రామాల్లో నంద్యాల సంబరాలు



రెడ్డిగూడెం మెయిన్ సెంటర్‌లో...



జి.కొండూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

మైలవరం: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంపై మైలవరం ప్రాంతంలో సోమవారం టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేశపాం బాబూరావు, బత్తుల కొండలు, గణపవరం మాజీ సర్పంచ్ ఎలిసల కోటేశు, సందిపాం రమేష్, గుంటక వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయబాబు పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం

గొల్లపూడి: చంద్రబాబు అభివృద్ధి పనులకు ఉప ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారని స్థానిక టీడీపీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్రావాసు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, నిరంతరం అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని చంద్రబాబు తీసుకువెళుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, దుర్గగుడి పాలక మండలి సభ్యులు గూడపాటి పద్మశేఖర్, ఉపసర్పంచ్ నాగరాజు, జాలిపర్తి గోపాలకృష్ణ, బొమ్మసాని సుబ్బారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జి.కొండూరులో సంబరాలు

జి.కొండూరు: నంద్యాలలో టీడీపీ గెలుపుతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబారాల్లో మునిగిపోయారు. మండల కేంద్రమైన జి.కొండూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద, సెంట్రల్ బ్యాంకు ఎదుట జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. కార్యక్రమంలో ఉయ్యూరు నరసింహారావు, తాడికొండ వెంకట కృష్ణారావు, పంటాపంచల నరసింహారావు, మరీదు నరసింహారావు, మండాది కోటేశ్వరరావు, కుక్కల శ్రీనివాసరావు, పజ్జూరు రవికుమార్, కందుల విశ్వకుమార్ తదితరులున్నారు.

నంద్యాల గెలుపుతో ముస్లిం, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధిని కాంక్షించే టీడీపీ వైపే ఉన్నారని కవులూరు నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేత జువ్వా రామకృష్ణ, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి గంగాధరరావు, నూతక్కి సునీల్, మైనార్టీ మండల సెల్ అధ్యక్షుడు దస్తగిరి, బొర్రా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుతో కోడూరు టీడీపీ నేతలు సంబరాల్లో మునిగిపోయారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడిపూడి సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యుడు మన్నె కోటిబాబు, కస్తాల వరప్రసాద్, పుల్లూరు శ్రీను, గుడిపూడి శ్రీను పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో నంద్యాల ఉప ఎన్నికలో విజయం సాధించడంతో మండలంలోని టీడీపీ శ్రేణుల సంబరాలు మిన్నంటాయి. రెడ్డిగూడెం ప్రధాన సెంటర్‌లో పార్టీ మండల కోశాధికారి మల్లిఖార్జునరావు, అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్‌ను ప్రజలు తిరస్కరించారని, టీడీపీని ఆదరించారన్నారు. ప్రజలు ధర్మం వైపు నిలబడి తమ పార్టీకి ఓటు వేశారన్నారు. ఈ విజయం అభివృద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురేష్‌రెడ్డి, వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, గూండ్రు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'సానుభూతి, ధన బలంతోనే విజయం'

రెడ్డిగూడెం: నంద్యాల ఉప ఎన్నికలో అధికార టీడీపీ విజయం కేవలం భూమా కుటుంబంపై ఉన్న సానుభూతి, ధన బలమే కారణమని వైసీపీ మండల కన్వీనర్ పాలంకి మోహనమురళీరెడ్డి సోమవారం పేర్కొన్నారు. రెడ్డిగూడెంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో అదే నియోజకవర్గంలో శిల్పా మోహన్‌రెడ్డి రెండుసార్లు 49వేల మెజార్టీతో గెలుపొందారని, ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమేనన్నారు. రాబోయే ఎన్నికలకు ఈ ఉప ఎన్నిక రెఫరెడం కాదని, రాబోయే రోజుల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతికార్యకర్త కృషిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కుప్పిరెడ్డి ప్రసాదరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాబరు తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

గొల్లపూడి: అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని భవానీపురం సీఐ కె.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం సాయంత్రం గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అపార్ట్‌మెంట్లు, గ్రూప్‌హౌస్‌ల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు, ఇతర ఘటనలు జరిగితే వెంటనే పరిష్కరించవచ్చన్నారు. గ్రామంలో ఇప్పటికే కొన్ని చోట్ల ఏర్పాటు చేశారని, మిగిలిన వారందరూ విధిగా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దాతలు సహకారంతో ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసినట్లయితే గ్రామంలో ఎవరైనా అఘుంతకులు వచ్చినా కనిపెట్టవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ ఎంపీటీసీ సభ్యుడు బొర్రా తిరుపతిరావు, వార్డు సభ్యులు నూతులపాటి వెంకటేశ్వరరావు కార్యదర్శి గరిమెళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వదలని వర్షం

- పత్తి చేలకు చేటు
- మాగాణికి మేలు



ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం

జి.కొండూరు: అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో జన జీవనం అస్తవ్యస్తంగా తయారైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు చిరుజల్లులు పడుతూ ఉండటంతో అటు కూలీలకు పని లేకుండా పోయింది. భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి దాదాపు ఇలానే ఉంది. మరి కొద్ది రోజులు ముసురు ఉంటే కూలీలకు ఇబ్బందులు తప్పవు. ఈ వర్షం మాగాణికి మేలు చేస్తున్నా, పత్తికి మాత్రం చేటు చేస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ముసురు కారణంగా పత్తి పంటపై పేను బంక ఆశిస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. దబాటు వాన కురిస్తే పత్తి మొక్కలపై ఉన్న పేనుబంక కారిపోతుందని, వర్షం కారణంగా మందులు పిచికారి చేయలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు.

పీఆర్టీయూ మైలవరం మండల అధ్యక్షుడు

గోపాల్‌కు మదర్ థెరెసా అవార్డు

- అందజేసిన మాజీ గవర్నర్ రోశయ్య

మైలవరం: పీఆర్టీయూ మైలవరం మండల అధ్యక్షుడు పి.గోపాల్‌కు మదర్ థెరెసా అవార్డు లభించింది. అవార్డును మదర్ థెరిస్సా హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ సోషియో వాలంటరీ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు గోపాల్‌కు ప్రదానం చేశారు. థెరిస్సా జయంతి రోజు 27న పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి హైదరాబాద్‌లో తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య నుంచి అవార్డును గోపాల్ అందుకున్నారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డును గోపాల్ మాస్టార్ విద్యా, సామాజిక రంగాల్లో సేవలందించి గుర్తింపు పొందారు. కార్యక్రమంలో తెలంగాణ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాతూరి సుధాకరరెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు గోపాల్‌ను పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కె. కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

టీడీపీలోకి వైసీపీ నాయకులు



టీడీపీలో చేరిన వైసీపీ నాయకులతో మంత్రి ఉమా

జి.కొండూరు: జడ్పీటీసీ మాజీ సభ్యుడు, వైసీపీ నాయకురాలు దగ్గుమల్లి భారతి సోమవారం మంత్రి ఉమా సమక్షంలో టీడీపీలో చేరారు. ఆమెతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరారు. దుగ్గిరాలపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వైసీపీ నేత రెడ్డిబోయిన బాలయ్యతో పాటు రెడ్డిబోయిన రమేష్, పట్టా పెద వెంకటేశ్వరరావు, టి.రాముడు, టి.గోపీ, జె.నరసింహారావు, జె.వాసు, కె.జనార్ధనరావు, ఎం.బాలకృష్ణ, కె.కృష్ణ, కె.వెంకయ్య, సీపీఎం నేత బి.చినవెంకటేశ్వరరావులు మరో ఐదారు కుటుంబాల వారు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ సంపసాల వెంకట కృష్ణారావు, గుదె నరసింహారావు, కిలారు సాంబశివరావు, వీరవల్లి తిరుపతిరావు, గుదె రాంబాబు, పెద కోటేశ్వరరావు, ఎం.వెంకట నరసయ్యలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో చంద్రశేఖర్

జి.కొండూరు: మండల కేంద్రమైన జి.కొండూరులో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను సోమవారం డీఎల్‌పీవో చంద్రశేఖర్ పర్యవేక్షించారు. పులివాగులో వ్యర్థాలతో పాటు కొబ్బరి బొండాలు పారబోస్తున్న దుకాణ యజమానులతో ఆయన పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటీసులు అందుకున్న వారు బొండాలు, వ్యర్థాలను పులివాగులో వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. వేడి ఆహార పదార్థాలనే తినాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు రమణ, కుసుమ, బసవలింగేశ్వరరావు, సీహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెలగలేరులో..

మండలంలోని వెలగలేరు గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణకు ఆయిల్‌బాల్స్ వేసినట్లు కార్యదర్శి విజయ్‌కమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మురుగు నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

దసరా ఏర్పాట్లు ఘరూ

మహామండపం వద్ద గార్డెన్ నిర్మాణం



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) దుర్గామల్లేశ్వర దేవస్థానంలో సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభం కానున్న దసరా మహోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు సంబంధించిన పనులతో పాటు, ఇప్పటికే తలపెట్టిన మరి కొన్ని అభివృద్ధి పనులు కూడా చకచకా సాగుతున్నాయి

● సిమెంట్ రోడ్డుగా ఘాట్‌రోడ్డు నిర్మాణం

తారురోడ్డుగా ఉన్న ఘాట్‌రోడ్డును సిమెంట్‌రోడ్డుగా మారుస్తున్నారు. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. మిగతా పనులను దసరా నాటికి పూర్తి చేయనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ఏడాది మేలో సుమారు రూ.5 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా ఫుట్‌పాత్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. చైనావాల్ వద్ద వాహనాలు నిలిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఘాట్‌రోడ్డులో ఆంజనేయస్వామి గుడికి ఎగువన పిట్లగోడ నిర్మాణం కొనసాగుతోంది.

● ఘాట్ రోడ్డులో స్టీల్ బారికేడ్లు

ఘాట్‌రోడ్డులో క్యూల కోసం స్టీల్‌బారికేడ్లను వినియోగిస్తున్నారు. స్టీల్ బారికేడ్లు ఇప్పటివరకు మహామండపంలో 5, 4 అంతస్తుల్లో ఉన్నాయి. గతంలో క్యూల కోసం ఆర్‌అండ్‌బికి చెందిన ఇనుపబారికేడ్లను వాడేవారు. స్టీల్ బారికేడ్లు చూడడానికి అందంతో పాటు, గాయాలు కావడం, వస్త్రాలు చినగడం ఉండదని, స్టీల్ బారికేడ్లు దేవస్థానానికి చెందినవే కావడంతో అదనంగా వ్యయం చేయాల్సిన పనిలేదని అధికారులు పేర్కొన్నారు.

● పెర్గోలా పనులు ప్రారంభం

పెర్గోలా పనులు ప్రారంభమయ్యాయి. పురావస్తు శాఖ అభ్యంతరాల మేరకు అక్కన్న మాదన్న గుహల ఎదురుగా అర్జున వీధిలో ఎడమవైపు పెర్గోలా పనులను నిలిపివేశారు. దీనికి ఎదురుగా (అదర్‌సైడ్)రోడ్డులో కుడివైపున పెర్గోలా నిర్మాణాలు ఊపందుకున్నాయి. పెర్గోలా పూర్తయితే అర్జునవీధికి సరికొత్త హంగు వస్తుంది. అమ్మవారి ఆలయానికి మహామండపం మీదుగా వెళ్ళే ఈ మార్గం సుందరాకృతి దాల్చనున్నది. రూ.8 కోట్ల వ్యయంతో దాదాపు 350 మీటర్ల మేరకు పెర్గోలా నిర్మాణాలు చేపట్టాలని తొలుత నిర్ణయించారు. అయితే ఇప్పుడు వందమీటర్ల నిడివిలో అదర్ సైడ్ పెర్గోలాను నిర్మిస్తున్నారు. ఉత్సవాల సమయంలో పెర్గోలాను అందంగా అలంకరిస్తారు. రాతి స్తంభాలతో చక్కని డిజైన్‌తో నిర్మాణాలు చేస్తున్నారు.

● సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్, తలనీలాల పాయింట్

సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్ పాయింట్, తలనీలాల సమర్పణ పాయింట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. అక్కడ వున్న మట్టిని తొలగించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. క్యూలలో భక్తజనం ఎక్కువైనపుడు హోల్డింగ్ పాయింట్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి మరల భక్తజనాలను రెగ్యులర్ క్యూలోకి తరలిస్తారు. హోల్డింగ్ పాయింట్ పక్కనే తలనీలాల సమర్పణకు ఏర్పాట్లు చేస్తారు.

మహామండపం పక్కన మినీ గార్డెన్‌ను ఏర్పాటు చేయనున్నారు. భక్తులు ఎవరైనా సేద తీరాలనుకుంటే ఈగార్డెన్‌లోకి వెళ్ళవచ్చు. గార్డెన్‌ను సుందరంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రానైట్ రాళ్ళను అంచులుగా పేర్చి అందమైన పూల మొక్కలను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. పనులు కొద్దిరోజుల క్రితం

పనులు ప్రారంభమయ్యాయి, దసరా నాటికి ప్రారంభించేలా పనులు చేస్తున్నారు. దీనికి రూ.75 లక్షల వ్యయం చేస్తున్నారు.

● ఘాట్‌రోడ్డులో స్టీల్ బారికేడ్లు ● చురుగ్గా పెర్గోలా నిర్మాణం

● మహామండపం పక్కన గార్డెన్ ● సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్ ఏరియా



దసరా ఉత్సవాల పనులను ప్రారంభించాం. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఘాట్‌రోడ్డులో ఈసారి స్టీల్‌బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నాం. యదావిధిగా కెనాల్‌రోడ్డులోని వినాయకుడి గుడినుంచి క్యూలు ఘాట్‌రోడ్డు వరకు, ఈతరువాత అమ్మవారి దర్శనం కోసం టికెట్ క్యూలు, ఉచిత క్యూలు ఉంటాయి. అశోక్‌స్తంభం ప్రాంతంలో పాదచారులకు ఇబ్బంది లేకుండా గతంలోలా ఇనుపమెట్ల బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నాం. ఈసారి

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

మంచినీటిని కూడా ప్యాకెట్లలో కాకుండా డ్రమ్ముల్లో ఉంచి పంపులద్వారా పట్టుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నాం. విద్యార్థులు, పిల్లలు మంచినీటి విలువ తెలుసుకోకుండా పిచికారీ చేస్తూ ఆడుకుంటున్నారు. పైగా ప్యాకెట్ల కంటే డ్రమ్ముల ద్వారా నీరుచౌకగా కూడా ఉంటుంది. ఘాట్‌రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తవుతుంది. రోడ్డు పటిష్టత దృష్ట్యా దసరా ఉత్సవాల వరకు రోడ్డునువినియోగంలోకి తీసుకురావడం లేదు. ఘాట్‌రోడ్డుతో పాటు పలు పనులు కూడా పూర్తవుతున్నాయి. ఒకటో తేదీ నుంచి కెనాల్‌రోడ్డులో బ్యారికేడ్లను, క్యూలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

- దుర్గగుడి ఈఈ భాస్కర్

● రెండేళ్ల వరకు మల్లేశ్వరాలయం లేనట్టే..

మల్లేశ్వరాలయం మరో రెండు సంవత్సరాలకు గాని సిద్ధం కాదని తెలుస్తోంది. మల్లేశ్వరాలయం చుట్టూ ఉన్న నిర్మాణాలను ఇప్పటికే పడగొట్టారు. ముఖ్యంగా మల్లేశ్వరాలయం దక్షిణంవైపున ఉన్న ప్రాకారాలను కూల గొట్టారు. మూడు కోట్ల వ్యయంతో శివాలయ నిర్మాణ పనులను మే నెలలో ప్రారంభించారు. అయితే దిగువ నుంచి ఎగువకు ప్రత్యేక పిల్లర్లు వేసి, ఆలయాన్ని గతంలో కంటే ఎక్కువ వైశాల్యంతో తీర్చి దిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో రెండు సంవత్సరాలకు గాని ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ఈలోగా మల్లేశ్వరస్వామి అంశను చొప్పించి ప్రతిష్ఠించిన ప్రత్యేక స్ఫటికలింగాన్ని దర్శించుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉపాలయమైన నటరాజస్వామి ఆలయానికి ఎదురుగా స్ఫటికలింగంతో ప్రత్యేక మందిరం ఉంది..

● అండర్ గ్రౌండ్ సబ్‌వే

దుర్గాఘాట్‌లో కృష్ణానదిలో స్నానం చేసిన భక్తులు ఘాట్‌రోడ్డుకు చేరుకునేందుకు వీలుగా సబ్‌వేను నిర్మిస్తున్నారు. దీనిని కూడా దసరా ఉత్సవాల నాటికి సిద్ధం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రోడ్డుపైన ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొనకుండా, భక్తులు సబ్‌వే లోనుంచే కొండవద్దకు చేరుకునే అవకాశం ఉంది. అయితే ఈ సబ్‌వేకు అనుకుని ఉన్న కొండ భాగాన్ని పటిష్ట పరచాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

● పాత బొడ్డుబొమ్మ సెంటర్ వద్ద

పాతబొడ్డుబొమ్మ సెంటర్ వద్ద రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. ఇక్కడ ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం పిల్లర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ రోడ్డంతా గండ్లు పడింది. ఇటుగానే కెనాల్‌రోడ్డులో వినాయకుడి గుడి వద్ద నుంచి ప్రారంభమైన క్యూలు వెళతాయి. ఈ రోడ్డును బాగు చేయాలంటే అటు ఆర్ అండ్ బి గాని, ఇటు జాతీయ రహదారి విభాగం గాని, ఎవరిదైతే వారు బాగు చేయాల్సి ఉంటుంది. సమన్వయ కమిటీ సమావేశం జరిగితేనే గాని రోడ్డును ఎవరు బాగుచేయాలన్నదానిపై స్పష్టత రాదని చెబుతున్నారు.

● కుమ్మరిపాలెం సెంటర్

ఫ్లై ఓవర్ కారణంగా కుమ్మరిపాలెం సెంటర్ అస్తవ్యస్తంగా మారింది. కుమ్మరిపాలెంలో పాత రోడ్డునుంచి వాహనాలను అనుమతించడం లేదు. ముఖ్యంగా ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా దుర్గగుడి ఘాట్‌రోడ్డు పక్క నుంచి కుమ్మరిపాలెం వరకు ఉన్న రోడ్డులో ఒక భాగం బాగా మట్టిరోడ్డుగా మారింది. నిరంతరం వాహనాలు తిరుగుతూ రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో గిరిప్రదక్షణ చేయాలనుకునే భక్తులకు ఇబ్బంది కరంగా మారనున్నది. భక్తుల కోసం ఒక డెడికెటేడ్ మార్గాన్ని ఇప్పటి నుంచే రూపొందించక పోతే ఇబ్బందులు పడాల్సిందే.

● రామరాజ్యనగర్ సెంటర్

గట్టువెనుక సొరంగ మార్గానికి సమీపాన ఉన్న రామరాజ్యనగర్ సెంటర్ కూడా రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. గిరి ప్రదక్షణ చేసే భక్తులు ఈ మార్గం ద్వారానే కబేళారోడ్డువైపు, చనుమోలు వెంకట్రావ్ ఫ్లై ఓవర్ వైపు వెళ్ళి పాలఫ్యాక్టరీ మీదుగా కెటీరోడ్డు, బ్రాహ్మణవీధి, రథం సెంటర్‌ల మీదుగా తిరిగి కొండకు చేరుకోవాల్సి ఉంటుంది. దుర్గగుడి ఫ్లై ఓవర్ నిర్మాణం సందర్భంగా రామరాజ్యనగర్ సెంటర్ ట్రాఫిక్ రద్దీతో ఉంటోంది. గొల్లపూడి నుంచి వాహనాలు, వన్‌టౌన్ నుంచి సొరంగంలోంచి వచ్చే వాహనాలు అన్ని కూడా ఈ సెంటర్‌నుంచే వస్తాయి. దసరా సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను నియంత్రించడం లేదా భక్తుల కోసం ఒక డెడికేటెడ్ లైనునుగాని ఏర్పాటు చేయాల్సి వుంది.



కుమ్మరిపాలెం సెంటర్‌లో ప్రస్తుత పరిస్థితి



పెర్గోలా పనులు



ఘాట్‌రోడ్డులో బారికేడ్లు

వచ్చే ఎన్నికలకు వైసీపీ ఖాళీ

● మంత్రులు అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి, దేవినేని, నారాయణ ఆనందబాబు, ఉమ ● ఉండవల్లి కరకట్ట వద్ద టీడీపీ నేతల సంబరాలు





కరకట్ట వద్ద కార్యకర్తలకు అభివాదం చేస్తున్న సీఎం చంద్రబాబు, విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రులు

తాడేపల్లి: తెలుగుదేశం పాలనపై నమ్మకంతోనే నంద్యాల ప్రజలు టీడీపీకి పట్టం కట్టారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. నంద్యాల ఫలితాల సందర్భంగా సోమవారం ఉండవల్లి సీఎం నివాసానికి విచ్చేసిన మంత్రులు అచ్చెన్నాయుడు, నక్కా ఆనంద బాబు, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఉండవల్లి కరకట్ట వద్ద కొద్దిసేపు విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నేతలు భారీఎత్తున బాణాసంచా కాల్చి విజయోత్సవం నిర్వహించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నంద్యాల ఫలితంతోనైనా ప్రతిపక్షం కళ్లు తెరవాలన్నారు. ముఖ్యమంత్రిని తిడితే ఓట్లు రాలవని వైసీపీ నేతలు గుర్తించాలని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లోగా వైకాపా ఖాళీ అవ్వడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. నంద్యాల ఫలితంతో ప్రభుత్వ బాధ్యత ఇంకా పెరిగిందని, ఇదే స్ఫూర్తితో 2019 ఎన్నికలకు సిద్ధమవుతామని చెప్పారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ఈ విజయానికి కారణమన్నారు. ప్రతిపక్ష నేత ఇంటింటికీ తిరిగినా ప్రజలు తిరస్కరించారని, జగన్ ఇప్పటికైనా తన ధోరణి మార్చుకుని హుందాగా వ్యవహరించాలన్నారు. మరోమంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి, అహంకారానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ చంద్రబాబు పాలనపై ప్రజలు సంతృప్తిగా వున్నారని మరోసారి స్పష్టమైందన్నారు. అరాచకాలు, అలజడులు సృష్టించే వారికి నంద్యాల ఫలితం తగిన గుణపాఠమన్నారు. జగన్ 15 రోజులు నంద్యాలలో మకాం వేసి ప్రచారం చేసినా ప్రజలు అతన్ని నమ్మలేదని వ్యాఖ్యానించారు. మరోమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు ఓట్లు వేయరని, అభివృద్ధికే ప్రజలు పట్టం కడతారని, ఇకనైనా జగన్‌మోహనరెడ్డి అండ్ కో పార్టీ గుర్తించాలన్నారు. నంద్యాల ఎన్నికలను 2019 రెఫరెండంగా జగన్ పేర్కొన్నారని, ఆయన అన్నట్టుగానే న్యాయం, ధర్మం వైపు నంద్యాల ఓటర్లు నిలబడి టీడీపీకి అఖండ మెజార్టీ చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల జడ్పీటీసీ దండమూడి శైలజారాణి, టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండమూడి మనోజ్‌కుమార్, షేక్ కాలేషా, మండల తెలుగు యువత అధ్యక్షురాలు వేములపల్లి మంజుషా శ్రీహరి, ఆయా ప్రాంతాల నుంచి విచ్చేసిన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తల సంబరాలు

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉండవల్లి కరకట్ట వద్ద వున్న సీఎం చంద్రబాబు నివాస ప్రాంతానికి చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. భారీ ఎత్తున బాణా సంచా కాల్చి నృత్యాలు చేశారు. ఇదే సమయంలో మంత్రులు, టీడీపీ నేతలు అక్కడకు రావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం మరింత పెరిగింది. కొద్దిసేపటికి ముఖ్యమంత్రి సచివాలయం వెళ్లేందుకు కాన్వాయ్ ద్వారా ఉండవల్లి కరకట్ట వద్దకు రాగా అక్కడ వున్న కార్యకర్తలను చూచి ఆయన కారు దిగి అందరికీ అభివాదం చేసి వెళ్లిపోయారు.



సీఎం నివాసం సమీపంలో కార్యకర్తల సంబరాలు

రసవత్తరంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో ఎన్టీఆర్ మెమోరియల్ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. సోమవారం సాయంత్రానికి సబ్ జూనియర్స్, వ్యవసాయ విభాగాల్లో పోటీలు ముగిశాయి. వాటికి సంబంధించి విజేతల వివరాలను కమిటీ సభ్యులు ప్రకటించారు.

సబ్ జూనియర్స్ విభాగంలో

సబ్ జూనియర్స్ విభాగంలో గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లికి చెందిన గిత్తలు ప్రథమ స్థానాన్ని, కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన కోయ జగన్‌మోహనన్‌రావు ఎడ్లు ద్వితీయ స్థానం, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరుకు చెందిన డీవీఆర్ మెమోరియల్ దేవభక్తుని సుబ్బారావుకు చెందిన ఎడ్లు తృతీయ స్థానంలో నిలిచాయి. కృష్ణా జిల్లా మువ్వ గ్రామానికి చెందిన చేతన్ గిత్తలు నాలుగో, కృష్ణా జిల్లా గన్నవరం మండలం మెట్లపల్లికి చెందిన చిలకపాటి రాజీవ్‌కు చెందిన ఎడ్లు ఐదో స్థానంలో నిలిచాయి.



పోటీలో తలపడుతున్న ఎడ్లు

వ్యవసాయ విభాగంలో..

వ్యవసాయ విభాగంలో గుంటూరు జిల్లా దాచేపల్లి మండల కేశానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లు ప్రథమ, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరుకు చెందిన దేవభక్తుని సుబ్బారావు ఎడ్లు ద్వితీయ, ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం ఉప్పుమంగళూరుకు చెందిన తనుబోతు రవిశంకర్‌రెడ్డి ఎడ్లు తృతీయ స్థానాలను కైవశం చేసుకున్నాయి. గుంటూరు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లికి చెందిన మోటమర్రి జక్రియ్య గిత్తలు నాలుగో, గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కొండముడుగుల హర్షవర్ధన్ గిత్తలు ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు నగదు బహుమతులు అందజేశారు.

అడ్వాన్స్ ఇన్ ఇమేజ్ ప్రాసెసింగ్‌పై సెమినార్



ప్రసంగిస్తున్న డాక్టర్ పీవీవీ కిషోర్

పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం అడ్వాన్సెస్ ఇన్ ఇమేజ్ ప్రాసెసింగ్‌పై సెమినార్‌ను నిర్వహించామని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సెమినార్‌కు కేఎల్ యూనివర్సిటీ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పీవీవీ కిషోర్ రిసోర్స్‌పర్సన్‌గా విచ్చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ కంప్యూటర్ విజన్, ఇమేజ్ ప్రాసెసింగ్ రంగాల్లో వచ్చిన తాజా ఆవిష్కరణల గురించి వివరించారు. అత్యాధునిక రంగంమైన ఇమేజ్ ప్రాసెస్‌లో మరిన్ని పరిశోధలు జరగాలన్నారు. మానవుల భావాలను అర్థం చేసుకోవడంలో, రైళ్లలోని స్టాక్ లికింగ్ సిస్టంలో, రోగ నిర్ధారణ చేయడంలో వైద్యరంగంలో ఇమేజ్ ప్రాసెసింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కళాశాలలో దీనిపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి కె గిరిబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, డాక్టర్ ఎంవై భానుమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ కిషోర్‌ను డాక్టర్ కె భానుమూర్తి, డాక్టర్ ఎంవై భానుమూర్తి ఘనంగా సన్మానించారు.

అమరావతిలో అక్షరధామ్!

30 ఎకరాలు కోరిన స్వామి నారాయణ్ సంస్థ

ఆంధ్రజ్యోతి, అమరావతి : దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రఖ్యాత అక్షర్‌ధామ్ తరహాలో అమరావతిలోనూ భారీ ఆధ్యాత్మిక సంస్థను నెలకొల్పేందుకు బోచాసన్‌వాసి అక్షర్ పురుషోత్తం స్వామి నారాయణ్ సంస్థ(బీఏపీఎస్) ముందుకు వచ్చింది. దీనికిగాను రాజధాని పరిధిలో తమకు 30 ఎకరాలను కేటాయించాలని సంస్థ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. సోమవారం విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చెరుకూరి శ్రీధర్ సహా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. అక్షరధామ్ మాస్టర్ ప్లాన్‌ను చూపించారు. దీనిపై స్పందించిన శ్రీధర్ ప్రాజెక్టు నివేదికను అందజేస్తే, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

బీఎస్సీ నర్సింగ్‌కు ఆన్‌లైన్ పరీక్ష

పోస్ట్ బేసిక్ బీఎస్సీ (2 సంవత్సరాలు న్యూ సిలబస్) కోర్సులో ప్రవేశానికిగాను కంప్యూటర్ బేస్డ్(ఆన్‌లైన్) టెస్ట్‌ను నిర్వహించేందుకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం షెడ్యూలు ప్రకటించింది. 17 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసున్న మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఈనెల 31న ఉదయం 10 నుంచి సెప్టెంబర్ 12 సాయంత్రం 5 గంటల వరకు యూనివర్సిటీ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తులను సెప్టెంబర్ 15 సాయంత్రం 5 గంటల్లోగా కన్వీనర్, అండర్ గ్రాడ్యుయేట్ అడ్మిషన్స్ కమిటీ, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ-520008 చిరునామాకు పంపించాలి.

ఐకానిక్ టవర్ల నిర్మాణంపై షాపూర్జీ పల్లోంజీ ఆసక్తి

● ప్రాథమిక ఆకృతులపై చంద్రబాబుకు ప్రజెంటేషన్

ఆంధ్రజ్యోతి, అమరావతి : అమరావతిలో ఐకానిక్ టవర్ల నిర్మాణానికి ప్రముఖ నిర్మాణ సంస్థ షాపూర్జీ పల్లోంజీ ఆసక్తి కనబరుస్తోంది. వీటి నిర్మాణానికి ఇప్పటికే ఆ సంస్థ రూపొందించిన ప్రాథమిక ఆకృతులు, నిర్మాణాంశాలను వివరించేందుకు సోమవారం వెలగపూడిలో సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధులు భేటీ అయ్యారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అమరావతి ట్విన్ టవర్ల నిర్మాణం ఎలా ఉండబోతోందో వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. అమరావతి పూర్వ వైభవాన్ని, నేటి రాజధాని శోభను మరింత ఇనుమడింపజేసేలా ఐకానిక్ టవర్ల నిర్మాణం జరగాలని సూచించారు. దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా, మలేసియా, సింగపూర్‌లలోని కట్టడాలకు దీటుగా టవర్ల నిర్మాణం చేపట్టాలని, మరింత అధ్యయనంజరిపి, 3వారాల్లో సమగ్ర నివేదికతో రావాలని సూచించారు.

దసరా ఉత్సవాల నిర్వహణకు సమాయత్తం

● చీఫ్ సెక్రటరీతో సమావేశానికి సన్నద్ధం
● ఆ తర్వాతే దుర్గగుడి ట్రస్ట్‌బోర్డు సమావేశం
● అంతరాలయ దర్శన టికెట్ రూ.150కి తగ్గింపుపై చర్చ

ఆంధ్రజ్యోతి, విజయవాడ: రానున్న దసరా ఉత్సవాల నిర్వహణ, ఇతర అంశాలపైన రాష్ట్ర చీఫ్‌సెక్రటరీ వద్ద చర్చించేందుకు దుర్గగుడి అధికారులు సమాయత్తమవుతున్నారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు అమ్మవారి అంతరాలయ దర్శనం టికెట్ ధర రూ.300 నుంచి రూ.150కు తగ్గించాలని ప్రతిపాదించింది. అయితే తొలి సమావేశంలో ఇదే అంశం ప్రస్తావనకు వచ్చినా తీర్మానం రూపంలో ఉంటే ఆలోచిద్దామని దేవస్థానం అధికారులు చెప్పుకొస్తున్నారు. ఇప్పుడు ఇదే అంశాన్ని చీఫ్ సెక్రటరీకి వివరిస్తే ఆయన రూ300 రుసుం కొనసాగిస్తారన్న అభిప్రాయంతో అధికారులున్నారు. ట్రస్ట్‌బోర్డు మాత్రం రూ.150 మాత్రమే ఉండాలని పట్టుబడుతున్నారు. చీఫ్ సెక్రటరీతో వచ్చేనెల ఒకటో తేదీన సమావేశం జరిగే అవకాశం ఉన్నట్టు దేవస్థానం వర్గాల సమాచారం. ఆతర్వాత 3, 4 తేదీల్లో ట్రస్ట్‌బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. ఉత్సవాలలో భక్తులకు సదుపాయాలపై కూడా ట్రస్ట్‌బోర్డు సభ్యులు సమీక్షిస్తున్నట్టు తెలుస్తోంది. బోర్డుసభ్యులు అమ్మవారి ఉత్సవాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, సాధారణ సమయంలో కూడా భక్తులు మెచ్చేలా గుడిలో ఏర్పాట్లు ఉండాలనే అంశంపై వివిధస్థాయిల్లో నిపుణులతో చర్చిస్తున్నారు.

అగ్రి డిప్లమా కోర్సుల రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభం

(అమరావతి, ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో వ్యవసాయ డిప్లమా కోర్సుల రెండో విడత కౌన్సెలింగ్ సోమవారం లాంఫాంలో ప్రారంభమైంది. గ్రేస్ పాయింట్ యావరేజ్ ప్రకారం ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల పరిధి, నాన్‌లోకల్ అభ్యర్థులను కౌన్సెలింగ్‌కు పిలిచారు. హాజరైన 65మంది అభ్యర్థులకు వర్సిటీ పరిధిలోని ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్లు కేటాయించినట్లు పాలిటెక్నిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సునీల్‌కుమార్‌బాబు తెలిపారు.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద రూ.86.05కోట్లు విడుదల

(అమరావతి, ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల కోసం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం(ఆర్‌కేవీవై) కింద త్రైమాసిక బడ్జెట్‌లో రూ.86.05కోట్లను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఈ మేరకు వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ బీ రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు.

క్రీడా సంబరాలు



సెపక్ తక్రా

- ఏడాదిగా ఊపందుకున్న జిల్లా క్రీడాభివృద్ధి
- రానున్న కాలంలో మరింత ముందుకు
- చొరవ తీసుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అధికారుల నిర్లక్ష్యంతో జిల్లా క్రీడలకు ముసురు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఒలింపిక్ క్రీడల్లో వరుస బంగారు పతకాలు సాధించిన హాకీ ఎవరెస్ట్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహిస్తుంటారు. ఆ క్రీడాకారుణ్ణి గుర్తుచేసుకుంటూ ప్రతీఏటా పలు క్రీడలు నిర్వహిస్తారు. జిల్లాలో 'క్రీడా వికాసాల పేరిట క్రీడా మైదానాల అభివృద్ధి, రూ.5లక్షల చొప్పున 248 మైదానాల మరమ్మతులు, అకాడమీల ఏర్పాటు' ఇదీ ఏడాదిగా జిల్లా క్రీడా రంగం అభివృద్ధిపై స్థితిగతులు. మంగళవారం క్రీడా దినోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని క్రీడా ప్రత్యేకతలపై "ఆంధ్రజ్యోతి" ప్రత్యేక కథనం.

అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని ఇబ్బందికర సంఘటనలు మినహా జిల్లా క్రీడారంగానికి ఈ సంవత్సరం ప్రోత్సాహకరంగానే ఉందని చెప్పాలి. బ్యాడ్మింటన్ నుంచి పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్, ఆర్చరీ నుంచి అర్జున అవార్డు కైవసం చేసుకున్న అమూల్యమైన ఘటనలు కూడా ప్రస్తుత సంవత్సరంలోనే జరిగాయి. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నగరంలోని విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

● ముఖ్యమంత్రి చొరవతో

నవ్యాంధ్రను క్రీడాంధ్రగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆశయాల మేరకు 13 జిల్లాలకు ప్రత్యేక అర్హతలు కల్పిస్తూ పలు సౌకర్యాలను క్రీడా శాఖ మంత్రి, శాప్ అధికారుల నేతృత్వంలో నిర్ణయాలు జరిగాయి. రాష్ట్రంలోని ఏడు ప్రాంతాల్లో 11 క్రీడలకు సంబంధించి క్రీడా రంగాలకు సంబంధించిన అకాడమీల ఏర్పాటుకు రంగం సిద్ధం కాగా, అందులో రెండు క్రీడలకు ఒక అకాడమీ గుడివాడకు మంజూరయింది. జలక్రీడలకు సంబంధించి రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో అకాడమీల స్థాపనకు ఎంపిక చేయగా, జిల్లాలోనే రెండు ప్రాంతాలను గుర్తించారు. విజయవాడ సమీపంలోని ఫెర్రీలో ఈ జలక్రీడ నిమిత్తం మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించగా, నాగాయలంకలో 67 సెంట్ల స్థలాన్ని మంజూరు చేశారు. విజయవాడలో ప్రారంభించనున్న జలక్రీడా అకాడమీకి సంబంధించిన నమూనా కార్యక్రమాన్ని మంత్రి కొల్లు రవీంద్ర పున్నమిఘాట్ వద్ద ప్రారంభించారు. త్వరలో అకాడమీ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతున్నట్లుగా మంత్రి ప్రకటించారు.

● అధికారుల తప్పిదాలు

రాష్ట్ర ప్రభుత్వ కృషికి క్రీడాధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందించడంలేదనే చెప్పాలి. ప్రతీ అసోసియేషన్‌కు పోటీ సంఘాల పేరుతో తలనొప్పులు నానాటికీ పెరుగుతున్నా.. పరోక్షంగా సమర్థిస్తున్నారే తప్ప పరిష్కరించడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శాప్ కోచ్‌ల నియామక పద్ధతిని అస్తవ్యస్తంగా నిర్వహించి, అడ్డంగా దొరికిపోయిన అధికారులు తప్పిదాన్ని ఎండీ బంగార్రాజు నెత్తిన పెట్టబోయారు. అదికాస్తా రివర్స్ అవడంతో చతికిలపడ్డారు. ఇలా కొన్ని చిన్న విషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వార్తల్లోకెక్కుతున్నారు.



జలక్రీడల ప్రదర్శన

● క్రీడా దినోత్సవ ప్రత్యేకతలు

జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కబడ్డీ, హాకీ, వాలీబాల్ క్రీడలను పలు క్రీడా అసోసియేషన్ల తరఫున 28వ తేదీన నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిథుల ద్వారా బహుమతులు అందజేయనున్నారు. అలాగే జిల్లా నుంచి అర్జున, ద్రోణాచార్య అవార్డులు సొంతం చేసుకున్న వారికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

బెట్టింగ్ మోత మోగింది

- గెలుపోటములపై జిల్లాలో కోట్లలో బెట్టింగ్ ● బెజవాడలోనూ భారీగా
- టీడీపీ, వైసీపీ ... 1-3 , 1-1, 1- 2 రెట్లు ● సర్వేలకు ముందు 1కి మూడు రెట్లు వైసీపీ ఆఫర్ ● సర్వేల తర్వాత 1 కి 2, ఎలక్షన్ ముందు 1కి1 తగ్గిన వైసీపీ
- ఉప ఎన్నికల పలితాలతో భారీగా నష్టపోయిన వైసీపీ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నంద్యాల ఉప ఎన్నిక కృష్ణాజిల్లాలో బెట్టింగ్ మోత (బ్యాంగ్) మోగించింది. గెలుపోటములపై జిల్లా, నగర వ్యాప్తంగా కోట్లాది రూపాయలలో బెట్టింగ్ జరగ్గా.. నంధ్యాల ఉప ఎన్నికల ఫలితాల నేపథ్యంలో వైసీపీ శ్రేణులు భారీగా నష్టపోగా.. తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో లబ్ధి పొందాయి. నంధ్యాల ఎన్నికలు టీడీపీ, వైసీపీలకు రాజకీయంగా ఎంత వేడి పుట్టించాయో బెట్టింగ్ జోరుతో అంతగా పతాక స్థాయికి తీసుకు వచ్చి .. ఎన్నికల ఫలితాల తీర్పుతో వైసీపీకి అంతులేని ఖేదాన్ని మిగిల్చి పెట్టింది.

ఉప ఎన్నికల నేపథ్యంలో, జిల్లాలోని గుడివాడలో వైసీపీ శ్రేణులు తమ పార్టీయే గెలుస్తుందన్న ధీమాతో బెట్టింగ్‌ల పర్వానికి తెరతీశాయి. తెలుగుదేశం పార్టీ శ్రేణులు తమ పార్టీ గెలుస్తుందని లక్ష రూపాయల పందెం కాస్తే రెండు లక్షల రూపాయలను ఇస్తామంటూ రెచ్చగొట్టాయి. మొవ్వ, పామర్రు , గుడివాడలలో భారీగా ఈ తరహా బెట్టింగ్‌లు జరిగాయి. ఒక్క రోజులోనే కోటి రూపాయల మేర బెట్టింగ్ జరిగినట్టు తెలుస్తోంది. వైసీపీ ఎమ్మెల్యే అనుచరులు భారీగా 1 - 2 బెట్టింగ్‌కు పాల్పడగా... ఇదే సందర్భంలో విజయవాడలో ఏకంగా 1- 3 బెట్టింగ్‌కు పాల్పడ్డారు. ఇవన్నీ సర్వేల ముందు వరకు జరిగిన బెట్టింగ్‌లు.



అయితే సర్వేల తర్వాత వైసీపీ శ్రేణులు మళ్ళీ 1 - 3 ఆఫర్ నుంచి 1 - 2 ఆఫర్‌కు తగ్గారు. ఎన్నికల ముందు రోజు 1 - 1 ఆఫర్‌కు వైసీపీ శ్రేణులు పరిమితమయ్యాయి. ఆది నుంచి టీడీపీ శ్రే ణులను కవ్విస్తున్న వైసీపీ శ్రేణులకు ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు టీడీపీ శ్రేణుల నుంచి బెట్టింగ్‌లో ప్రతి సవాల్ ఎదురైంది. ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ గెలుస్తుందన్న సర్వే ఫలితాలతో పాటు, పార్టీ పరిశీలకుల అభిప్రాయాలు, రాజకీయ విశ్లేషకుల వాదనలను దృష్టిలో ఉంచుకుని ధీమాతో టీడీపీ శ్రేణులు కూడా సై అన్నాయి. లక్షకు రెండు లక్షల ఆఫర్‌తో కవ్వించాయి. దీంతో భారీగా బెట్టింగ్‌లు జరిగాయి. మొదటి ఐదు రౌండ్లకు సంబంధించి భారీగా బెట్టింగ్ జరిగినట్టు తెలుస్తోంది. రౌండ్ రౌండ్‌కు టీడీపీ ఆధిక్యతలో నిలవటంతో .. వైసీపీ శ్రేణులలో నైరాశ్యం అలుముకుంది. ప్రతి రౌండ్‌లోనూ టీడీపీ దూసుకు పోవటం.. భారీ మెజారిటీతో విజయం సాధించటం జరిగింది. ఈ పరిణామంతో జిల్లాలోని వైసీపీ శ్రేణులు భారీగా నష్టపోయాయి. బెట్టింగ్‌లో కోట్లాది రూపాయలు పోగొట్టుకోవటంతో పాటు.. ఆ పార్టీ పరాజయంతో శ్రేణులు కుమిలిపోగా, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఫుల్ జోష్‌తో ఉన్నాయి.

అవినీతి పార్టీ నేతలకు బుద్ధి చెప్పారు

నంధ్యాల ఉప ఎన్నిక విజయోత్సవంలో టీడీపీ నేతలు

విజయవాడ: నంధ్యాల ఉప ఎన్నిక ఫలితాల్లో టీడీపీ ఘన విజయం సాధించిన సందర్భంగా జిల్లా టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం టీడీపీ నేతలు బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ అవినీతి పరులకు ప్రజా స్వామ్యవ్యవస్థలో ప్రజా ప్రతినిధులుగా కొనసాగే అర్హత లేదని నంధ్యాల ప్రజలు తమ ఓటుతో చెప్పారన్నారు. వేల కోట్ల అక్రమాలకు పాల్పడిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి టీడీపీ ప్రభుత్వంపై అసత్యాలు, అభూత కల్పనలు ప్రచారం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు.

ముఖ్య మంత్రికి జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

నంధ్యాల ఉప ఎన్నిక ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కాల్చి చంపాలంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన అనుచిత వాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ డిమండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో జగన్ ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధంగా సీఎంపై విమర్శలు చేశారని మండిపడ్డారు. టీడీపీనిగెలిపించిన నంధ్యాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



సంబరాల్లో పాల్గొన్న టీడీపీ నేతలు

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

విద్యాధరపురం : ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జోనల్ కమిటి సమావేశం సోమవారం భవానీపురంలోని పున్నమి ఘాట్‌లో జరిగింది.అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం.అబ్రహం, కెఇ శాస్త్రి మాట్లాడుతూ విజయవాడ జోన్‌లో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను సేకరించి వాటి పరిష్కారానికి రాష్ట్ర కమిటి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. తొలుత నూతన జోనల్ కమిటీని నియమించారు. జోనల్ అధ్యక్షుడుగా ఎస్.యోహన్, కార్యదర్శిగా జి.ఎస్.భూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి.శ్రీనివాసరావు, కోశాధికారిగా డిఎన్‌వి మల్లేశ్వరరావు, నాయక్‌తో పాటు 15 మందితో కూడిన జోనల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎ.థామస్, జోనల్ నాయకులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కల్నల్ రాములు

విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలందించాలి

చిన్న ఆవుటపల్లి(గన్నవరం): వైద్య విధానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యాయనంచేసి విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏపీ సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి కల్నల్ రాములు వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. మండల పరిధిలోని చిన్న ఆవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో రాష్ట్రంలోని 7జిల్లాల్లో గురుకుల పాఠశాలల్లో వైద్య సేవలు అందిస్తున్న నర్సులకు సోమవారం వైద్య విధానంలో వస్తున్న మార్పులపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. వారికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచనున్నట్టు తెలిపారు. ఐఎంఎ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొల్లి కరుణమూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎస్ఎన్ మూర్తి, సూపరింటెండెంట్ చందర్, ఏవో తాతినేని వెంకట సుబ్బారావు(టీవీఎస్), డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

భూ సేకరణ.. తుది దశకు

● 17 రాజధాని గ్రామాల్లో డ్రాఫ్టు డిక్లరేషన్ల విడుదల ● పూర్తయిన సామాజిక ప్రభావిత సర్వే
● 12 గ్రామాల్లో అవార్డుల ఎంక్వయిరీ పూర్తి ● దసరా నుంచి సీడ్ క్యాపిటల్ నిర్మాణ పనులు



ఆంధ్రజ్యోతి, గుంటూరు : అమరావతి రాజధాని గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియని గుంటూరు జిల్లా యంత్రాంగం ముగింపు దశకు తీసుకొచ్చింది. జిల్లా కలెక్టర్ కోన శశిధర్, జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల నిత్యం సమీక్షిస్తూ భూసేకరణలో చివరిదైన అవార్డుల జారీ దశకు ఎనిమిది గ్రామాలను తీసుకొచ్చారు. వచ్చే నెలలోపు అన్ని గ్రామాలకు సంబంధించి అవార్డులను ప్రకటించి భూములను స్వాధీనం చేసుకొని సీఆర్‌డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు అప్పగించేందుకు సన్నాహాలు చేపట్టారు. రానున్న దసరా నుంచి సీడ్ కేపిటల్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్న దృష్ట్యా ఈలోపు భూసేకరణను పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టారు.

రాజధాని నిర్మాణం కోసం ఇంచుమించుగా 34 వేల ఎకరాలను ప్రజలు భూసమీకరణ పద్ధతిన సీఆర్‌డీఏకి స్వాధీనపరిచి ఫలాలను పొందుతున్నారు. ఏటా కౌలు నగదుతో పాటు లేఅవుట్లలో ప్లాట్లను తీసుకొన్నారు. అలానే ఉచితవిద్య, వైద్య సౌకర్యాలతో పాటు సొంత ఇంటి కలను సాకారం చేసుకొంటున్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. అయినప్పటికీ రాజధాని గ్రామాల్లో కొంత మంది నేటికీ భూసమీకరణకు ముందుకు రావడం లేదు. దీంతో వారి భూములను భూసేకరణ పద్ధతిన చేపట్టేందుకు గుంటూరు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రిలిమినరీ నోటిఫికేషన్, సామాజిక ప్రభావిత అంచనా సర్వే వంటి కార్యక్రమాలు పూర్తి చేసి ప్రస్తుతం డ్రాఫ్టు డిక్లరేషన్, అవార్డుల ఎంక్వయిరీలను చేపట్టింది.

కృష్ణాయపాలెం, బోరుపాలెం, అబ్బరాజుపాలెం, పిచ్చుకలపాలెం, దొండపాడు, ఉద్ధండ్రాయునిపాలెం, మల్కాపురం, నెక్కల్లు, నేలపాడు, శాకమూరు, తుళ్లూరు-1, 2, వెలగపూడి, వెంకటపాలెం, మండడం-1, 2, అనంతవరం గ్రామాల్లో డీడీల ప్రకటన ప్రక్రియ పూర్తి అయింది. అలానే కృష్ణాయపాలెం, బోరుపాలెం, అబ్బరాజుపాలెం, దొండపాడు, ఉద్ధండ్రాయునిపాలెం, నేలపాడు, శాకమూరు, తుళ్లూరు-2 వెలగపూడి, మండ దం-1, 2లలో అవార్డుల ఎంక్వయరీ పూర్తి అయింది. వీటికి ఏ రోజైనా అవార్డులను జారీ చేయనుంది. అనంతరం రైతులకు భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారాన్ని చెల్లిస్తారు. అలానే డ్రాఫ్టు డిక్లరేషన్ ప్రకటించిన గ్రామాల్లో అవార్డుల జారీ ఎంక్వయిరీ తేదీలను ప్రకటించింది. ఇదిలావుంటే రాజధాని రైతులు వారి భూములను సీఆర్‌డీఏకి భూసమీకరణ పద్ధతిన ఇచ్చేందుకు ఇప్పటికీ ద్వారాలు తెరిచే ఉన్నాయని జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. భూసమీకరణ వలన రైతులకు ప్రయోజనాలు అధికంగా ఉన్నాయన్నారు. భూసమీకరణలో కౌలు పొందడంతో పాటు అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో నివాస, వాణిజ్య ప్లాట్‌లు పొందవచ్చు. అదే భూసేకరణ ప్రకారం అయితే కేవలం నష్టపరిహారం మాత్రమే అందుతుందన్నారు.

డబ్బు కొట్టు.. పోస్టు పట్టు!

● శాప్ కోచ్ పదవులకు రూ.50వేలు డిమాండ్ ● మధ్యవర్తులుగా అవుట్ సోర్సింగ్ ప్రతినిధులు
● బెంబేలెత్తుతున్న అభ్యర్థులు ● మంత్రి రవీంద్ర వద్దకు పరుగులు
● విజిలెన్స్ శాఖ కోర్టుకు చేరిన కోచ్ కేసు



ఆంధ్రజ్యోతి, విజయవాడ : క్రీడా దినోత్సవం సాక్షిగా కోచ్ పదవుల పందేరం బట్టబయలైంది. శాప్ అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైంది. అవుట్‌సోర్సింగ్ ముసుగులో కోచ్ పదవులను మార్కెట్లో విక్రయానికి పెట్టారు. 'కడితే కట్టు లేకపోతే లేదు, ఏంటీ పనికిమాలిని డిస్కషన్, నువ్వు కాకపోతే ఇంకొకళ్లు' అంటూ అవుట్‌సోర్సింగ్ నిర్వాహకులు .. ప్రశ్నించిన అభ్యర్థులపై ఎదురుదాడికి దిగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సమస్యపై న్యాయం చేయాలంటూ విజిలెన్స్ అధికారులను ఆశ్రయించారు. కోచ్ పదవులకు అవుట్‌సోర్సింగ్ నిర్వాహకులు రూ.50వేలు కడితేనే పోస్టింగ్ ఆర్డరు లెటర్ అందిస్తామన్న అవుట్‌సోర్సింగ్ వ్యవహారంపై విజిలెన్స్ సీరియస్ అయింది. నిర్వాహకులను ప్రశ్నించగా, మాట మార్చి తప్పించుకునే యత్నం చేస్తున్నారు. మంత్రి కొల్లు రవీంద్రను కలిసేందుకు ప్రయత్నించిన అభ్యర్థులకు ఇపుడు విజిలెన్స్ అధికారులు అండగా నిలిచారు.

అవుట్‌సోర్సింగ్ నిర్వాహకుల తీరును వ్యతిరేకిస్తూ క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కలిసేందుకు సుమారు 17మంది అభ్యర్థులు విజయవాడకు సోమవారం చేరారు. అయితే ప్రస్తుతం ఆయన కాకినాడలో ఉన్నారని తెలియడంతో అభ్యర్థులు అక్కడి నుంచి శాప్ కార్యాలయానికి చేరారు. అక్కడ కూడా సరైన స్పందన రాని నేపథ్యంలో అభ్యర్థులు వెనుతిరుగుతుండగా, అదే సమయంలో అక్కడకు వచ్చిన విజిలెన్స్ అధికారులకు అభ్యర్థులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. దాంతో అభ్యర్థులను అధికారులు విజిలెన్స్ కార్యాలయానికి తీసుకువెళ్లారు. అనంతరం పూర్తి వివరాలను విజిలెన్స్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీసు ఆర్.విజయపాల్ సేకరించారు. అనంతరం అభ్యర్థుల ముందే శాప్ అధికారులకు, అవుట్ సోర్సింగ్ నిర్వాహకులతో ఫోన్లో సంభాషించారు.

పాల్వంచలో పదనిసలు

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం 100 మంది కోచ్‌ల నియామకం కోసం అభ్యర్థులను పర్‌ఫెక్ట్ అవుట్‌సోర్సింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ద్వారా ఇంటర్వ్యూలకు ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన నియామకాలకు తెలంగాణలోని ఖమ్మం జిల్లా పాల్వంచలో నిర్వహించారు. ఈ నిర్వహణపై గతంలో పలువురు ప్రశ్నించగా తమ బ్రాంచ్ కార్యాలయం పాల్వంచలో ఉన్న కారణంగా ఇంటర్వ్యూలు కూడా అక్కడే నిర్వహిస్తున్నామని నిర్వాహకులు సమాధానమిచ్చారు. అయితే అసలు తతంగం ఆ తరువాతే మొదలయింది. ఇంటర్వ్యూలు పూర్తి చేసి మొదటి దఫా నియామకాల ప్రక్రియ పూర్తి చేసిన నిర్వాహకులు మొదటిగా 38 మందిని ఎంపిక చేశారు. అయితే ఆ 38 మందిని ఒక్కొక్కరుగా రూ.50వేలు చెల్లించాల్సిందిగా తెలిపారు. ఏ ప్రాతిపదికన డబ్బులు అడుగుతున్న విషయం కూడా అభ్యర్థులకు తెలియజేయలేదు.ఈ నెల 22న ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కోచ్ నియామకాలకు ఎలాంటి డబ్బు డిమాండ్ చేసినా తనను సంప్రదించాలని ప్రకటించడంతో, ఆయన్ను కలిసి సమస్యను వివరించాలన్న ఉద్దేశంతో అభ్యర్థులు విజయవాడకు చేరుకున్నారు.

మాట మార్చిన అవుట్‌సోర్సింగ్

డబ్బులు అడిగిన విషయాన్ని ఒప్పుకున్న నిర్వాహకులు ఆ మొత్తాన్ని సెక్యూరిటీ డిపాజిట్ కింద వసూలు చేస్తున్నట్లుగా వివరిస్తున్నారు. రెండేళ్ల బాండ్ పిరియడ్‌లోపు ఉద్యోగం మానేస్తే రూ.50వేలు వెనక్కు ఇవ్వబోమని, నిరవధికంగా కొనసాగేవారికి మాత్రమే ఇస్తామంటూ స్పష్టం చేస్తున్నారు. అయితే ఆ విషయాన్ని అభ్యర్థులకు ముందుగా ఎందుకు చెప్పలేదంటూ డీఎస్పీ ప్రశ్నించగా, నిర్వాహకులు గుటకలు మింగడం మొదలుపెట్టారు. వెంటనే తమ సంస్థకు చెందిన నిబంధనల్లో ఆ నియమాన్ని చేరుస్తామని, అభ్యర్థులకు వివరిస్తామని విజిలెన్స్ అధికారికి చెబుతున్నారు.

మాకేం సంబంధం లేదు

విషయం తెలుసుకున్న శాప్ అధికారులు ఆ వసూళ్లకు శాప్‌కు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నారు. తమను కలిసిన అభ్యర్థులకు కూడా అదే చెప్పామని అంటున్నారు. అయితే అభ్యర్థుల వివరణ అందుకు భిన్నంగా ఉంది. సమస్యను శాప్ దృష్టికి తీసుకెళ్లగా "కట్టమంటే కట్టండి, లేకపోతే మానేయండి. మాకేం సంబంధం, అది మీ ఇష్టం" అంటూ స్పష్టత లేని సమాధానాలు చెబుతున్నారంటూ ఆరోపిస్తున్నారు. డబ్బులు చెల్లించిన వారికి కేవలం ఒక రశీదును అందిస్తూ బాండ్ పిరియడ్ అయిన తరువాత కలవమని నిర్వాహకులు చెబుతున్నారని అభ్యర్థులు వివరిస్తున్నారు. ఇప్పటికే విజయవాడకు చెందిన ఇద్దరు కబడ్డీ మహిళా క్రీడాకారులు ఇలా చెరో రూ.50వేలు చెల్లించినట్లుగా సమాచారం. అభ్యర్థుల ఆరోపణలను నమోదు చేసుకున్న విజిలెన్స్ అధికారులు విచారణ ప్రారంభించారు.

చర్యలు తప్పవు

విజిలెన్స్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీసు విజయపాల్ మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ నిర్వాహకులు చెప్పే సమాధానాలు పొంతన లేకుండా ఉన్నాయన్నారు. ఏ ప్రశ్న అడిగినా ఇకనుంచి అమలు చేస్తామంటూ చెబుతున్నారని, డబ్బు వసూలుకు, శాప్ అధికారులకు మాత్రం ఏం సంబంధంలేదని అంటున్నారని పేర్కొన్నారు. సమస్యను మంత్రి సమక్షానికి కూడా తీసుకెళ్లబోతున్నట్లుగా ఆయన చెప్పారు. అభ్యర్థుల ఫిర్యాదుమేరకు కేసును పరిశీలించి, ఆరోపణ నిర్ధారణ అయితే సంస్థ టెండరును రద్దుచేయడమో, లేదా అభ్యర్థులకు న్యాయం చేసే దిశగా తగు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.

గిన్నిస్ రికార్డుకు రెడీ..

● రోలర్ స్కేటింగ్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం ప్రయత్నం
● 31న దేవి శ్రీప్రసాద్ ప్రదర్శన ● ఏఎన్‌యూ సమీపంలో ఏర్పాట్లు



స్కేటింగ్ ట్రయల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, ఇన్‌సెట్‌లో దేవిశ్రీప్రసాద్

ఏఎన్‌యూ : లింబో రోలర్ స్కేటింగ్‌లో పదేళ్ల దేవిశ్రీప్రసాద్ మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు.

ఈ నెల 31న స్కేటింగ్‌లో గిన్నిస్ రికార్డుకోసం ప్రయత్నంలో భాగంగా ప్రదర్శన ఇవ్వనున్నాడు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పక్కనే కాజా టోల్ ప్లాజా వద్ద రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 7గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. సందర్భంగా సోమవారం దేవీశ్రీప్రసాద్ ట్రయల్ రన్ వేశారు. వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో శాప్ ఇన్‌చార్జి డైరెక్టర్ కోమల కిషోర్, వర్సిటీ వీసీ ఆచార్య ఏ రాజేంద్రప్రసాద్ అభినిందించారు. ఈ సందర్భంగా వారు గిన్నిస్ రికార్డు ప్రయత్నం విశేషాలను వెల్లడించారు. ఈ బాలుడు లింబో స్కేటింగ్‌లో రెండు నూతన ప్రపంచ రికార్డులు సృష్టించడానికి సమాయత్తమవుతున్నాడని పేర్కొన్నారు. దేవిశ్రీ ప్రసాద్ చేపట్టబోయే 4 సాహస కృత్యాలు, 60 కార్ల కిందుగా ముందువైపునకు, వెనుక వైపునకు స్కేటింగ్ ప్రదర్శన చేయనున్నాడని తెలిపారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లిమిటెడ్ తరఫున న్యాయనిర్ణేత హాజరవుతున్నట్లు తెలిపారు. లింబో స్కేటింగ్‌లో డాక్టర్ దేవిశ్రీప్రసాద్ అనేక జాతీయ, అంతర్జాతీయ రికార్డులు బద్దలు కొట్టాడని తెలిపారు. దేవిశ్రీప్రసాద్ ప్రపంచ రికార్డు నెలకొల్పే ప్రయత్నానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.16.90 లక్షలు కేటాయించిందని తెలిపారు. రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఈవెంట్ నిర్వహణకు గిన్నిస్ వరల్డ్ రికార్డు వారి సూచనల మేరకు రూ.8.5 లక్షలతో రోడ్డు నిర్మించారు. విజయవాడలోని అరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ఈ కార్యక్రమానికి 60కి పైగా రేనాల్డ్ డస్టర్ కార్లును సిద్ధం చేశారు. జాతీయ విపత్తు స్పందన దళం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వ్యాయామ విద్యా, క్రీడా కళాశాల ఈ కార్యక్రమ నిర్వహణకు సూచనలు, సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె జాన్ పాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాల్‌కుమార్, డైరెక్టర్ ఆచార్య వై కిషోర్, డీఎస్‌డీవో రామకృష్ణ, డాక్టర్ రామ్మోహనరావు, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ వినయ చౌదరి పాల్గొన్నారు.

క్యాన్సర్ యూనిట్ నిర్మాణ పనుల పరిశీలన

గుంటూరు (మెడికల్): గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో జరుగుతున్న కేన్సర్ యూనిట్ నిర్మాణం, శిశు వైద్య విభాగం సుందరీకరణ పనులను నాట్కో ట్రస్ట్ చైర్మన్ నన్నపనేని వెంకయ్య చౌదరి సోమవారం పరిశీలించారు. నాట్కో సంస్థ కార్పొరేట్ వ్యవహారాల ఇన్‌చార్జ్ నన్నపనేని సదాశివరావుతో కలసి జీజీహెచ్‌కు వచ్చిన ఆయన నూతన వార్డు నిర్మాణ పనులను పరిశీలించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ పథకం కింద నాట్కో రూ.16.50 కోట్ల విరాళంతో కేన్సర్ వార్డు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. పాత శిశు వైద్య విబాగం వార్డును కూడా అభివృద్ధి చేస్తోంది. పనుల ప్రగతిని పరిశీలించేందుకు జీజీహెచ్‌కు వచ్చిన వెంకయ్యచౌదరితో పాటు సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ వైఅశోక్‌కుమార్ తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు. శిశు విభాగం పనులను వెంకయ్య చౌదరి సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో నాట్కో ద్వారా పీడియాట్రిక్ ఐసీయూ వార్డుకు పలు వెంటిలేటర్లు, వార్మర్లు, ఇతర పరికరాలు అందజేశారు. వాటిని ఏ విధంగా వినియోగిస్తున్నారో పరిశీలించారు. తాము అందజేసిన పరికరాలను వైద్యసిబ్బంది సక్రమంగా వినియోగిస్తున్న తీరును చూసి వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీడియాట్రిక్ విభాగాధిపతి డాక్టర్ ఎంఎస్ రాజు మాట్లాడుతూ పీఐసీయూ వార్డుకు అవసరమైన మరికొన్ని పరిక రాలు, సివిల్, ఎలక్ట్రికల్ పనులను చేయించాలని కోరగా, నాట్కో ఎండీ వెంకయ్యచౌదరి సానుకూలంగా స్పందించారు. సెప్టెంబర్ 20వ తేదీలోపు పీడియాట్రిక్ వార్డు ఆధునికీకరణ పనులు పూర్తిచేసి చిన్నారులకు అందుబాట్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు సదాశివరావు తెలిపారు.


యాప్స్.. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయాయి. ఉదయం నిద్రలేచిన మొదలు.. రాత్రి పడుకునే వరకు మనం ఏం చేయాలో అవే నిర్ణయిస్తున్నాయి. ఆహారం తీసుకోవడం నుంచి ప్రయాణం చేయడం వరకు ప్రతి పనికీ దిక్సూచిగా ఉపయోగపడుతున్నాయి. విద్య, వైద్యం, రాజకీయం.. ప్రతి విభాగంలోనూ ప్రముఖ పాత పోషిస్తున్నాయి. జియో రాకతో టెలికాం రంగంలో ఏర్పడిన పోటీ కారణంగా నెట్‌వర్క్ సంస్థలు డేటా ధరలు భారీగా తగ్గించాయి. దీంతో యాప్స్ వాడకం పెరిగింది. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, మెస్సెంజర్, వాట్సప్, పేటీఎం, ట్రూకాలర్, ఏటీఎం క్యాష్ ఫైండర్, హెల్త్ టిప్స్, వాతావరణ రిపోర్టు... ఇలా రకరకాల యాప్స్‌కు క్రేజ్ వచ్చింది. ఇవే కొన్ని క్రేజీ యాప్స్...



యాప్స్ హవా..!!

ప్రతి అవసరానికి ఉందో యాప్

ఆరోగ్యం కోసం..



బిజీలైఫ్ షెడ్యూల్‌తో ఆరోగ్యాన్ని లైట్‌గా తీసుకుంటున్నారు చాలా మంది. వైద్యుడ్ని సంప్రదించాలన్నా కుదరదు. 'మై హెల్త్ అసిస్టెంట్' యాప్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు.. మన ఆరోగ్యాన్ని అదే పట్టించుకుంటుంది. అన్ని విషయాలనూ ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. వయస్సు, ఇబ్బందిని ఎంటర్ చేస్తే దానికి సొల్యూషన్ సూచిస్తుంది. ఏ మెడిసిన్ తీసుకోవాలో కూడా వివరిస్తుంది. వైద్యులను సంప్రదించాల్సిన విషయాన్ని కూడా సూచిస్తుంది. ఇలాంటి యాప్స్ గూగుల్ ప్లే స్టోర్‌లో కోకొల్లలు. అంతేకాదు చిన్న పిల్లలు రాత్రి సమయాల్లో ఏడిస్తే.. ఆ సమయంలో వైద్యులు అందుబాటులో ఉండరు. తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతారు. అలాంటి సమయంలో 'డాక్స్‌యాప్స్' ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యాప్ రాత్రిపూట పీడియాట్రిషన్ సేవలందిస్తోంది. పదినిమిషాల్లో డాక్టర్స్‌తో మాట్లాడే వీలు కల్పిస్తోంది. కన్సల్టేషన్, మందుల డెలివరీ, ఇంటి వద్దనే ల్యాబ్‌టెస్ట్‌లు, సేవలను బట్టి 20-3-శాతం వరకు కమీషన్ తీసుకుంటారు నిర్వాహకులు. 'హెల్త్ టిప్స్ 1000'లో ఆరోగ్యానికి సంబంధించిన పలు ఉపయోగకరమైన విషయాలు తెలుసుకోవచ్చు.

బ్యూటీప్లస్ యాప్

బ్యూటీ ప్లస్ యాప్‌తో మరింత అందంగా కనిపించొచ్చు. ఈ యాప్ ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బ్యూటీ ప్లస్ యాప్ నుంచి ఫొటోలు దిగొచ్చు. మామూలు ఫొటో కన్నా ఎక్కువగా అందంగా కనిపించడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. అంతేకాదు ఇదివరకు ఉన్న పాత ఫొటోలను కూడా మరింత అందంగా తీర్చిదిద్దచ్చు. ఆ యాప్‌లో గ్యాలరీ, ఫొటో అనే ఆప్షన్స్ ఉంటాయి. మొహంపై ఎలాంటి మరకలు ఉన్నా.. వాటిని తొలగించి అందంగా కనిపించేలా చేస్తోంది. అంతేకాదు కనుబొమ్మలను అందంగా చేసుకోవచ్చు. చర్మం కలర్‌ను మనకు కావాల్సిన విధంగా మలచుకోవచ్చు. ఈ యాప్‌ను ప్రస్తుతం నగర యువత విరివిగా ఉపయోగిస్తున్నారు.

పన్ను చెల్లించాలంటే ఆయకార్‌సేతు..

ఆయకార్ సేతు.. ఆదాయ పన్ను శాఖ ఈ యాప్‌ను అందిస్తోంది. పన్ను చెల్లింపుదారులు దీని సాయంతో పలు సేవలను పొందొచ్చు. ఇది ఒక ఉచిత మొబైల్ యాప్. పన్ను చెల్లింపుదారులు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. దగ్గరలోని టీపీఎస్ కార్యాలయాన్ని గుర్తించవచ్చు. ట్యాక్స్ టూల్స్ సాయంతో వివిధ రకాల పన్ను లెక్కింపులు చేసుకోవచ్చు. లైవ్ చాట్‌లో పన్ను నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనే పన్నులు చెల్లించవవచ్చు. పాన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.



చిరునామా కోసం



'విజయవాడకు చెందిన స్వాతి ఇంటర్వ్యూ కోసం హైదరాబాద్ వెళ్లింది. ఇంటర్వ్యూ జరిగే ప్రాంతం తెలుసు.. కానీ ఎలా వెళ్లాలో తెలియదు. అడ్రస్ తెలియక కొంత గందరగోళానికి గురైంది. డ్రైవర్‌కు చెప్పి ఫలానా అడ్రస్‌కు వెళ్లాలని సూచించింది. అంతలోనే ఆమెకు ఓ ఐడియా వచ్చింది. తన స్మార్ట్‌ఫోన్ తీసి 'గూగుల్ మ్యాప్' యాప్‌ను ఓపెన్ చేసి అడ్రస్ తెలుసుకుంది. అదీ ఏ ఏరియాలో ట్రాఫిక్ లేదో ఆ దారిలో తక్కువ సమయంలో గమ్యాన్ని చేరుకుంది.' ఇలా యూజర్లకు ఎన్నో యాప్స్ ఉపయోగపడుతున్నాయి.

వాతావరణం ఎలా ఉంది...

ప్రయాణానికి ఏర్పాట్లు పూర్తి చేసుకుంటాం. బయలుదేరుతాం. అనుకోకుండా వర్షం కురవడంతో మధ్యలోనే ఆగిపోతాం. ఇలా జరగకుండా ప్రయాణం సాఫీగా సాగాలంటే 'వెదర్'యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే సరి. దాని సాయంతో ఏ ప్రాంతంలో వాతావరణం ఎలా ఉందో తెలుసుకోవచ్చు. పరిస్థితి ఆధారంగా జర్నీ పెట్టుకోవాలా? లేదా? అనేది నిర్ణయించుకోవచ్చు.

వ్యవసాయ అవసరాల నిమిత్తం

వ్యవసాయంలో ఉపయోగించే సేంద్రియ ఎరువుల ఉత్పత్తుల అమ్మకాలు, కొనుగోలుకు ఫౌండేషన్ రైతు నేస్తం పేరుతో ఓ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్లే స్టోర్ నుంచి ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోచ్చు. సేంద్రియ ఉత్పత్తులు తయారు చేసే రైతులు వాటిని యాప్ ద్వారా అమ్మకాలు చేయవచ్చు.



నివేదికలు సైతం యాప్స్‌కే జై

దేశంలో మొబైల్ యూజర్లపై జరిపిన పలు సర్వేల నివేదికలు సైతం యాప్స్‌ల వినియోగం విరివిగా ఉందని చెబుతున్నాయి. 2015-16 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీకి ఇంటర్నెట్ యాప్స్ రూ.1.4లక్షల కోట్లను అందించినట్లు ఇటీవల నివేదికలు పేర్కొన్నాయి. 2020 నాటికి ఈ మొత్తం మరింత పెరిగి రూ.18లక్షల కోట్లకు చేరుతుందని పేర్కొంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్, బ్రాండు బ్యాండు ఇండియా ఫోరం చేపట్టిన అధ్యయనంలో ఈవిషయాలు వెల్లడయ్యాయి. మనదేశ ఆర్థిక వ్యవస్థకు కనీసం సగానికి పైగా సహకారం యాప్స్ వాడకం ఆదాయంతోనే అందుతున్నట్టు అధ్యయన రిపోర్టు తెలిపింది.

- ఈ- మార్కెట్‌పై పెరుగుతున్న మోజు
- అపోహలకు ఫుల్‌స్టాప్..
- వినియోగదారుల చెంతకే కొత్త ఉత్పత్తుల కబుర్లు
- నాణ్యత నచ్చాకే నగదు చెల్లింపు
- డిస్కౌంట్లతో ఆకట్టుకుంటున్న ఆన్‌లైన్ షాపింగ్

ధర తక్కువ... డిస్కౌంట్ ఎక్కువ... వైవిధ్యం... ఇవన్నీ ఆన్‌లైన్ షాపింగ్‌ను రెట్టింపు చేస్తున్నాయి. 'ఆన్‌లైన్ మార్కెట్‌తో సమయం వృథా... ముట్టుకోనిదే నాణ్యత ఎలా తెలుస్తుంది.. ఐనా నాలుగు దుకాణాలు తిరగకపోతే థ్రిల్లేముంది'... ఇది ఒకప్పుడు సగటు నగరవాసికి ఆన్‌లైన్ మార్కెట్‌పై ఉన్న అభిప్రాయం. కానీ ఇప్పుడు పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఒకవైపు పెరిగిన ఇంటర్నెట్ వినియోగం... మరోవైపు ఆన్‌లైన్ మార్కెట్‌లో డిస్కౌంట్లు... వస్తువు వచ్చాక, నాణ్యత నచ్చాకే నగదు చెల్లింపు.... ఒకటా రెండా ఇలా బోలెడన్ని ఆఫర్లను ఇవ్వడంతో ఆన్‌లైన్ షాపింగ్‌పై నగరవాసుల్లో రోజురోజుకీ ఆసక్తి పెరుగుతుంది. మనకు కావాల్సిన వస్తువుపై ఒక్క క్లిక్ చేస్తే చాలు నేరుగా ఇంటికే వచ్చేస్తున్నాయి. పప్పు, ఉప్పు, పళ్లు, కూరగాయలు, కాస్మెటిక్స్, సెల్‌ఫోన్లు, ఖరీదైన నగలు... ఇలా ఒకటనేమిటి అన్నీ ఆన్‌లైన్ దొరుకుతున్నాయి. దీంతో ఆన్‌లైన్ షాపింగ్ ఓ పెద్ద మార్కెట్‌గా అవతరిస్తోంది.

e-జీ షాపింగ్

Online Shopping



ఆన్‌లైన్‌పై ఓ కన్నేస్తున్నారు

నిన్న మొన్నటి వరకూ మందకొడిగా సాగిన ఆన్‌లైన్ షాపింగ్ మెల్లమెల్లగా ఊపందుకోవడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఇంటర్నెట్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. నగరంలో సుమారు లక్షన్నర ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నాయి. మధ్యతరగతి ఇళ్లలోనూ కంప్యూటర్ ఓ అవసరంగా మారింది. ఉద్యోగులు, విద్యార్థుల సంగతి సరేసరి. వారానికి ఏడు గంటలు బ్రౌజింగ్‌కు, పది గంటలు సోషల్ నెట్‌వర్కింగ్‌కు, ఆరు గంటలు ఇ మెయిళ్ల కోసం కేటాయిస్తున్నారనేది మార్కెట్ వర్గాల అంచనా. వీరంతా ఏదో ఒక సమయంలో ఆన్‌లైన్ షాపింగ్‌పై ఓ కన్నేస్తున్నారు.

ఆకర్షిస్తున్న ఇ-కామర్స్ సంస్థల తాయిలాలు

కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు అనేక ఆఫర్లు ఇచ్చేస్తున్నాయి ఇ-కామర్స్ సంస్థలు. హాట్ డీల్స్, బంపర్ ఆఫర్లు, ఇ-కూపన్లతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. క్యాష్‌బ్యాక్ ఆఫర్లతో ఆకట్టుకుంటున్నాయి. వీటికి తోడు నిత్యం డిస్కౌంట్ల సందడి. వస్తువు కొనాలని ఉన్నా... ఒకేసారి అంత డబ్బు కట్టలేని వారి కోసం వాయిదాల పద్ధతి ఉండనే ఉంది. కొన్ని సంస్థలైతే పార్సిల్ అందుకున్నాక సరుకును పరీక్షించి చూసుకున్నాక సంతృప్తి చెందితేనే డబ్బు చెల్లించడంటూ 'ట్రై అండ్ బై' అనే బేరం పెడుతున్నాయి. ఇన్ని నజరానాలు ఆఫ్‌లైన్‌లో అసలు ఉండవు. సగటు నగరజీవి ఇక్కడే ఈ షాపింగ్ వైపు మొగ్గు చూపిస్తున్నాడనేది మార్కెట్ విశ్లేషకుల మాట. బహిరంగ మార్కెట్‌లో ఏ వస్తువు ఎంత రేటో తెలుసుకోవాలంటే ఏ బీసెంట్ రోడ్డుకో, వన్‌టౌన్‌కో వెళ్లాలి. ఈ షాపింగ్‌లో అలాంటి బాధలేదు. పోల్చి చూసుకోండంటూ ఓ పట్టిక ఇచ్చేస్తారు. ఆన్‌లైన్ పరిశ్రమ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ వినియోగదారులతో ఫేస్‌బుక్, ట్విట్టర్ల ద్వారా ప్రతినిత్యం టచ్‌లో ఉంటోంది. కొత్త ఉత్పత్తుల కబుర్లు నేరుగా చేరవేస్తోంది. రకరకాల వీడియోలు, యాప్స్, ఫ్యాషన్ సమాచారం అందించడం ద్వారా ఆ అభిమానుల్ని తన ఖాతాదారులుగా మార్చుకుంటున్నాయి ఇ- కామర్స్ సంస్థలు. క్రాస్‌వర్డ్, ల్యాండ్‌మార్క్ వంటి ఆఫ్‌లైన్ రిటైల్ దుకాణాలు సైతం ఆన్‌లైన్‌లోనికి వచ్చేస్తున్నాయి.

శాంసంగ్, రీబాక్ తదితర ప్రఖ్యాత బ్రాండ్‌లు అవే సొంతంగా ఆన్‌లైన్ విక్రయాలు నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం ఈ కామర్స్ సంస్థలు సొంతంగా గిడ్డంగులు ఏర్పాటు చేసుకునే స్థాయికి ఎదిగాయి. ఫ్లిప్‌కార్ట్, ఈబే, స్నాప్‌డీల్, అమెజాన్, ఫ్యాషన్ అండ్ యూ, బిగ్ బాస్కెట్, జబాంగ్... ఇలా ఇ- కామర్స్‌లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్న సంస్థలు చాలానే ఉన్నాయి.

పాత వస్తువుల అమ్మకాలు, కొనుగోలు

ఆఫ్‌లైన్‌లో పాత సామాన్లను వదిలించుకోవడానికి వ్యవస్థీకృతమైన మార్కెట్ లేదు. ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకుంది ఆన్‌లైన్ మార్కెట్. సెకండ్స్ కొనేవారికి, అమ్మేవారికి ఆన్‌లైన్‌లో బోలెడు వేదికలు ఉన్నాయి. ఓఎల్‌ఎక్స్ ఆన్‌లైన్ క్లాసిఫైడ్ అలాంటిదే. ఇదే కోవలో బుక్‌అడ్డా.కామ్, అకడ్‌జోన్.కామ్ ద్వారా విద్యార్థులు పాతపుస్తకాలు అమ్ముకోవచ్చు. అవసరమైనవి తక్కువ ధరలో కొనుక్కోవచ్చు. ఏ రోజు కొంటే అదే రోజు డెలివరి అనే సూత్రాన్ని పాటిస్తున్నాయి ఈ కామర్స్ వేదికలు.

సగటు జీవికి ఊరట



నిత్యం ట్రాఫిక్ కష్టాలు దాటుకుంటూ, కాలుష్యాన్ని పీల్చేసుకుంటూ వృత్తి జీవితంలో గడిపే నగరవాసులు ఆన్‌లైన్ షాపింగ్‌పై మక్కువ చూపిస్తున్నారు. పార్కింగ్ నుంచి బిల్లింగ్ వరకూ ఎక్కడికెళ్లినా రద్దీ రద్దీ. దీంతో హాయిగా ఇంట్లో సేదతీరుతూ అవసరమైనవన్నీ కొనే సదుపాయాన్ని కల్పిస్తున్న ఈ- కామర్స్ సైట్లను ఆశ్రయిస్తున్నారు. షాపింగ్ మాల్స్, రిటైల్ అవుట్‌లెట్లు అద్దాల అలంకరణతో మిరుమిట్లు గొలిపే లైట్లతో రారమ్మంటూ ఆకర్షిస్తున్నా ఏ మాత్రం ఆవేశపడకుండా క్లిక్కులతోనే షాపింగ్ కానిచ్చేస్తున్నారు నగరజీవులు.

బ్రాండెడ్‌పై మోజు

ఆన్‌లైన్ విక్రయాల్లో ముప్పై శాతం సెల్‌ఫోన్ల ద్వారానే జరుగుతోంది. లేటెస్ట్ ఫ్యాషన్స్ నగర వాసుల్ని ఊపేస్తున్నాయి. చుట్టుపక్కల పల్లెల్లోనూ బ్రాండ్ స్పృహ పెరిగింది. బ్రాండెడ్ సరుకులు అవసరమైన వారు ఆన్‌లైన్‌షాపింగ్‌నే ఆశ్రయిస్తున్నారు. బ్యాంకింగ్ సంస్కరణలు సైతం ఇ- కామర్స్‌కు వరంగా మారాయి. ప్రతి కుటుంబానికి ఆ మాటకు వస్తే ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా ఉంటోంది. ఉద్యోగులకు బ్యాంకులు ఉదారంగా క్రెడిట్ కార్డులు మంజూరు చేసేస్తున్నాయి. ఆన్‌లైన్ చెల్లింపులు తేలికవుతున్నాయి. 25 నుంచి 35 ఏళ్ల వయసు మధ్యలోని వారు తాము సంపాదించిన దాంట్లో 60 శాతం షాపింగ్‌కే ఖర్చు పెట్టేస్తున్నారు అందులోనూ అధికభాగం ఆన్‌లైన్ కొనుగోళ్లకే మొగ్గు చూపిస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు



- ఎంత డిస్కౌంట్ ఇచ్చినా ఎన్ని ఆఫర్లున్నా పరిచయం లేని సైట్లలోకి వెళ్లకపోవడమే మంచిది.
- ఇంటర్నెట్ సెంటర్లు, అందరూ ఉపయోగించే ఆఫీస్ కంప్యూటర్‌తో ఆన్‌లైన్ షాపింగ్ చేస్తే కోరి కష్టాలు తెచ్చుకున్నట్లే. యూజర్ నేమ్, పాస్‌వర్డ్ ఆటోసేవ్ చేయరాదు.
- వెబ్‌పేజి చిరునామాలో హెచ్‌టీటీపీ. అని కాకుండా హెచ్‌టీటీపీఎస్. అని ఉంటేనే సైట్‌లోకి వెళ్లాలి. ఎస్ అని ఉంటే సురక్షితం అనడానికి సంకేతం. మీ సిస్టమ్‌లో వైరస్ ఉంది. ఈ సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేసుకోండి తరహా ఊరింపులకు లొంగిపోవద్దు. ఐపీ అడ్రస్‌లో డొమైన్ పేరు లేకపోతే మాత్రం ఆ సైట్‌ను అనుమానించాల్సిందే.
- బహుమతులకు ఆశపడి ఆన్‌లైన్‌లో ఇంటిపేరు, ముద్దుపేరు, భార్యపేరు, సొంతూరు వంటి ప్రశ్నలకు జవాబులు ఇవ్వకూడదు. వాటన్నిటినీ క్రోడీకరించి పాస్‌వర్డ్ ఊహించే ప్రమాదం ఉంది.
- కంప్యూటర్ కీబోర్డు కంటే వర్చువల్ కీబోర్డు మీద పాస్‌వర్డ్ టైప్ చేయడమే మంచిది. అన్నింటికీ ఒకే పాస్‌వర్డ్ వాడవద్దు. హ్యాకర్లు ఆన్‌లైన్ ఫోరాలు, బ్లాగ్‌ల పాసవర్డ్‌లను సులభంగా పట్టుకోగలిగే అవకాశం ఉంది.
- మనం షాపింగ్ చేసే ఈ పోర్టల్ పేమెంట్ గేట్‌వే సర్టిఫికెట్‌ను పరిశీలించి తీరాలి. వెరిఫైడ్ బై వీసా సెక్యూర్డ్‌బై మాస్టర్‌కార్డ్ అనే పదాలు ఉన్నాయేమో చూడాలి. లేకపోతే జాగ్రత్త వహించాల్సిందే.
- ఏ షోరూమ్‌కో వెళ్లి కొనాలనుకున్నా ధరలు, ఫీచర్ల గురించి తెలుసుకోవడానికి ఫ్లిప్‌కార్ట్ వంటి సైట్లు చూడవచ్చు. ఇదో రకమైన ఈ విండో షాపింగ్.
- పెద్దగా డిమాండ్ లేని రోజుల్లో కస్టమర్లను ఆకర్షించడానికి చాలా సంస్థలు ప్రత్యేక డిస్కౌంట్లు ఇస్తుంటాయి. సోమవారం, గురువారం, శుక్రవారాల్లో ఈ హంగామా అధికం.
- బృందాలుగా కొనుగోలు చేస్తే ప్రత్యేక తగ్గింపులు ఉండవచ్చు. బుక్‌అడ్డా.కామ్‌లో ఈ పద్ధతిలో కొంటే ఐదు శాతం డిస్కౌంట్ లభిస్తాయి.
- పాత సెల్‌ఫోన్లను అమ్మేస్తున్నప్పుడు మూలన పడేస్తున్నప్పుడూ అందులోని డేటా తీసేయాలి. సెల్‌ఫోన్‌కు పాస్‌వర్డ్ ఆప్షన్ ఉంటే మంచిది.
- పాస్‌వర్డ్ ఎంత బలంగా ఉంటే మనం అంత సురక్షితంగా ఉన్నట్లు. భార్య పేరు, పిల్లల పేర్లు, 12345 వంటి పాస్‌వర్డ్‌లు వాడుతున్నారంటే మీరు తీసుకుంటున్న జాగ్రత్తలు ఫెయిల్ అయినట్లే.
- కీబోర్డు వేళ్ల కదలికల్ని ఎవరైనా గమనిస్తున్నారేమో గమనించాలి.

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్



గాంధీనగర్‌లోని సబ్‌ట్రెజరీ కార్యాలయం.. ఇక్కడే నూతన మల్టీప్లెక్స్ భవనం ఏర్పాటు చేస్తారు

అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో 'మల్టీప్లెక్స్'

● 41 సెంట్లలో బహుళ అంతస్థుల భవనం ● స్థలం రెవెన్యూది.. నిధులు ట్రెజరీవి !

●అర్బన్ రెవెన్యూ, ట్రెజరీ, ఏఎస్ఓ - 1, 2 కార్యాలయాలు ఏర్పాటు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అర్బన్ రెవెన్యూ (తహసీల్దార్) కార్యాలయంలో భారీ బహుళ అంతస్థుల సముదాయం 'మల్టీ ప్లెక్స్' ఏర్పాటు కానుంది. ఈ భారీ మల్టీప్లెక్స్‌లో అర్బన్ తహసీల్దార్ కార్యాలయంతో పాటు, సబ్ ట్రెజరీ కార్యాలయం, సివిల్ సప్లయిస్‌కి చెందిన ఏఎస్‌వో- 1, 2 కార్యాలయాలు కొలువు తీరనున్నాయి. గాంధీనగర్‌లోని అర్బన్ రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయం ఉన్న చోట రెవెన్యూకు సంబంధించి 41 సెంట్ల స్థలం ఉంది. ఈ స్థలంలో ప్రస్తుతం సబ్‌ట్రెజరీ కార్యాలయంతో పాటు, సహాయ పౌరసరఫరాల శాఖ సర్కిల్ - 1, 2 కార్యాలయాలు ఉన్నాయి. ఇక ప్రధానంగా వంద సంవత్సరాలకు పైగా ఉన్న అతి పురాతన భవనంలో అర్బన్ రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయం ఉంది. అర్బన్ రెవెన్యూ తహసీల్దార్ ఆర్.శివరావు వినూత్న ఆలోచన చేశారు. ముందుగా తమ భవనాన్ని ఆధునీకరించాలని ఆయన అనుకున్నారు. కానీ, సువిశాల స్థలంలో నూతన కార్యాలయం ఏర్పాటు చేస్తే బావుంటుందని భావించారు. రెవెన్యూ స్థలంలో సబ్ ట్రెజరీ, పౌరసరఫరాల శాఖ సర్కిల్ - 1, 2 కార్యాలయాలు ఉండటంతో ఆయా శాఖల అధికారులతో ఆయన సంప్రదింపులు చేశారు. ఈ సంప్రదింపుల వల్ల భారీ మల్టీప్లెక్స్ భవనానికి వీలు కలిగి ట్రెజరీ కార్యాలయ ఏర్పాటుకు నిధులు మంజూరుయ్యాయి. రెవెన్యూ శాఖకు స్థలం ఉంది. ట్రెజరీ దగ్గర డబ్బులు ఉండటంతో తాము స్థలాన్ని ఇస్తామని, మల్టీప్లెక్స్ భవనానికి నిధులు వెచ్చిస్తే అద్భుతమైన కార్యాలయాలు సమకూరుతాయని నిర్ణయించారు. ఈ ప్రతిపాదనకు



ప్రస్తుతం ఉన్న వందేళ్ల నాటి అర్బన్ తహసీల్దార్ కార్యాలయం



ప్రస్తుతం ఉన్న పౌరసరఫరాల సంస్థ సర్కిల్ - 1, 2 కార్యాలయ భవనం

ట్రెజరీ నుంచి కూడా అనుమతి వచ్చినట్టు తెలుస్తోంది. దీంతో తమ ప్రాంగణంలో మల్టీప్లెక్స్ భవనం ఏర్పాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతానికి అర్బన్ తహసీల్దార్ ఆర్.శివరావు ప్రతిపాదనలు పంపారు. ప్రతిపాదనకు సంబంధించి కలెక్టర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కలెక్టర్ కూడా దీనికి సంబంధించి సానుకూలంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. భవనానికి సంబంధించిన స్కెచ్, డిజైన్స్‌ను కూడా పంపించారు. కలెక్టర్ ఆమోదం రాగానే సబ్ ట్రెజరీ కార్యాలయంతో పాటు, పౌరసరఫరాల శాఖ సర్కిల్- 1, 2 కార్యాలయాలను కూడా తొలగిస్తారు. అర్బన్ తహసీల్దార్ కార్యాలయాన్ని మాత్రం తొలగించరు. ఎందుకంటే దీనిని ఆనుకుని కోర్టు బిల్డింగ్స్, సబ్ జైలు భవనాలు ఉన్నాయి. వీటి భద్రతను దృష్టిలో ఉంచుకోవటంతో పాటు వందేళ్ల నాటి చారిత్రక భవనం కావటం చేత దీనిని కదిలించకూడదని నిర్ణయించారు. వీఆర్‌ఏలు తదితరులు ఈ భవనాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంది.



శివలింగానికి పూజలు నిర్వహిస్తున్న మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి

గణపతి పందిరిలో పురందేశ్వరి ప్రత్యేక పూజలు

భారతీనగర్:


గురునానక్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి రామమందిరంలో ఏర్పాటు చేసిన గణపతిని మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నాయకురాలు దగ్గుపాటి పురందేశ్వరి సందర్శించారు. సోమవారం నగరానికి వచ్చిన ఆమె గణ పతి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివాల యంలో శివునికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పండుగలు, ఉత్సవాలు నిర్వహిం చుకోవడం వల్ల ప్రజల మధ్య ఐక్యత, భక్తిని పెంచుతాయన్నారు. మా జీ మార్కెట్ యార్డు ఛైర్మన్ నూతక్కి రామ్‌ప్రసాద్, రామమందిరం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరు చేయండి

నగర కమిషనర్ నివాస్

కార్పొరేషన్: చెత్త సేకరణకు వచ్చే సిబ్బందికి తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని నగర కమిషనర్ నివాస్ ఆదేశించారు. సోమవారం ఆయన చాంబర్‌లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరుచేయడానికి సంబంధించి కాలనీ వాసులకు అవగాహన కల్పించాలన్నారు. తడి పొడి చెత్తను వేరు చేసి వేసేందుకు ప్రతి ఇంటికి ఒక బిన్‌ను అందిస్తామని, మరొక బిన్‌ను అసోసియేషన్ వారు అందించేందుకు ముందుకు రావాలని సూచించారు. తడి చెత్తను కాలనీలోని వర్మికంపోస్టలకు తరలించి, సేంద్రియ ఎరువును తయారు చేసి, కాలనీలకు రెవెన్యూ సమకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కాలనీలలో పార్కుల నిర్వహణ బాధ్యతలు కూడా చేపట్టాలని అసోసియేషన్‌కు సూచించారు. ఈ సందర్భంలో కాలనీలో ఉన్న పలు సమస్యలను అసోసియేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది. ఈ సమావేశంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ గోపినాయక్, సహాయ వైద్యాధికారులు బాబు శ్రీనివాసన్, రామకోటేశ్వరరావు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది **రూత్ ఎవ్లిన్ ప్రాంకే.**



ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిరోప్లేన్ ఏది" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

\- జెస్సికా కాక్స్



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్:
1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

జంతర్‌మంతర్:
1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

చెప్పగలరా? : చీకటి

చుక్కలు కలపండి









ఎమ్మెల్సీ వైవీబీకి స్వీటు తినిపిస్తున్న సీఎం చంద్రబాబు, సీఎంకు అభినందనలు తెలుపుతున్న మంత్రి దేవినేని ఉమా, కేశినేని భవన్ దగ్గర వేడుకలలో సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా, అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి, కేశినేని భవన్ దగ్గర బాణసంచా సందడి

అర్బన్ టీడీపీలో నంద్యాల జోష్ !!

● భారీగా విజయోత్సవాలు ●చలో సీఎం నివాసం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలలో టీడీపీ ఘన విజయం సాధించటంతో అర్బన్ తెలుగుదేశం శ్రేణులు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. విజయవాడ ఫలితాలు విడుదలైనంతగా సంబరాలలో మునిగి తేలియాడాయి. భారీ మెజారిటీ రావటంతో .. విజయం ఇంకా పరిపూర్ణం కాకుండానే చెంతనే ఉన్న అధినేతతో ఆనందాన్ని పంచుకోవాలన్న ఉద్దేశ్యంతో నగరానికి చెందిన ఎమ్మెల్యేలు, ముఖ్య ప్రజా ప్రతినిధులు తాడేపల్లిలోని సీఎం చంద్రబాబు నివాసానికి వెళ్లారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, జలీల్‌ఖాన్, ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్‌లు సీఎంను కలిసి అభినందించారు. అప్పటికే సీఎం నివాసంలో రాష్ట్ర మంత్రులు ఉన్నారు. కేక్ కట్‌చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు అందరికీ స్వయంగా తినిపించారు. సీఎం చంద్రబాబుకు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నంద్యాల విజయం అవినీతికి అంతం

ఎమ్మెల్యే బొండా ఉమా

అవినీతి పరులు, హింసావాదులకు రాజకీయాలలో స్థానం లేదని నంద్యాల ప్రజలు చాటి చెప్పారని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. డబ్బు సంచులు, కడప నుంచి రౌడీలను తీసుకువచ్చి ప్రజలను భయాందోళనలకు గురి చేసినా.. నంద్యాల ప్రజలు లొంగలేదన్నారు. అర్బన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభి నేతృత్వంలో బుధవారం కేశినేని భవన్‌లో విజయోత్సవాలు జరిగాయి. కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

ఓటుతో బట్టలు విప్పారు

టీడీపీ యువనేత దేవినేని అవినాష్

వజ్రాయుధమనే ఓటుతో నంద్యాల ప్రజలు జగన్ బట్టలు విప్పారని టీడీపీ యువనేత దేవినేని అవినాష్ అన్నారు. టీడీపీ సీనియర్ నేత కడియాల బుచ్చిబాబు నేతృత్వంలో గుణదలలో విజయోత్సవాలు నిర్వహించారు. కార్యకర్తలు భారీగా బాణసంచాను కాల్చి సంబరాలు చేసుకున్నారు.



గుణదలలో దేవినేని అవినాష్, కడియాల బుచ్చిబాబుల నేతృత్వంలో విజయోత్సవాలు

అవినీతి చీడ వదిలింది

చలసాని ఆంజనేయులు, తెలుగు రైతు నాయకులు

నంద్యాల ప్రజల తీర్పుతో అవినీతి చీడ వదిలిందని తెలుగురైతు రాష్ట్ర నాయకులు చలసాని ఆంజనేయులు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో, బుధవారం ఆయన స్పందించారు. నంద్యాల ప్రాంత రైతాంగానికి రుణపడి ఉన్నామని చెప్పారు



మేయర్‌కు కేక్ తినిపిస్తున్న డిప్యూటీ మేయర్

అత్యధిక మెజారిటీతో గెలిపించారు : మేయర్

● నంద్యాల విజయంతో కార్పొరేషన్లో సందడి వాతావరణం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నంద్యాలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సందడి వాతావరణం ఏర్పడింది. కౌన్సిల్ భవన ఆవరణలో మేయర్ కోనేరు శ్రీధర్, డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణ కలిసి కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనను కోరుకున్న ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. అలాగే కాకినాడ మునిసిపల్ ఎన్నికల్లో కూడా టీడీపీనే గెలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పిన్నంరాజు, త్రిమూర్తిరాజు, వెణుతురుమిల్లి హరనాథస్వామి, గండూరి మహేశ్, చెన్నుపాటి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గద్దెకు సీఎం అభినందన

పటమట: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఇన్‌చార్జిగా నియమించబడిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేసిన కృషిని అభినందిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

సోమవారం ఎన్నికల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో టీడీపీకి మెజారిటీ రావడంతో సెక్రటరీయేట్‌లో గద్దెకు స్వీటు తినిపించి అభినందించారు.

నంద్యాల ఎన్నికల్లో సానుభూతి పవనాలు

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ

విజయవాడ: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు ప్రజామోదంగా భావించడం సరికాదని, భూమా నాగిరెడ్డి కుటుంబానికి సానుభూతి పవనాలు వీచాయని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వ పనితీరుకు ప్రజలు మెచ్చి టీడీపీని గెలిపించారనడం హాస్యస్పదమన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిపై శృతిమించి చేసిన విమర్శలు టీడీపీ గెలుపునకు కలిసొచ్చిందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రతి పక్షాలన్నీ కలిసి ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టినట్లైతే మంచి ఫలితం వచ్చేదని అభిప్రాయపడ్డారు. విభజన నేపథ్యంలో పార్టీని వీడిన నేతలు తిరిగి కాంగ్రెస్ పార్టీ చేరి రాష్ట్ర ప్రయోజనాల సాధనకు కృషి చేయాలని తెలిపారు.

నంద్యాల విజయంలో ముస్లింల ఓటు బ్యాంకు కీలకం

ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు ముక్తర్ ఆలీ



లబ్బీపేట: నంద్యాల ఎన్నికల విజయంలో ముస్లింల ఓటు బ్యాంకు కీలకమైనదని అవన్నీ టీడీపీ కే పడ్డాయని ముస్లిం సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు ముక్తర్ ఆలీ అన్నారు. లబ్బీపేటలో ఆయన కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరులతో మాట్లాడుతూ ముస్లింలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపించినా మళ్లీ తెలుగుదేశంకే ఓట్లు వేశారని, ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ముస్లింల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ముస్లింల పరిస్థితి దయనీయ స్థితిలో ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాల ఎన్నికల్లో ముస్లింల ఓటు బ్యాంకు తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏ విధంగా ఆదరించారో గుర్తించి, వారి అభివృద్ధికి సంక్షేమానికి చేయూతనివ్వాలన్నారు.

ఎంబీబీఎస్‌లకు ప్రత్యేక డిప్లొమో !

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

స్పెషలిస్ట్ మెడికల్ ప్రాక్టీషనర్ల కొరతను తీర్చేందుకు ఎంబీబీఎస్‌లకు ప్రత్యేక డిప్లొమో కోర్సును ప్రవేశపెట్టాలని కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వశాఖ నిర్ణయించినట్లుగా తాజా సమాచారం. ఈ కోర్సును మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) కూడా స్థూలంగా ఆమోదించినట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం వైద్యులకు, హెల్త్ కేర్ వర్కర్లకు అర్హతల విషయంలో కొన్ని సడలింపులు చేయడానికి సిద్ధమవుతున్నది. ఎంబీబీఎస్‌లు ప్రస్తుతం పీజీ చేయనిదే సర్జరీలు, అనస్థీషియా చేయడానికి వీల్లేదు. నాన్ కమ్యునికల్ వ్యాధులకు స్పెషలిస్టులు మాత్రమే వైద్యం చేయాలి. ఎంసీఐ అనుమతి పొందిన ఇన్‌స్టిట్యూషన్ల నుంచే పీజీ కూడా పొందాల్సి ఉంది. ఈ విధానం వల్ల స్పెషలిస్టుల కొరత తీరడం లేదు. 25000 పీజీ సీట్లకు లక్ష మంది ఎంబీబీఎస్‌లు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇలా పీజీ సీట్ల కొరత కూడా స్పెషలిస్ట్‌ల కొరతకు కారణమవుతోంది. ఈ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కొన్ని సంస్థలను గుర్తించి, వాటి ద్వారా ఎంబీబీఎస్‌లకు ప్రత్యేక డిప్లొమో కోర్సులను చదివేందుకు అవకాశం కల్పించాలని చూస్తోంది. ఈ డిప్లొమో పొందిన ఎంబీబీఎస్‌లు సర్జరీలు, క్రిటికల్ ప్రొసీజర్లు నిర్వహించేందుకు అధికారిక అనుమతి ఉంటుందని చెబుతున్నారు. దీంతో పాటు నర్సులు, ఆయుష్ ప్రాక్టీషనర్లు కూడా కాన్పులు చేయడానికి కూడా అనుమతిస్తున్నారు.

రెట్టించిన ఉత్సాహంతో పనిచేయండి

సీఎంను కలిసిన అవినాష్, బుచ్చిబాబు




టీడీపీ సీనియర్ నేత బుచ్చిబాబు, అవినాష్‌లతో మాట్లాడుతున్న సీఎం, మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్న దేవినేని అవినాష్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయటానికి బాగా కష్టపడుతున్నారని, ఇదే ఉత్సాహంతో పని చేయాలని టీడీపీ యువనేత దేవినేని అవినాష్, సీనియర్ నేత కడియాల బుచ్చిబాబుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో, సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపేందుకు సోమవారం దేవినేని అవినాష్, బుచ్చిబాబులు ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లారు. సీఎంని కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం వారిద్దరితో మాట్లాడారు. అందరికంటే బాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే మరింత క్రియాశీలంగా పనిచేయాలని సూచించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కూడా ఇరువురు నేతలు కలిసి అభినందనలు తెలిపారు.

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

1) 4	7) 3	13) 4	19) 4	27) 5	35) 1
2) 5	8) 2	14) 1	20) 2	28) 1	36) 2
3) 1	9) 3	15) 5	21) 5	29) 5	37) 1
4) 1	10) 5	16) 1	22) 1	30) 2	38) 3
5) 5	11) 5	17) 5	23) 1	31) 1	39) 3
6) 3	12) 2	18) 4	24) 1	32) 2	40) 1
			25) 5	33) 2	
			26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) H = I + V బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/ 10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)\ (m_1\ m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)\ (m_1\ m_2/r^2)$
సి) $(4\pi/\mu)\ (m_1\ m_2/r^2)$
డి) $F = m_1\ m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

Jobs ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in



రహస్య బెల్ట్

● ఫోన్లలో ఆర్డర్లు - ఇళ్లకు వెళ్తున్న సీసాలు ● అసలు ధరపై రూ.20, 30 వసూలు ● ప్రభుత్వ సర్వేలో భిన్నాభిప్రాయాలు
● మద్యం అమ్మకాలపై 41శాతం మంది అసంతృప్తి

ఆంధ్రజ్యోతి, విజయవాడ : 'బెల్టు' మీద బతకడం నేర్చిన కొందరు ఇంకా దాన్ని వదల్లేకపోతున్నారు. ఈ షాపులను పూర్తిగా ఏరివేయాలని సర్కారు సంకల్పించినప్పటి నుంచి ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస దాడులు చేశారు. బడ్డీ కొట్ల ముసుగులో నడుస్తున్న బెల్టులను తొలగించారు. బెల్టు షాపుల నుంచి వచ్చే ఆదాయాన్ని రుచి మరిగిన వ్యాపారులు చాటుమాటుగా వాటిని నడిపిస్తున్నారు. ఇళ్లలోనే గ్లాసులను గలగల లాడిస్తున్నారు. మనిషితో పని లేకుండా సెల్‌ఫోన్లలో కథ నడిపించేస్తున్నారు. ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని తీసుకొచ్చిన తర్వాత బెల్టు షాపులకు చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 15 షాపులు, రెండు బార్ల లైసెన్స్‌లను రద్దు చేశారు. బెల్టు షాపులకు సంబంధించి 172 మందిని అరెస్టు చేసి, 168 కేసులు నమోదు చేశారు. మరో 1860 మందిపై బైండోవర్ కేసులు పెట్టారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు ఇంకా దాడులు నిర్వహిస్తూనే ఉన్నాయి. అయినా కొన్ని గ్రామాల్లో రహస్యంగా బెల్టు షాపులు నడుస్తున్నాయి. కొత్త మద్యం విధానం ముందున్న పరిస్థితి కంటే ఇప్పుడు కొంత మెరుగుపడినప్పటికీ కొందరి ప్రముఖుల అండదండలతో బెల్టు వ్యవహారం అత్యంత రహస్యంగా నడుస్తోంది.

సమయాలు కుదించడంతో సంతోషం

కొత్త మద్యం విధానం, జిల్లాలో అమలు జరుగుతున్న విధానంపై ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించింది. మొత్తం 12 ప్రశ్నలపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించింది. అందులో మద్యం అమ్మకాల సమయాలను రాత్రి 11 నుంచి 10 గంటల వరకు తగ్గించడంపై 88శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం 2615 మందిని ప్రశ్నించగా 2313 మంది నిర్ణయం మంచిదేనని చెప్పారు. 271 మంది బాగోలేదని, మరో 31 మంది తమకేమీ తెలియదని జవాబిచ్చారు. బెల్టు షాపుల నియంత్రణకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై మొత్తం 8,718 మంది అభిప్రాయాలను సేకరించారు. అందులో 51శాతం మంది అంటే 4,450 ఇంకా గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. 37 శాతం, అంటే 3187 మంది బెల్టు షాపుల సంఖ్య తగ్గిందన్నారు. 355 మంది తమకు తెలియదని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెద్దగా ప్రభావం చూపడం లేదని 726 మంది సమాధానం చెప్పారు. జిల్లాలో మద్యం అమ్మకాలను నియంత్రించాలని 8941 మంది (93శాతం) మంది అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

మా దృష్టికొచ్చింది

సత్యప్రసాద్, ఉపకమిషనర్, ఎక్సైజ్ శాఖ

ఫోన్లలో ఆర్డర్లు తీసుకుని లిక్కర్‌ను కొంతమంది మద్యం వ్యాపారులు సరఫరా చేస్తున్నారన్న విషయం మా దృష్టికొచ్చింది. దానిపై నిఘా పెట్టాం. పక్కాగా అన్నీ పరిశీలిస్తున్నాం. ఎవరినీ వదిలిపెట్టే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రాంతాల్లోగానీ, నివాస గృహాల మధ్యగానీ రహస్యంగా బెల్టు షాపులు నడిపితే ప్రజలు మాకు ఫిర్యాదు చేయవచ్చు.

రెండు మార్గాల్లో...

కేసు కావాలంటే కేసు.... మూడు కేసులు కావాలంటే మూడు కేసులు... ఇదీ ఒకప్పటి పరిస్థితి. బెల్టు మాట వినిపించకుండా చేయాలంటే మద్యం అమ్మకాలను నియంత్రించాలని ప్రభుత్వం భావించింది. ఏ బ్రాండ్ అయినా ఆరు సీసాలకు మించి అమ్మడానికి వీల్లేదని నిబంధనలు విధించింది. ఒకప్పుడు బెల్టు షాపుల్లోకి కేసుల కొద్దీ సీసాలను తీసుకొచ్చిన వ్యాపారులు ఇప్పుడు కొత్త ఎత్తుగడ మొదలుపెట్టారు. మద్యం షాపుల వ్యాపారులకు ఫోన్లలో ఆర్డర్లు ఇవ్వడం మొదలుపెట్టారు. వాటిని రహస్యంగా ఇళ్లలోకి తరలిస్తున్నారు. షాపులోని సిబ్బందే వాటిని తరలిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నందిగామ, నూజివీడు, జగ్గయ్యపేట, చల్లపల్లి ప్రాంతాల్లో ఈ తరహా వ్యవహారం సాగుతున్నట్లు సమాచారం. ఇలా చేసినందుకు సీసాపై ఎమ్మార్పీ కంటే రూ.20 నుంచి 30లు అధికంగా వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. దీన్ని ఎక్సైజ్‌శాఖ అధికారులు కొట్టిపారేస్తున్నారు. దీనిపై నిఘా పెట్టామని, ప్రస్తుతం ఎక్కడా అలాంటి ఛాయలు కనిపించడం లేదని చెబుతున్నారు. కొంతమంది బెల్టు వ్యాపారులు ప్రత్యేకంగా మనుషులను ఏర్పాటు చేసుకుని మందు కోసం పంపుతున్నారు. ఒకరిని షాపునకు పంపడం ఆరు సీసాలు తెప్పించుకోవడం, మళ్లీ అదేవ్యక్తిని రెండోసారి పంపడం చేస్తున్నారు. ఇలా సరుకు సంఖ్యను పెంచుకుంటున్నారు. మూడో కంటికి తెలియకుండా ఇళ్లలో రహస్యంగా మందు విక్రయిస్తున్నారు.

కాలం చెల్లిన బస్సులతో అగచాట్లు

● సిద్ధార్థ వైద్య కళాశాలలో మూలనపడిన రెండు వాహనాలు
● కొత్త వాటికి మోక్షం లేదు ● భయాందోళనలో వైద్య విద్యార్థులు



ప్రభుత్వాసుపత్రి : కాలంచెల్లిన బస్సులతో వైద్య విద్యార్థులు కళాశాల నుంచి పాత ఆస్పత్రికి, అక్కడి నుంచి సిద్ధార్థ వైద్య కళాశాలకు భయం భయంగా ప్రయాణం చేస్తున్నారు. సిద్ధార్థ వైద్య కళాశాలకు మూడు బస్సులున్నాయి. వాటిలో రెండింటికి కాలం చెల్లడంతో సంబంధిత అధికార్లు పక్కన పెట్టారు. ఉన్న ఒక్క బస్సులోనే విద్యార్థులు రోగులకు సేవలందించడానికి రోజూ వైద్య కళాశాల నుంచి పాతప్రభుత్వాస్పత్రికి వెళ్తున్నారు. అక్కడ విధులు ముగించి తిరిగి కళాశాలకు చేరుకుంటారు. ఈవిధంగా ఒక్క బస్సే రోజుకు మూడుసార్లు వైద్య కళాశాల నుంచి పాత ప్రభుత్వాస్పత్రికి విద్యార్థులను తీసుకువెళుతుంది. ఈ బస్సు కాలపరిమితి కూడా ఎప్పుడో ముగిసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. దీంతో ఏ క్షణమైనా బ్రేక్ ఫెయిల్ అయితే విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇటీవల అనేక మంది విద్యార్థులు ప్రమాదాలకు గురైన సందర్భాలున్నాయి. వైద్య కళాశాలకు చెందిన బస్సులకు కాలం చెల్లిందని సంబంధిత అధికారులకు తెలిపినా చర్యలు తీసుకోకపోవడంపై పలువురు వైద్య విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి కామినేని మాటలు నీటి మూటలేనా?


ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ దృష్టికి ఈ సమస్యను ఇటీవల పలువురు వైద్య విద్యార్థులు తీసుకువెళ్లారు. త్వరలో కళాశాలకు కొత్త బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నెలలు గడుస్తున్నా హామీ మాత్రం నీటి మూటలుగానే మిగిలిపోయాయి.

ఆందోళనలో వైద్య విద్యార్థులు, సిబ్బంది

కాలం చెల్లిన బస్సులో విద్యార్థులను తరలించడం సమంజసం కాదని సంబంధిత ఉద్యోగులు అధికార్లకు తెలిపినా ప్రయోజనం శూన్యమని తెలుస్తోంది. కేవలం పది కిలోమీటర్లు దూరం కూడా లేని పాతప్రభుత్వాస్పత్రికి వెళ్లడం వల్ల వచ్చే ప్రమాదం ఏమీ లేదని ఒక అధికారి అన్నట్లు సమాచారం. ప్రమాదానికి పది కిలో మీటర్లు అవసరం లేదు వంద అడుగుల్లోనే జరగరానిది జరిగితే మా పరిస్థితి ఏమిటని వైద్య విద్యార్థులు విమర్శిస్తున్నారు.

పట్టించుకోని ఎంసీఐ బృందాలు

పలు దఫాలుగా ఎంబీబీఎస్, పీజీ సీట్లు పెంచడానికి తగు సౌకర్యాలు కళాశాలలో ఉన్నాయా లేవా అన్న విషయంలై ఇటీవల కొత్త, పాత ప్రభుత్వాస్పత్రుల్లో ఎంసీఐ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. వాటిల్లో బ్లడ్‌బ్యాంక్, లైబ్రరీ, ఆపరేషన్ థియేటర్లు వైద్య విద్యార్థుల వసతి సౌకర్యాలు పరిశీలించారు. ఎవరూ కూడా బస్సుల పరిస్థితి పరిశీలించకపోవడం విమర్శలకు తవిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికార్లు విద్యార్థులు, సిబ్బంది సంక్షేమం దృష్ట్యా కాలం చెల్లిన బస్సులను పక్కనపెట్టి కొత్త బస్సులను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని వారు కోరారు.



ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే : శశాంక్, ప్రిన్సిపాల్

విద్యార్థులు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. వారి సౌకర్యార్థం ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకుని నడిపే ప్రయత్నం మొదలు పెట్టాం. అందుకు సంబంధించిన ఫైల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ (డీఎంఈ) కార్యాలయంలో ఉంది. ఆదేశాలు రాగానే బస్సు ఏర్పాటు చేస్తాం.

ముచ్చటగా మూడోసారి..

● పోర్టు, కారిడార్‌లకు భూసేకరణ గడువు మరో ఏడాది పొడిగింపు
● 14,427 ఎకరాలకు నోటిఫికేషన్ జారీ

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : పోర్టు, ఇండస్ట్రియల్ కారిడార్‌ల ఏర్పాటుకు భూ సేకరణ గడువును మరో ఏడాది పొడిగించారు. ముచ్చటగా మూడోసారి నోటిఫికేషన్ జారీ చేశారు. 14427 ఎకరాలకు కలెక్టర్ లక్ష్మీకాంతం సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. పోర్టు, పరిశ్రమల కోసం తొలుత 2015 ఆగస్టు 29న భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై రైతుల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో భూ సమీకరణ ద్వారా సంబంధిత భూములు సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. అయితే భూ సేకరణ గడువు మంగళవారంతో ముగియనున్న నేపథ్యంలో దానిని మరో 12 నెలల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోర్టు, పరిశ్రమలకు అవసరమైన భూములను తొలుత భూసేకరణ ద్వారా తీసుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. దానిలో భాగంగానే 2015 ఆగస్టు 29న నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిపై రైతుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో భూ సమీకరణ తెరపైకి వచ్చింది. అయినా రైతుల నుంచి స్పందన నామమాత్రంగానే ఉండడంతో భూ సేకరణ గడువును పెంచుతూ వచ్చారు.

పోర్టు కోసం దాదాపు 5300 ఎకరాలు సేకరించాల్సి ఉండగా, అసైన్డ్‌భూములు 3014.43 ఎకరాలు కాకినాడ పోర్టు డైరెక్టర్‌కు ఇప్పటికే అప్పగించారు. మిగిలిన ప్రైవేటు పట్టా భూములు 2282.20 ఎకరాలకు గానూ 600 ఎకరాలకు మాత్రమే రైతులు అంగీకార పత్రాలు ఇచ్చారు. తాజాగా పోర్టు, పరిశ్రమల కారిడార్‌కు సంబంధించి 14427 ఎకరాల పట్టాభూములకు జారీ చేసిన నోటిఫికేషన్ గడువు మరో ఏడాది పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

మీ కోసం అర్జీల పరిష్కారంలో జిల్లా ముందంజ : కలెక్టర్

విజయవాడ : 'మీ కోసం' అర్జీలు పరిష్కరించడంలో జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 12 లక్షల 22 వేల అర్జీలకుగాను ఇప్పటివరకు 12 లక్షల 16 వేలు పరిష్కరించామన్నారు. ఈ ప్రక్రియ సక్రమంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. టెలీ కాన్ఫరెన్సులు, సమీక్షా సమావేశాలు నిర్వహించి అర్జీలు పరిష్కరించడంతో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

క్రీడా అకాడమీల్లో ప్రవేశానికి ఎంపికలు రేపటి నుంచి

లబ్బీపేట స్పోర్ట్స్ : క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొల్పనున్న ఆకాడమీల్లో ప్రవేశం కోసం ఈనెల 30, 31 తేదీల్లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వి.రమణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం (గుడివాడ), కోడెల శివప్రసాదరావు స్టేడియం (నరసరావుపేట) ఆకాడమీల్లో ప్రవేశానికి తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులో పైతేదీల్లో ఎంపిక జరుగుతుందని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పేర్కొంది. జిల్లా స్థాయిలో పాల్గొనలేకపోయిన బాలబాలికలు (18ఏళ్ల లోపు వారు) రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాంశాల్లో నైపుణ్యం ఉన్న ధృవ పత్రాలతో నేరుగా రాష్ట్ర స్థాయి ఎంపికల్లో పాల్గొనవచ్చని, మున్సిపల్, తహసీల్దార్, పాఠశాల, పంచాయతీ వారు జారీ చేసిన జనన ధ్రువీకరణపత్రం, పదో తరగతి మార్కుల జాబితాతో రాష్ట్ర కీడ్రా అకాడమీ ఎంపికకు హాజరు కావచ్చన్నారు. పాల్గొనే క్రీడాకారులకు రవాణా చార్జీలు, దినసరి భత్యం, దూరప్రాంతాల నుంచి వచ్చే వారికి వసతి కల్పిస్తారని, జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఎంపికకు హాజరు కావాలన్నారు.

క్రీడాంశాల్లో జిల్లా జట్ల ఎంపిక నేటి నుంచి

లబ్బీపేట స్పోర్ట్స్ : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 విభాగంలో క్రీడాంశాల్లో జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ అండర్-19 విభాగం కార్యదర్శి సిహెచ్.శేషు, ఆర్ఐవో ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈనెల 29వ తేదీ బాక్సింగ్, తైక్వాండో, 30న హకీ, 31న ఫుట్‌బాల్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి విజయవాడ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఎంపికలు జరుగుతాయని తెలిపారు. 31వ తేదీ రైఫిల్ షూటింగ్‌లో ఉదయం ఆరు గంటలకు లైలా గంగరాజు రైఫిల్ షూటింగ్ రేంజ్‌లో ఎంపికలు జరుగుతాయని, హాజరయ్యే వారు ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాలలో రెగ్యులర్ ఇంటర్ చదువుతూ 1999 జనవరి ఒకటి తర్వాత పుట్టిన వారై వుండాలని, పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, స్టడీ సర్టిఫికెట్‌తో హాజరుకావాలన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.


మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-విజాపుళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	వివేకం
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	సమరసింహారెడ్డి
జయరామ్	విఐపి-2
కళ్యాణచక్రవర్తి	సోగ్గాడే చిన్నినాయనా
కపర్ది	ఫిదా
నవరంగ్	ఆనబెల్/జెంటిల్‌మన్
నీలిమ	అర్జున్‌రెడ్డి
రాజ్	అర్జున్‌రెడ్డి/విఐపి-2
రామ్‌గోపాల్	అర్జున్‌రెడ్డి
రాజకుమారి	ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	వివేకం
స్వర్ణప్యాలెస్	లై
శకుంతల	అర్జున్‌రెడ్డి
శైలజ	అర్జున్‌రెడ్డి
శ్రీనివాసమహల్	వివేకం
స్వాతి	వివేకం
సౌమ్య	అర్జున్‌రెడ్డి
వెంకటేశ్వరప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ణ ప్యాలెస్	విఐపి-2
యువరాజ్	వివేకం/ఆనందోబ్రహ్మ/నేనేరాజు నేనేమంత్రి

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	వివేకం/ విఐపి-2/అర్జున్‌రెడ్డి
స్వర్ణలక్ష్మి	అర్జున్‌రెడ్డి
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయ జానకి నాయక

పటమట

దుర్గామహల్	అర్జున్‌రెడ్డి
రామకృష్ణ	ఆనందోబ్రహ్మ
వినాయక్	వివేకం
విజయలక్ష్మి (కానూరు)	వివేకం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	వివేకం/ఆనందోబ్రహ్మ
వెంకటకృష్ణ	అర్జున్‌రెడ్డి
శ్రీనివాస	విఐపి-2/జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	వివేకం
శ్రీచంద్ర	నేనేరాజు నేనేమంత్రి
శ్రీరామచంద్ర	అర్జున్‌రెడ్డి

గన్నవరం

శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	వివేకం

ఇబ్రహీంపట్నం

బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	అర్జున్‌రెడ్డి
శివకృష్ణ(కొండపల్లి)	వివేకం/ఆనందోబ్రహ్మ

ఊర్వశి ఐనాక్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి
మీరజ్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం
పైస్ర్కీన్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ
పీవీఆర్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్‌బెల్, జంటిల్‌మాన్
క్యాపిటల్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జంటిల్‌మాన్, ఖైదీబాండ్, జయ జానకి నాయక, ఆన్‌బెల్, ఫిదా, ది డార్క్‌టవర్
ఎల్ఈపీఎల్ఐనాక్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, ఆన్‌బెల్, నేనేరాజు నేనేమంత్రి, జంటిల్‌మాన్

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	95, 103, 114	ఫారం ధర	88
చికెన్ విత్ స్కిన్	184	రిటైల్ ధర	103
		చికెన్ విత్ స్కిన్	144
చికెన్ స్కిన్‌లెస్	194	చికెన్ స్కిన్‌లెస్	170

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,00,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402


చాంపియన్ షిప్‌లో పాల్గొనే జట్టు క్రీడాకారులతో రైల్వే అధికారులు

ముగిసిన ఫుట్‌బాల్ కోచింగ్ క్యాంప్

లబ్బీపేట స్పోర్ట్స్ : సికింద్రాబాద్‌లో ఈ నెల 29 నుంచి 31 వరకు జరగనున్న సౌత్‌సెంట్రల్ ఇంటర్ డివిజనల్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొనే విజయవాడ డివిజన్ జట్టుకు డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్.ఆర్. గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ డివిజన్ జట్టుకు 15 రోజుల నుంచి రైల్వే స్టేడియంలో కోచింగ్ క్యాంపు నిర్వహించారు. సోమవారం కోచింగ్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే అధికారి గాంధీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ చాంపియన్ షిప్‌లో విజయం సాధించి విజయవాడ డివిజన్‌కు పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సిటీ డైరీ

ర్యాలీ
విషయం: క్రీడాదినోత్సవ ర్యాలీ
సమయం: ఉదయం 6 గంటలకు
వేదిక: ఇందిరాగాంధీ స్టేడియం

వర్క్‌షాప్
విషయం: ఎలక్ట్రానిక్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాప్
సమయం: ఉదయం 9.30 గంటలకు
వేదిక: లయోల ఇంజనీరింగ్ కాలేజి

వర్ధనం
విషయం: తెలుగు భాషా దినోత్సవం సుమతీ శతకం వర్ధనం
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: సంగీత కళాశాల, దుర్గాపురం

విడుదల
విషయం: పౌరహక్కుల సంఘం సదస్సు పోస్టర్ విడుదల
సమయం: ఉదయం10.30 గంటలకు
వేదిక: ప్రెస్‌క్లబ్

సమావేశం
విషయం: బిల్డింగ్ వర్కర్స్ ఆలిండియా ఫెడరేషన్ కౌన్సిల్ మీటింగ్
సమయం: ఉదయం10.30 గంటలకు
వేదిక: ఎంబీ విజ్ఞాన కేంద్రం

అవగాహన
విషయం: ర్యాగింగ్‌పై అవగాహన
సమయం: ఉదయం11.30 గంటలకు
వేదిక: వేదిక ఫంక్షన్ హాల్, బెంజ్‌సర్కిల్

ఉత్సవం
విషయం: భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషాదినోత్సవం
సమయం: సాయంత్రం 5 గంటలకు
వేదిక: తుమ్మలపల్లి కళాక్షేత్రం
సమయం: మధ్యాహ్నం 1 గంటకు
వేదిక: ఢిల్లీ పబ్లిక్ స్కూల్
సమయం: మధ్యాహ్నం2.45గంటలకు
వేదిక: లయోల కాలేజి

వెంకమ్మ పేరంటాలమ్మ ఆదాయం రూ. 5.29లక్షలు


హుండీలు లెక్కిస్తున్న సిబ్బంది, ప్రజలు

గుణదల: వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ. 5.29లక్షలు వచ్చిందని ఆలయ ఇన్‌చార్జ్ ఈవో నూతక్కి సాంబశివరావు తెలిపారు. ఆలయంలో హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో సోమవారం జరిగింది. నగదు రూపంలోనే ఆదాయం వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులతోపాటు రామవరప్పాడు గ్రామప్రజలు కూడా పాల్గొన్నారని ఆలయ ఇన్‌చార్జ్ ఈవో సాంబశివరావు తెలిపారు.

రేమల్లెలో రెజ్లింగ్ పోటీలు


పోటీపడుతున్న విద్యార్థులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రెజ్లింగ్ పోటీలను నిర్వహించారు. ఎస్.జి.ఎఫ్.ఐ అంతర్‌జిల్లా రెజ్లింగ్ క్రీడలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికవుతారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా ఆటలు, సాంస్కృతిక పోటీలు


మాట్లాడుతున్న ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ చైర్‌పర్సన్ జాస్తి

కార్పొరేషన్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలకసంస్థ పాఠశాలలో విద్యార్థులకు ఆటల, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ చైర్‌పర్సన్ జాస్తి సాంబశివరావు తెలిపారు. సోమవారం దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలురకు వాలీబాల్, కబడ్డీ పోటీలు, అథ్లెటిక్స్‌లో 100మీ, 400మీ, లాంగ్ జంప్, షార్ట్ పుట్, యోగాలో పోటీలు జరుగుతాయన్నారు. బాలికలకు త్రోబాల్, టెన్నికాయిట్, కబడ్డీ , అథ్లెటిక్స్‌లో 100మీ, 400మీ, లాంగ్‌జంప్, షార్ట్ పుట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వం, గ్రూపు డాన్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కూడా పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలకసంస్థ స్పోర్ట్స్ ఆఫీసర్ శేఖర్, డిప్యూటీ ఎడ్యుకేషన్‌ఆఫీసర్ కె. దుర్గాప్రసాద్, స్కూలు సూపర్‌వైజర్ హనుమంతరావు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో రైల్వేస్టేషన్‌లను అమ్మేస్తారా?

రైల్వేస్టేషన్: అభివృద్ధి పేరుతో రైల్వేస్టేషన్‌లను ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తారా? దీనిని తీవ్రంగా అడ్డుకుంటాం అని సీఐటీయూ రాష్ట్ర కమిటీ నాయకులు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్‌లు హెచ్చరించారు. రైల్వేల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే నినాదంతో ప్రెస్‌క్లబ్‌లో సోమవారం సదస్సు నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 94 కోట్లకు విజయవాడ రైల్వేస్టేషన్‌ను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని దీనిని అడ్డుకుంటామన్నారు. సదస్సులో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు బి.వెంకటసుబ్బయ్య ,ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, టి.వరప్రసాద్, సుభాని పాల్గొన్నారు.



ఒప్పందం పత్రాలను అందుకుంటున్న వీఆర్ సిద్ధార్థ ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, ఈఈసీఎల్ డీజీఎం శశికాంత్

ఈఈసీఎల్‌తో వీఆర్ సిద్ధార్థ ఒప్పందం

కానూరు (పెనమలూరు రూరల్): సమష్టిగా సాంకేతిక కార్యకలాపాలను నిర్వర్తించుకోవడంలో, విద్యార్థులకు ప్రాజెక్టులు, ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకోవడంలో ప్రభుత్వ అనుబంధ రంగ సంస్థ ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్ (ఈఈసీఎల్) తో కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగం మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు సోమవారం సిద్ధార్థ అకాడమీ ఉపాధ్యక్షుడు మలినేని రాజయ్య సమక్షంలో కళాశాలలో ఈఈసీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శశికాంత్, కళాశాల ప్రిన్సిపాల్ ఏ.వి. రత్న కుమార్‌లు ఒప్పంద పత్రాలను పరస్పరం అందజేసుకున్నారు. అనంతరం శశికాంత్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రూ.600 కోట్లతో ఎల్ఈడీ బల్బులు, ఫ్యాన్‌లు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నుంచి కాంట్రాక్టు పొందామన్నారు. కార్పొరేషన్ పరిధిలో పూర్వం పంపిణీ చేసిన ఎల్ఈడీ బల్బుల స్థానంలో నూతనంగా తమ సంస్థ నుంచి అత్యాధునిక ఎల్ఈడీ బల్బులను అందజేసే ప్రాజెక్టును చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ విభాగాధిపతి డాక్టర్ పి.వి.ఆర్.ఎల్. నరసింహం, కో-ఆర్డినేటర్ సిహెచ్ ఫణి కుమార్ పాల్గొన్నారు.

విప్రో ప్రాంగణ ఎంపికల్లో 11 మంది



ప్రాంగణ ఎంపికలకు హాజరైన విద్యార్థులు

పటమట: పటమట త్రివేణి మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం విప్రో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 11 మంది ఎంపికయ్యారని కళాశాల కన్వీనర్ కొమ్మూరు శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2017 విద్యా సంవత్సరంలో డిగ్రీలో బీఎస్సీ, బీసీఏ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల నుంచి 110 మంది పాల్గొనగా వారిలో 11 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. విప్రో సౌత్ ఇండియా రిక్రూట్‌మెంట్ హెడ్ రబీస్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అర్హత సాధించిన వారికి ఉద్యోగంతో పాటు ఎంటెక్ చదువుకునేందుకు అవకాశం కల్పిస్తూ, అందుకు అయ్యే ఖర్చును సంస్థ భరిస్తుందని తెలిపారు. సమావేశంలో త్రివేణి కళాశాల డెరెక్టర్ సీతారామిరెడ్డి, సాంబిరెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీహర్ష, క్యాంపస్ ఇన్‌చార్జి పుష్పలత పాల్గొన్నారు.

బీ..అలర్ట్

- ప్రకృతి విపత్తులపై ముందస్తు సమాచారం ఇస్తున్న సంస్థ
- ఆధునిక సాంకేతికతతో అడుగులు
- ఆయా ప్రాంతాల్లో ప్రజలకు మెసేజ్ ద్వారా హెచ్చరికలు
- నష్టనివారణే లక్ష్యంగా చర్యలు

(ఆంధ్రజ్యోతి,విజయవాడ)

రామవరప్పాడు ఫ్లై ఓవర్ ప్రాంతంలో మరో పది నిమిషాల్లో పిడుగు పడుతుంది. జాగ్రత్తగా ఉండండి.. విజయవాడకు సమీపంలోని ఇబ్రహీం పట్నంలో మరో 20 నిమిషాల్లో పిడుగు పడుతుంది..బందరులో మరో పదిహేను నిమిషాల్లో .. ఇలా విపత్తుల నిర్వహణ సంస్థ ఆయా ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఫోన్ల ద్వారా సందేశాలు పంపిస్తోంది. విపత్తు సంభవించే ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలకు ప్రకృతి విపత్తుల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు విపత్తుల నిర్వహణ సంస్థ ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉండే సెల్‌ఫోన్లకు ఈ మెస్సేజ్ వెళుతుంది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం, రక్షణ చర్యలు చేపట్టడం, పునరావాసం కల్పించడం వంటి వాటిని విపత్తు నిర్వహణ సంస్థ చేపడుతుంది. గతంలో అయితే ముందస్తు సమాచారం తెలిసేది కాదు కాని, ఇప్పుడు వచ్చిన ఆధునిక సాంకేతికత ఆధారంగా ముందుగానే తుపానులు ఎప్పుడు సంభవిస్తాయి, ఎటు తీరం దాటుతుంది? ప్రభావం ఏ మేరకు ఉంటుంది? సునామీ ఎక్కడ ప్రారంభమవుతుంది, లాంటి విషయాలను ప్రసార మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నారు. ఇప్పుడు పిడుగు పాటును రాకను గమనించి కొన్ని నిమిషాల ముందుగానే హెచ్చరికలు జారీ చేయడంతో విలువైన ప్రాణాలను, ఆస్తులను కాపాడుకోవచ్చు. సోమవారం రాత్రి రామవరప్పాడు, నున్న, ముస్తాబాద రోడ్డు తదితర ప్రాంతాల వారికి రాగల 40 నిమిషాల్లో మీ గ్రామ పరిధిలో పిడుగుపడే అవకాశం ఉంది, సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందండి -- రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ, అని మెసేజ్ రావడంతో ఎవరికి వారు తమవంతుగా జాగ్రత్తలు తీసుకున్నారు. పిడుగుపాటు, తుపాను, సునామీ తదితర విషయాలను అలర్ట్ చేయడానికి ముఖ్యమంత్రి పేషీలో ఒక విభాగం పనిచేస్తుంది. ఇటువంటి సమాచారం ముందుగా అయా మండల తహసీల్దార్లకు వస్తుంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుంది. ప్రకృతి విపత్తులను గురించి తెలుసుకోవడానికి ఆధునిక యంత్ర పరికరాలు పలు రకాలు అందుబాటులో ఉన్నాయి. ఆండ్రాయిడ్ ఫోన్లలో వాతావరణ పరిస్థితులు, తుపానులు, సునామీలు, హీట్ వేవ్‌లు, పిడుగుపాట్లు తెలుసుకునేందుకు యాప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి.


మెరుస్తున్న మేఘాలు



మెసేజ్‌తో అలర్ట్


సెలూన్‌ను ప్రారంభిస్తున్న పూజా హెగ్డే

నగరంలో డీజే ఫేం సందడి

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్



తలకు కటింగ్ చేయించాలి. కానీ అలా కనిపించకూడదు. రంగు వేయాలి. కానీ ఒరిజినాలిటీ ఉండాలి. పాపిడి తీసి పక్కకు దువ్వినా, రింగ్‌లు తిప్పి కర్లింగ్ చేసినా స్టైల్ కనిపించాలి. ఇలాంటి హెయిర్ స్టైల్ డిజైన్లకు దేశంలో పెట్టింది పేరు జావెద్ హబీబ్. రాష్ట్రంలో, తెలంగాణలో 92 సెలూన్లను ప్రారంభించిన ఆయన 93వ సెలూన్ ను విజయవాడ గురునానక్ కాలనీలో ఏర్పాటు చేశారు.డీజే ఫేం నటి పూజా హెగ్డే సోమ వారం దీన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో హబీబ్ జావెద్, సెలూన్ ప్రతినిధులు రాధాకృష్ణ, రవిచంద్ర, కర్ణా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రహదార్ల అభివృద్ధికి రూ.23 కోట్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

నగరం లోపల, వెలుపల నుంచి ట్రాఫిక్‌ను మళ్లించడానికి అభివృద్ధి పరచాల్సిన రహదార్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 23 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం నగరంలో మెట్రో ప్రాజెక్టు లేదు. అయినప్పటికీ లైట్ రైల్ ప్రాజెక్టు వైపు ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోంది. ఈ ప్రాజెక్టు పనుల సందర్భంలో ట్రాఫిక్ డైవర్షన్ చేయాల్సి ఉంటుంది. మొత్తం మూడు ప్రధాన రోడ్లకు నిధులను కేటాయిస్తూ పభుత్వ ప్రత్యేక కార్యదర్శి సుమితా దావ్రా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఎన్‌హెచ్ - 16పై ఎనికేపాడు నుంచి బల్లెంవారి వీధి ఆటోనగర్ మీదుగా ఎనహెచ్ - 65కు కలపటానికి ప్రస్తుత రోడ్డును విస్తరించి అభవృద్ధి చేయటానికి రూ. 12 కోట్లను కేటాయించారు. గొల్లపూడి వై జంక్షన్ నుంచి షాబాద మీదుగా కొత్తూరు తాడేపల్లి వరకు రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయటానికి రూ. 9.75 కోట్లను కేటాయించారు. నున్న పవర్ గ్రిడ్ నుంచి గుణదల వరకు ఉన్న రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరించటంతోపాటు దీనిని ఇన్నర్ రింగ్‌రోడ్డు వరకు అనుసంధానం చేయటానికి రూ. రెండు కోట్లను కేటాయించారు.

క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం

మేయర్ కోనేరు శ్రీధర్

లబ్బీపేట స్పోర్ట్స్ : ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన ఘనత విజయవాడ నగరానికి ఉందని మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. దండమూడి రాజగోపాలచారి ఇండోర్ స్టేడియంలో సోమవారం సౌత్‌జోన్ సెపెక్‌తక్రా ఛాంపియన్ షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఈ ఛాంపియన్ షిప్‌కు విజయవాడ రాజధాని వేదికగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న అనేక మంది నగరం నుంచి వెళ్లినవారే అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటమితో సంబంధం లేకుండా రాణించాలన్నారు. అనంతరం అసోసియేషన్ కార్యదర్శి ఎస్.రమేష్ మాట్లాడుతూ ఈ పోటీల్లో ఏడు రాష్ట్రాల నుంచి 180 మంది క్రీడాకారులు పాల్గొనడం హర్షణీయమన్నారు. జిల్లా అసోసియేషన్‌కు కార్పొరేషన్‌కు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జె.నివాస్ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఛాంపియన్ షిప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఓఎస్‌డి పి.రామకృష్ణ , ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.ఆర్.ప్రేమరాజ్, మహేంద్రసింగ్, సౌత్‌జోన్ కన్వీనర్ డి.బాలమురుగన్, ఏపీ అసోసియేషన్ కార్యదర్శులు సి.ఎండి.రత్నాకర్, శ్రీనివాసులు, డీఎడీవో శ్రీనివాసరావు, కార్పొరేటర్ సుజాత పాల్గొన్నారు.


టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ నివాస్‌లు


పోటీలో తలపడుతున్న క్రీడాకారులు



ప్రారంభోత్సవ మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న రాష్ట్ర క్రీడాకారుల జట్టు



కమిషనర్ నివాస్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు


మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

కళలను ఆదరించాలి

మంత్రి కామినేని శ్రీనివాస్

విజయవాడ కల్చరల్ : పాశ్చాత్య ధోరణిలో యువత శాస్త్రీయ కళలకు దూరమయ్యారని కాని కళలను ఆదరించాలని ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో సోమవారం మల్లాది సోదరుల సంగీత కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, భాష కనుమరుగవుతాయేమోనన్న బాధ నానాటికీ పెరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సంగీత విద్వాంసులు మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ విజయవాడ సంగీత విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సి.వి.రావు పాల్గొన్నారు.

అలరించిన మల్లాది బ్రదర్స్ సంగీత కచేరి

మల్లాది బ్రదర్స్ ఆలపించిన సంకీర్తనలు ప్రేక్షకులను అలరించాయి. తొలుత అసావేరి రాగ వర్ణాన్ని ఆలపించి శ్రోతలను ఆసాంతం సంగీత సంద్రంలో ఓలలాడించారు. తోడి రాగంలో కోటి నాదాల రామాయణ కీర్తన గానం చేశారు. శ్రీరామ్, సాయిగిరిధర్, హనుమంతరావు వాయిద్య సహకారం అందించారు.

రూరల్‌లో కన్పించని మీ కోసం ....

విజయవాడ రూరల్ : మండల స్థాయిలో ప్రతి సోమవారం జరిగే మీ కోసంకు అధికారులు కరువయ్యారు. ప్రజా సమస్యల పరిహారం కోసం ప్రజల నుంచి వచ్చే అర్జీలు మండల పరిషత్ కార్యాలయంలో స్వీకరించాల్సి వుంది. కాగా మండల కార్యాలయంలో ఒక్క ఎంపీడీఓ మాత్రమే అందుబాటులో వున్నారు. పలు శాఖలకు చెందిన వారు ఇన్‌చార్జీలుగా వుండడం, ఇఓఆర్డీ పోస్టు ఖాళీగా వుండడంతో అందుబాటులో అధికారులు లేరు. ఈ విధంగా వుండే సమస్యలు ఎవరికి విన్నవించాలో తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా ప్రతి సోమవారం మీ కోసం కార్యక్రమం జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




జంక్షన్‌లో సంబరాలు జరుపుతున్న బాపులపాడు, పెదపాడు మండల టీడీపీ నాయకులు



పెద్ద అవుటపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నాయకులు



గన్నవరం పార్టీ ఆఫీసులో సంబరాలు

నంద్యాలలో విజయం.. జిల్లాలో సంబరాలు

హనుమాన్‌జంక్షన్: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశంపార్టీ విజయం సాధించింది. దీంతో బాపులపాడు, పెదపాడు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వేరువేరుగా ఆనందోత్సాహాలు వ్యక్తంచేస్తూ జంక్షన్‌సెంటర్లో సంబరాలు నిర్వహించారు.

అభయాంజనేయస్వామి దేవాలయంవద్ద జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చలసాని ఆంజనేయులు, వీరమాచినేని సత్యప్రసాద్, చెన్నుబోయిన శివయ్య, కొల్లి వెంకట్రావు, దయాల రాజేశ్వరరావు, వరిగంజి కిషోర్, కట్టా వాసు, కట్టా శ్రీదేవి, కురిమిన శ్రీనివాసరావు, పెయ్యలనాని తదితరులు పాల్గొన్నారు. పెదపాడు మండల టీడీపీ నాయకుడు వేమూరి శ్రీనివాసరావు నాయకత్వంలో మండల పార్టీశ్రేణులు ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు.

ఇది ప్రజావిజయం: చలసాని

నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం సాధించిన విజయం ప్రజావిజయమని జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షనాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని, తన అహంకారాన్ని వీడి ప్రజల్లోకి రావాలన్నారు.

ఉంగుటూరు మండలంలో..

ఉంగుటూరు: నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంతో ఉంగుటూరు మండలంలో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గుండె రవికుమార్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలే 2019లో కూడా పునరావృతం అవుతాయని చెప్పారు.గన్నవరం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొండేటి కొండలరావు పెద్ద అవుటపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలను వేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుదె ఇందిర, ఎంపీటీసీల సంఘం



నున్నలో సంబరాల్లో పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి సాంబిరెడ్డి



పాతపాడులో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

అధ్యక్షుడు పొట్లూరి గోపిచంద్, టీడీపీ నాయకులు మరీదు శ్రీధర్, కొండేటి వెంకటేశ్వరరావు, జోజి, పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టారు

గన్నవరం: అభివృద్ధికే నంద్యాల ప్రజలు పట్టం కట్టారని ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు పడమట సురేష్ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం విజయోత్సవ సంబరాలు జరిపారు. పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఎన్‌టిఆర్ సర్కిల్ వరకూ వెళ్లి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ విజయం వైసీపీకి చెంప పెట్టు అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ, వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య, మండల పార్టీ కార్యదర్శి గొంది శివ టౌన్ పార్టీ అధ్యక్షులు పాలడుగు నాని, పీవీఎస్సార్ కృష్ణా, కోటగిరి జగన్నాధరావు, ఓలుపల్లి మోహనరంగ, నల్లమోతు రమేష్, చిల్లా జ్ఞానేంద్ర నాయుడు, గడ్డం అంకాలు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాదలో.....

ముస్తాబాద గ్రామ పార్టీ కార్యదర్శి కూరేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు దాసే రాధాబాబు, మేడేపల్లి స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

అల్లాపురంలో..

అల్లాపురంలో గ్రామపార్టీ అధ్యక్షులు డొక్కు సాంబశివ వెంకన్న బాబు ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ అభ్యర్థి విజయంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దెబ్బల వెంకటరత్నం, చొప్పవరపు బాలశౌరి, మరీదు చెంచు బాబు, అవుటపల్లి విమల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిదర్శనం టీడీపీ ప్రభుత్వం

విజయవాడ రూరల్ : అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పోలారెడ్డి సాంబిరెడ్డి అన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా పలుగ్రామాల్లో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నున్నలో కోటకట్ట చెరువు సెంటర్లలో బాణా సంచాకాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాంబిరెడ్డితో పాటు పార్టీ మండల ప్రచార కార్యదర్శి అంగజాల హనుమా, బీసీ సెల్ నాయకులు కొండేటి రాంబాబు, పామార్తి శ్రీనివాసరావు, మాదు రాంప్రసాద్, కిరణ్, ఎంపీటీసీ రాజారావు పాల్గొన్నారు.

పాతపాడులో...

పాతపాడులో నంధ్యాల విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి కమిటీ సభ్యుడు కె.అబ్రహం ఆధ్వర్యంలో కెక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.



ముస్తాబాదలో కేక్ కట్ చేస్తున్న శ్రీకాంత్



అల్లాపురంలో స్వీట్లు పంచుతున్న వెంకన్న బాబు



అంపాపురంలో దేశం శ్రేణులు, చిన్నారుల సంబరాలు

ఆంపాపురంలో...

హనుమాన్‌జంక్షన్ రూరల్: సోమవారం బాపులపాడుమండలం అంపాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నంద్యాల విజయం సాధించడం చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధికి పట్టంకట్టారని అభివర్ణించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కోడే వెంకటప్పయ్య చౌదరి, సూరిరెడ్డి బెనర్జీ, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాపులపాడు పీహెచ్‌సీలో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అగ్నిప్రమాదాలపై అవగాహన ఉండాలి

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై రోగులకు, వైద్యసిబ్బందికి అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. జంక్షన్ అగ్నిమాపక అధికారి బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో అగ్నిమాపకసిబ్బంది పలుప్రదర్శనలు నిర్వహించారు. అనుకోనిరీతిలో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ప్రమాదాల నుంచి బయటపడే మార్గాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు శ్రీనివాస్, అగ్నిమాపక కేంద్రం ఉద్యోగి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెరికీడులో గంగానమ్మకు వెండితీర్ధపాత్ర ఉద్దరిణి అందిస్తున్న మహిళ

అమ్మవారికి వెండి తీర్థపాత్ర బహుకరణ

హనుమాన్‌జంక్షన్ రూరల్: పెరికీడులోని గంగానమ్మ ఆలయానికి నిరుపేద మహిళ కొత్తూరు- తిరుపతమ్మ అమ్మవారికి వెండి తీర్దపాత్ర ఉద్దరిణి విరాళంగా అందించారు. సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు పుట్టి నాగరాజు, కార్యదర్శి నక్కా పవన్‌లు పాత్రలను అందుకున్నారు. 60సంవత్సరాలుగా ఏరోజుకూలీతో ఆ రోజు పూట గడిపే పేదవృద్ధ మహిళ కొత్తూరు తిరుపతమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో విలువకట్టలేని తీర్దపాత్ర ఉద్దరిణి అందించటం హర్షణీయమని మాజీసర్పంచ్ తవ్వామూర్తి అన్నారు. కార్యక్రమంలో పల్లపోతు సోమయ్య, మరీదు శివ, నక్కాబాబు, పుట్టి కోటేశ్వరరావు, జెట్టి ఏడుకొండలు పాల్గొన్నారు.



బాపులపాడు పీహెచ్‌సీలో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఉపాధ్యాయులకు సన్మానం

హనుమాన్‌జంక్షన్ రూరల్: ఉపాధ్యాయవృత్తికే వన్నెతెస్తున్నామని రేమల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వివరించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన ఐదుగురు ఉపాధ్యాయులను పేరెంట్స్‌కమిటీ విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పాఠశాలకు వెళ్ళినా ఆ పాఠశాల కీర్తిని ఇనుమడింప చేయడంతో పాటు విద్యార్థుల ను తీర్చిదిద్దటం పై దృష్టిసారించి బాధ్యతాయుతంగానే వ్యవహరిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్నారని అన్నారు. సన్మానగ్రహీతలు హెచ్ఎమ్ భాస్కర్‌కుమార్, ప్రమీళ, సత్యనారాయణ, స్వర్ణలత, దిలీప్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎమ్ వై. మురళీ, ఉపాధ్యాయులు భాస్కర్‌రావు, కవిత, పి.సీతారామ్, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ఎస్టీయు నిరసన దీక్షను జయప్రదం చేయాలి

గన్నవరం: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఎస్టీయూ ఆధ్వర్యంలో మంగళవారం జరగనున్న కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షను జయప్రదం చేయాలని మండల అధ్యక్ష కార్యదర్శులు నాలాది జోజయ్య, దేవరపల్లి విద్యాసాగర్ ఒక ప్రకటనలో కోరారు. పాలకులు అవలంభిస్తున్న విధానాలతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని చెప్పారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్, కుటుంబ పెన్షన్, పిఎఫ్ సౌకర్యం ఒక్క వేటుతో రద్దు చేశారన్నారు. వీటిని సాధించుకునేందుకు పోరాటాలే శరణ్యమని చెప్పారు.

బలిజ కులస్థుల సహకారంతోనే అత్యధిక మెజార్టీ

కృష్ణాజిల్లా కాపునాడు అధ్యక్షుడు బేతు రామ్మోహన్‌రావు



హనుమాన్‌జంక్షన్: నంద్యాల ఉప ఎన్నికలో బలిజ కులస్థులందరూ టీడీపీకి అనుకూలంగా ఓటుచేయటం వల్లే టీడీపీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో విజయం సాధించారని, కాపునాడు రాష్ట్ర అధికారప్రతినిధి, జిల్లా కాపునాడు అధ్యక్షుడు బేతు రామ్మోహన్‌రావు అన్నారు. సోమవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబ ునాయుడు కాపులను బీసీల్లో చేరుస్తామని చేసిన వాగ్దానం మేరకు కాపుకులస్థులు టీడీపీకి ఆకర్షితులు అవుతున్నారన్నారు. మరో రెండు, మూడునెలల్లోనే కాపుల్ని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చటానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు.

మడిచర్లలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం మడిచర్ల లో నేడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మురళీకృష్ణ సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు గృహ అవసరాల విద్యుత్, వ్యవసాయ విద్యుత్‌కు సంబంధించిన విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలిపారు. సాంకేతిక మరమ్మతుల కోసం విద్యుత్‌సరఫరా నిలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్‌తో పదోన్నతులు కల్పించాలి

గన్నవరం: ఉమ్మడి సర్వీస్ రూల్స్‌తో జూనియర్ లెక్చరర్‌లు, డైట్ లెక్చరర్‌లు, ఉప విద్యాశాఖ అధికారుల పోస్టులకు తక్షణమే పదోన్నతలు కల్పించాలని, స్కూల్ అసిస్టెంట్‌లు పోస్టులకు నెలవారి ప్రమోషన్‌లు చేపట్టాలని యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఉమామహే శ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని కేసరపల్లి, దావాజీగూడెం, గన్నవరం గ్రామాల్లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో సమస్యల పరిశీలన-సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్సీ ఏరియర్స్ చెల్లించటంలో జాప్యం వహిస్తుందని వెంటనే చెల్లించాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరగనున్న మిలియన్ మార్చ్‌లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కె.భగీరధి, పి. ప్రసాదరావు, దాసరి శివ ప్రసాద్, మరీదు వరప్రసాద్, దాసరి నవభారతి తదితరులు పాల్గొన్నారు.

ఐటీ క్విజ్‌లో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న జిమ్మి కురియాకోన్

గన్నవరం: హైదరాబాద్‌లోని ఆల్ సెయింట్స్‌హైస్కూల్‌లో జరిగిన జాతీయ స్థాయి ఐటీ క్విజ్ పోటీలలో స్థానిక వివిఎస్ సెయింట్ జాన్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సర్టిఫికెట్లు సాధించారు. 8వ తరగతి విద్యార్థి సమర్‌దత్తా, 9వ తరగతి విద్యార్థి శ్రీరామ్‌లు పాల్గొని సోలార్ ఎనర్జీ అంశంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేసి పలు పతకాలు గెలుపొందారు. వీరిని ప్రిన్సిపాల్ బ్రదర్ బాలశౌరి, వైస్ ప్రిన్సిపాల్ జేసురాజు, 10తరగతి విభాగాధిపతి బ్రదర్ జిమ్మి కురియాకోన్ అభినందించారు.

వ్యాధుల నిర్ధారణే పశువైద్యంలో కీలకం

కేసరపల్లి(గన్నవరం): పశువులకు, పెంపుడు జంతువులకు సంక్రమించే వ్యాధుల నిర్ధారణే పశువైద్యంలో కీలకమని తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశువైద్యాలయ కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్ జగదీశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లి ఎన్‌టిఆర్ పశువైద్య కళాశాల చికిత్సా విభాగం ఆధ్వర్యంలో పశు వైద్యులకు 3 రోజుల పాటు శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్యులు కాలానికి అనుగుణంగా వైద్య విధానంలో వస్తున్న మార్పులను నిరంతరం అధ్యాయనం చేసుకుని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి వైద్యులకు శిక్షణ ఇచ్చి, వ్యాధి నిర్ధారణపై అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. పశువులు, పెంపుడు జంతువులకు సంక్రమించే జీర్ణకోశ, శ్వాసకోశ, గుండె జబ్బులు, మూత్ర పిండాలు, కాలేయం వ్యాధులపై నిర్ధారణ, మెళకువలు మూడు రోజులపాటు నిపుణులు ఇచ్చే సలహాలు, సూచనలు అవగాహన చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎన్‌టిఆర్ పశువైద్య సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సంయుక్త సంచాలకులు డాక్టర్ సూర్యకుమార్ ప్రొఫెసర్‌లు వైకుంఠరావు, మక్కెన శ్రీను పాల్గొన్నారు.

కౌలు రైతుకు రుణం అందేనా?



హనుమాన్‌జంక్షన్ రూరల్: ఈ ఏడాది కౌలురైతుకు రుణాలు అందటం ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం మాత్రం కౌలురైతులను ఆదుకుంటామని, వారికి సత్వరమే రుణాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటనలు గుప్పిస్తున్నా ఆ ప్రకటనలు ఆచరణకు నోచుకోవడం లేదు. వ్యవసాయశాఖ అధికారులు బ్యాంకులద్వారా కౌలురైతులకు రుణాలు అందుతున్నాయని చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం కౌలురైతులు రుణాలుపొందిన దాఖలాలు కనిపించటం లేదు.

బాపులపాడుమండలంలో 9వేలమందికి పైగా కౌలురైతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అందులో 1671మందికి వ్యవసాయశాఖ, సుమారు 1200మందికి పైగా రెవెన్యూశాఖ కౌలురైతు గుర్తింపుకార్డులను, పత్రాలను అందించారు. వీరికి రుణాలు అందించేందుకు బ్యాంకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. కౌలురైతులు గ్యారెంటీ పెడితేనే రుణాలు అందిస్తామని, బ్యాంకు అధికారులు చెబుతుండగా, ప్రభుత్వం ఎలాంటి గ్యారెంటీ లేకుండా కౌలురైతులకు రుణాలు అందిస్తామని చెప్పడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు, కౌలురైతులకు రుణాలు అందించేవిధంగా చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

భూమి ఉంటేనే రుణం అంటున్న బ్యాంకులు

పి.నాగేశ్వరరావు, కౌలురైతు



భూమిఉంటేనే రుణం అంటున్నారు. బ్యాంకు డిపాజిట్ చూపి సెక్యూరిటీ ఇస్తేనే కౌలు రైతులకు రుణాలు అందిస్తామని, బ్యాంకుఅధికారులు చెప్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు మీకు రుణాలు అందిస్తాం బ్యాంకుకు వెళ్ళండి అంటూ తిప్పుతున్నారు

భూయజమానులు రుణాలు పొందారు: వ్యవసాయాధికారి డి.శ్రీనివాస్

కౌలుకుఇచ్చిన భూముల్లో ఆ భూయజమాని సాగు రుణం పొందారు. దీంతో కౌలురైతులకు బ్యాంకు అధికారులు రుణాలు ఇచ్చేందుకు విముఖత చూపుతున్నారు. ఐదుగురు గ్రూపుగా ఏర్పడి, డ్వాక్రాగ్రూపుల్లా బ్యాంకుఖాతాతెరిచి పొదుపుచేపడితే మూడునెలల అనంతరం ఆగ్రూపుకు లక్షరూపాయల వరకు రుణాలు పొందే అవకాశం ఉంది. దీనిపై బ్యాంకు అధికారులతో చర్చించాం. స్థానికంగా బ్యాంకు ఆఫ్ ఇండియా, కానుమోలు సిండికేట్ బ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకు రుణాలు అందిస్తున్నా స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆంధ్రాబ్యాంకు అధికారులు వెనుకంజ వేస్తున్నాయి.


జంక్షన్‌లోని వినాయకచవితి పందిట్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు


పూజలు చేస్తున్న భక్తులు


చిన్నారులను అభినందిస్తున్న కుమారస్వామి

పందిళ్లలో చవితి పూజలు

హనుమాన్‌జంక్షన్: వినాయకచవితిని పురస్కరించుకుని హనుమాన్ జంక్షన్‌లోని పలుప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటుచేసిన చవితిపందిళ్లలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరిస్తున్నాయి.

బస్టాండు సమీపంలోని లక్ష్మిభాస్కర్ అపార్ట్‌మెంట్‌లో నాలుగురోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 4వ రోజు సోమవారం భక్తిగీతాలతో రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి.బి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల కచేరి ఆద్యంతం ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన గాయకుడు చంద్రశేఖర్, తుమ్మల రాజేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గణపతికి ప్రత్యేక పూజలు

గన్నవరం: మండలంలో పలు గ్రామాల్లో సోమవారం గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక హిందూ ధార్మిక మండలి ప్రాంగణంలో గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన పందిరిలో చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేశారు. కూచిపూడి, భరతనాట్యాలు చేసి అలరించారు. బిజేపి జిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఆచారాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండవ వెంకట ప్రభాకరరావు, తుమ్మల మురళీకృష్ణ, నెక్కలపూడి ఈశ్వరరావు, పాలడుగు నాని, జాస్తి శ్రీధర్, చిలకపాటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

పెరికీడులో భారీగా నిమజ్జనోత్సవాలు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలోని వరసిద్ధివినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం గణపయ్యప్రతిమను నిమజ్జనం చేసేందుకు గ్రామంలో భారీ ఊరేగింపును నిర్వహించారు. యువత ఉత్సాహంతో కర్రసాము చేశారు. డప్పులు, వాయిద్యాలతో స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించారు. నక్కాపవన్, పుట్టికోటేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

చాగంటిపాడులో...

ఉంగుటూరు: మండలంలో వినాయక నిమజ్జనం కార్యక్రమాలు పలు గ్రామాలలో కోలాహలంగా సాగాయి. సోమవారం చాగంటిపాడు, తేలప్రోలు, వెన్నూతల, ఆత్కూరు, వెంకట్రామపురం తదితర గ్రామాల్లో స్వామివారి విగ్రహాన్ని సమీప కాలువాల్లో నిమజ్జనం చేశారు. ఉత్సవకమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రహదార్లకు అభివృద్ధి ప్రణాళికలు

విజయవాడ రూరల్ : గ్రామాల్లో అంతర్గత రహదార్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్టు విజయవాడ రూరల్ ఎంపీడీవో కొడాలి అనురాధ తెలిపారు. మండలాన్ని ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దామన్నారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఉపాధి, మండల పరిషత్, గ్రామ పంచాయతీ నిధులతో రూ.50 లక్షలతో రహదార్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. సంపూర్ణంగా వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగ మండలంగా గుర్తించినట్లు చెప్పారు. గొల్లపూడి, నున్న, పాతపాడు, తదితర గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే తగిన స్థలాలను గుర్తించి వాటిని అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మండల రుణలక్ష్యాన్ని పూర్తి చేయనున్నట్లు ఆమె వివరించారు.

యువత భాగస్వామ్యంతోనే అభివృద్ధి


వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న సందీప్ చౌదరి

కేసరపల్లి(గన్నవరం):సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం అయితేనే అభివృద్ధి సాధ్యమని లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు చెరుకూరి షీలా అన్నారు. గన్నవరం పట్టణానికి చెందిన చల్లగుళ్ల సందీప్ చౌదరి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మదర్ థెరెసా అమ్మ వృద్ధాశ్రమానికి చెందిన 80మందికి సోమవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా షీలా మాట్లాడుతూ పదిమందికి లబ్ధి చేకూరేలా సేవలు చేయటం అభినందనీయమన్నారు. యువత సన్మార్గంలో నడుస్తూ సమాజాన్ని ముందుకు తీసుకువెళ్ళాల్సి అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రోషిత్, యశ్వంత్, శ్రీరామ్, ఈసుబ్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

యనమలకుదురు (పెనమలూరు): దశాబ్దాల నుంచి అద్దె నివాసాల్లో ఉంటున్నామని ఇళ్ల స్థలాలు కేటాయించాలని యనమలకుదురుకు చెందిన పేదలు సోమవారం కలెక్టర్ లక్ష్మీకాంతంను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయన తహసీల్దార్ మురళీకృష్ణతో మాట్లాడి సంబంధిత అర్జీని పంపుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ కూలి పనులు చేసుకుని జీవిస్తున్న పేదలు జన్మ భూమి గ్రామ సభల్లో అనేకమార్లు అర్జీలు సమర్పించారన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు లేవని.

ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కొంత ఇబ్బందికరమని తెలిపారు. మరోసారి పరిశీలించి నివేదిక సమర్పించాలని తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.



వృద్ధులతో అక్షర పాఠశాల విద్యార్థులు

వృద్ధాశ్రమానికి నిత్యావసర సరకులు

కానూరు (పెనమలూరు రూరల్): మదర్ థెరెసా జయంతి ఉత్సవాల సందర్భంగా కానూరు అక్షర పాఠశాల ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. విద్యార్థులు వృద్ధుల సంక్షేమ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులతో కలసి సందడి చేశారు. ప్రిన్సిపాల్ కాకర్ల శారదా అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు

విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

కంకిపాడు: యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ట్రస్టు ప్రతినిధులు చెప్పారు. కంకిపాడుకు చెందిన ఓ విద్యార్థి చదువుకు అవసరమైన రూ.20 వేలను సోమవారం వారు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులు సులేమాన్, మోహనరావు, ఎస్.కె.సర్దార్, కనగల దుర్గప్రసాద్‌లు మాట్లాడుతూ ట్రస్టు చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.



రోగులతో మాట్లాడుతున్న ఆసుపత్రి కమిటీ చైర్మన్ కిషోర్‌బాబు

మెరుగైన వైద్య సేవలందించండి

కంకిపాడు: ప్రభుత్వాసుపత్రికి వచ్చే పేద, మధ్య తరగతి రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి అధికంగా పేద ప్రజలు వస్తుంటారన్నారు. వారికి సరైన సేవలు సకాలంలో అందించాలని సూచించారు. ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మండల ఆరోగ్య శాఖ అధికారి చిత్ర, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



ఉయ్యూరు: పట్టణాన్ని పచ్చని చెట్లతో తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు అన్నారు. 11వ వార్డులో సోమవారం స్థానికు లతో కలసి మొక్కలు నాటారు. ఇంటి ఆవరణ, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.



పోరంకిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



కంకిపాడులో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ సంబరాలు చేసుకుంటున్న నాయకులు

ఆనంద్యాల టీడీపీ

- 'భూమా' విజయంతో నాయకులు, కార్యకర్తల సంబరాలు
- టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి హర్షం

పెనమలూరు: ప్రతిపక్ష నేత జగన్ రాక్షస రాజకీయానికి నంద్యాల ప్రజలు ఇచ్చి న తీర్పు చెంపపెట్టు అని టీడీపీ రాష్ట్ర నాయకుడు వెలగపూడి శంకరబాబు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించడంతో పోరంకి సెంటర్‌లో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేత హోదాలో ఉండి ముఖ్యమంత్రిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడి తన నిజ స్వరూపాన్ని చాటుకున్నారన్నారు. ఇలాంటి రాక్షస జాతి వారిని ఉపేక్షించరని ప్రజలు ఇచ్చిన తీర్పే నిదర్శనమన్నారు. కాకినాడ ఎన్నికల్లోనూ టీడీపీ విజయం సాధిస్తుందన్నారు. టీడీపీ నాయకులు బొగ్గవరపు శ్రీనివాసరావు, తోటకూర సుబ్బారావు, కోయా ఆనందప్రసాద్, షేక్ బుజ్జి, వి.స్వరూపరాణి, మరుపూడి ధనకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కానూరులో సంబరాలు

కానూరు (పెనమలూరు రూరల్): నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడంపై టీడీపీ నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. అశోక్ నగర్‌లో కనకదుర్గ పాలక మండలి సభ్యుడు వెలగపూడి శంకర బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బందరు రోడ్డుపై ప్రయాణించే వారికి స్వీట్లు పంపిణీ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి షేక్ బుజ్జి, నాయ కులు సిహెచ్.వి.ప్రసాద్, కణజం వెంకటేశ్వరరావు, షేక్ షకీలా పాల్గొన్నారు.

వైసీపీ జెండా ఎత్తివేయడం ఖాయం

కంకిపాడు: నంద్యాలలో టీడీపీ విజయం సాధించటంతో డ్రామా పార్టీ వైసీపీ జెండా ఎత్తివేయటం ఖాయమని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో భారీ విజయం సాధించటంతో కంకిపాడులో భారీ ప్రదర్శన నిర్వహించారు. టపాసులు కాల్చి పండుగ చేసుకున్నారు. పార్టీ కార్యాలయంలో కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలే టీడీపీని గెలిపించాయన్నారు. వైస్ ఎంపీపీ కొండవీటి శ్రీనివాసరావు, నాయకులు మద్దాలి సాయిబాబు, అన్నే ధన రామకోటేశ్వరరావు, కొణతం సుబ్రహ్మణ్యం, కంచర్ల వీరాంజనేయులు, కొండవీటి శివయ్య, దొప్పలపూడి నాగేశ్వరరావు, అచ్చిబాబు పాల్గొన్నారు. **గొల్లగూడెంలో....** పార్టీ అధ్యక్షుడు బండి కృష్ణబాబు, ఎంపీటీసీ సభ్యుడు బండి సోమేశ్వరరావు, డి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **దావులూరులో...** జల్లె కోటేశ్వరరావు, వీరాబత్తిన రాజ్‌కుమార్ పాల్గొన్నారు. **మద్దూరులో...** టీడీపీ గ్రామ అధ్యక్షుడు మన్నే వాసు ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యనమదల వెంకటేశ్వరరావు, సర్పంచ్ వల్లె నరసింహారావు, మధు, పండు, నాని తదితరులు పాల్గొన్నారు. **తెన్నేరులో...** పార్టీ గ్రామ అధ్యక్షుడు యార్లగడ్డ రాజా, కవిలికట్ల లోకాస్, చిలకలపూడి సత్యనారాయణ, గద్దె నాగేశ్వరరావు, ఉద్దండి కుటుంబరావు పా ల్గొన్నారు. **గోసాల సెంటర్‌లో...** సర్పంచ్ షేక్ మాబు సుభాని, పుట్టగుంట రవి, షకార్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో నాయకులు పాల్గొన్నారు.

జగన్‌కు తగిన శాస్తి జరిగింది: గొట్టిపాటి

పెనమలూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమితో జగన్‌కు తగిన శాస్తి జరిగిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ అన్నారు.

స్థానిక విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి భారీ మెజారిటీ రావడం ఊహించిందేనన్నారు. జగన్ మాట్లాడిన తీరు సిగ్గు చేటన్నారు. నంద్యాల ఓటర్లు ఆయనకు తగిన గుణపాఠం చెప్పారన్నారు.

విజయోత్సవ ర్యాలీ

ఉయ్యూరు: నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంతో పట్టణంలో పార్టీ శ్రేణులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. పార్టీ కార్యాలయం నుంచి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వల్లభనేని సత్యనారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు గోరా, మండల అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు, కౌన్సిలర్ ఖుద్దూస్, పార్టీ నాయకులు రఫీ, ఉద్దీన్, కాకాని శ్రీనివాసరావు పాల్గొన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిలర్లు, ఉద్యోగులకు స్వీట్లు పంచారు. పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



టపాసులు కాల్చుతున్న ఎంపీపీ దేవినేని రాజా తదితరులు



అశోక్ నగర్‌లో మిఠాయిలు పంచుతున్న శంకరబాబు, టీడీపీ నాయకులు



ఉయ్యూరులో ఏఎంసీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ



నగర పంచాయతీ కార్యాలయంలో స్వీట్లు పంచుతున్న చైర్మన్ పూర్ణచంద్రరావు



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 31, వంకాయలు 28/22, బెండకాయలు 12, మిర్చి 20, కాకరకాయలు 12, బీరకాయలు 14, క్యాబేజి 17, క్యారెట్ 45, దొండకాయలు 18, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 20, గోరుచిక్కుడు 20, దోసకాయలు 12, సొరకాయ 10/12, పొట్లకాయ 12/10, అరటికాయ 8/7, చిక్కుడు 42/27, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 25, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 21, బీన్స్ 53, క్యాప్సికమ్ 43, చిలగడ దుంప 22, కొత్తిమీర కట్ట 14/10, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 22, నిమ్మకాయలు డజను 16/14 (నిన్నటివి)

మార్కెట్ పీఠం ఎవరికో..!

• రేపటితో ముగియనున్న యార్డు కమిటీ పదవీకాలం • అసంతృప్తిగా ఓసీ సామాజిక వర్గాలు • ఆశావహుల్లో ఉత్కంఠ



కంకిపాడు: పెనమలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవీ కాలం ఈ నెలాఖరు నాటికి పూర్తి కానుంది. దీంతో ఆశావహుల్లో ఉత్సాహం, ఉత్కంఠ మొదలైంది. అయితే ఏ సామాజిక వర్గానికి కేటాయిస్తారన్న దానిపై ఆసక్తి నెలకొంది. కంకిపాడు మండలంలో రెండు సామాజిక వర్గాలను పక్కన పెడుతున్నారన్న భావనలో ఆ నాయకులు ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌పై అసంతృప్తితో ఉన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో అటు పెనమలూరు, ఇటు ఉయ్యూరు మండలాల్లో అన్ని సామాజిక వర్గాలను సమానంగా చూస్తున్న ఎమ్మెల్యే కంకిపాడు మండలంలో మాత్రం ఈ రెండు సామాజిక వర్గాలను పక్కన పెట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ సారైనా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని తమకు కేటాయించాలని ఒక సామాజిక వర్గానికి చెందిన కొంతమంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. మండలంలో మరో సా మాజిక వర్గానికి చెందిన నాయకులు ఒకరిద్దరుకు మించి లేకపోవడంతో ఎవర్ని ప్రతిపాదించాలన్న దానిపై వారిలో స్పష్టత లేదు. కాగా ఈసారి చైర్మన్ పదవిని తమకే కేటాయించాలని అవతర సామాజిక వర్గం నాయకులు ఎమ్మెల్యే వద్ద పట్టుబట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పెనమలూరుకే ఎమ్మెల్యే మొగ్గు

ఈసారి చైర్మన్ పదవిని పెనమలూరు మండలానికి కేటాయించేందుకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. తోటకూర సుబ్బారావు, మారుపూడి ధనకోటేశ్వరరావు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. కంకిపాడు మండలం నుంచి ఓసీ సామాజిక వర్గానికి చెందిన కంచర్ల వీరాంజనేయులు, అన్నే ధనరామకోటేశ్వరరావు, పులి శ్రీనివాసరావు, ఎస్సీల నుంచి సుదిమళ్ల రవీంద్ర పేర్లు వినిపిస్తున్నాయి. అయితే ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఏ సామాజిక వర్గానికి ప్రాధాన్యమిస్తారో వేచి చూడాల్సి ఉంది.

కొనసాగించేనా..! కొత్త వారిని నియమించేనా...?

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర తరువాత గాని మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులను నియమించలేదు. మొదట ఏడాది కాలపరిమితితో నియమించిన ఈ పదవిని రెండు సార్లు పొడిగించారు. 2015లో ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టు 30వ తేదీతో ముగియనుంది. వీరి పదవీ కాలాన్ని పొడగిస్తారా ? లేక కొత్త వారికి కేటాయిస్తారా ? అన్నది వేచి చూడాల్సి ఉంది.

చైర్మన్ పదవిపై పోటీ

మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కోసం అటు పెనమలూరు, ఇటు కంకిపాడు మండలాల నాయకులు పోటీ పడుతున్నారు. 2015లో చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించారు. ఈసారి ఈ పదవిని ఎస్సీలకు కేటాయిస్తారా? లేక ఓసీలకు కేటాయిస్తారా? అన్నది ఆసక్తిగా మారింది.



పూజలు చేస్తున్న తుమ్మలపల్లి హరికృష్ణ, నేరెళ్ల శోభన్‌బాబు

వినాయకుడికి విశేష పూజలు

కంకిపాడు: వినాయక చవితి వేడుకలను భక్తులు కుల, మతాలకతీతంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి హరికృష్ణ, టీడీపీ నాయకుడు నేరెళ్ల శోభన్‌బాబు అన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని సోమవారం వారు దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు కొండా నాగేశ్వరరావు, చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు ఏనుగ జగయప్రకాష్, దాసరి అజయ్‌కుమార్, ముప్పా గోపాలకృష్ణ, యలిశెట్టి సుబ్బారావు, ముప్పా వెంకటేష్, మ్యారి, సుధీర్, మల్లి తదితరులు పాల్గొన్నారు.



కాటూరు రోడ్డుపై అడ్డంగా పార్క్ చేసిన వాహనాలు

రోడ్డుపై అడ్డగోలు పార్కింగ్

ఉయ్యూరు: ప్రధాన సెంటర్ సమీపంలోని కాటూరులో రోడ్డు లో ఇరువైపులా అడ్డదిడ్డంగా నిలుపుతున్న వాహనాలవల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. కాటూరు, తేలప్రోలు, గుడివాడ వైపు వెళ్లే వాహనాలతోపాటు అదే రోడ్డులోని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే వారితో అనునిత్యం రద్దీగా ఉంటుంది. ఈ రహదారిపై ఎస్‌బీఐ ఎదుట ఇరువైపులా ద్విచక్రవాహనాలతో పాటు, కార్లు ఇతర వాహనాలు ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రహదారిపై వెళ్లేందుకు అసౌకర్యమే కాకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నా పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

త్వరలో సిబ్బందిని నియమిస్తాం: సబ్ కలెక్టర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పెనమలూరు: పంచాయతీలు, రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత తీరుస్తామని సబ్ కలెక్టర్ ఎస్.హరీష్ తెలిపారు. మండలంలోని పంచాయతీల్లో కార్యదర్శులు, రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరతపై 'కార్యదర్శులు కరవు.. పాలన బరువు' శీర్షికన సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం స్పందించారు. సంబంధిత జిల్లా అధికారులతో చర్చలు జరిపి ఆదేశాలు జారీ చేశారు. సబ్‌కలెక్టర్ హరీష్ తహసీల్దార్ వి.మురళీకృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పది గ్రామాల్లో 22 మంది వీఆర్వోలకు గాను ఏడుగురు లేరని, ఇద్దరు ఆర్‌ఐలకు ఒకరు డిప్యూటేషన్‌పై వచ్చారని, మరొకరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్నారని, సీనియర్ అసిస్టెంట్ లేరని వివరించారు. త్వరలో భర్తీ చేస్తామని సబ్‌కలెక్టర్ తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీవో రామచంద్రరావు నుంచి వివరాలు తెలుసుకున్న డీపీవో ఆనందరావు కార్యదర్శుల నియామకం చేపడతామన్నారు.

సాత్వికశ్రీకి 'నాట్య మయూరి'



ఈడుపుగల్లు (కంకిపాడు): రెండు రోజుల క్రితం విజయవాడలో జరిగిన అన్నమయ్య పద నృత్య యజ్ఞంలో నలంద విద్యానికేతన్ విద్యార్థిని ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ పద్మలత చెప్పారు. స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈ నెల 26న కంకిపాడుకు చెందిన మువ్వ గోపాల కల్చర్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వ హించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని సాత్వికశ్రీ ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. అందులో భాగంగా విద్యార్థినికి నాట్య మయూరి అవార్డు అందించినట్లు చెప్పారు.



వర్షాలకు ఏపుగా పెరుగుతున్న కంద పంట

వర్షంతో వాణిజ్య పంటలకు మేలు

ఉయ్యూరు: కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాణిజ్య పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. వరి పైరుకే కాకుండా కంద, చెరకు, కూరగాయల పైర్లు ఏపుగా పెరగడంతో రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. మండలంలో వంద ఎకరాలకు పైగా కంద, ఇతర కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. కాల్వల్లో నీరు సక్రమంగా అందని నేపథ్యంలో అడపదడపా వర్షం కురువడంతో ఆ పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. పచ్చగా పెరుగుతూ మంచి దిగుబడి వస్తుందని రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

కొత్త కాల్వలో అడుగంటిన నీరు



ఉయ్యూరు: చినఓగిరాల పరిధిలో కొత్త కాల్వ ద్వారా పొలాలకు నీరందక రైతులు ఆందోళన చెందుతున్నారు. కంకిపాడు మండలం నుంచి తోట్లవల్లూరు మండలం వరకు వందలాది ఎకరాలకు నీరందించే ఈ కాల్వకు కొంత కాలం నుంచి నీరు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కిందికి నీరు రాకుండా ఎగువ ప్రాంతంలో రైతులు అడ్డుకట్టలు వేయడానికి తోడు కాల్వలో పేరుకుపోయిన చెత్త, తూడు, డెక్క వల్ల వచ్చే కొద్ది నీటికి కూడా అడ్డుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో దగ్గరలోని పొలాల్లో ఉన్న బోర్లు ద్వారా పైరుకు నీరు పెట్టుకుంటూ రైతులు నానా అవస్థలు పడుతున్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ నరసింహాశర్మ

ప్రిఫరెన్స్ కోడ్ తెచ్చుకోవాలి

లబ్బీపేట: సిద్ధార్థ మహిళా కళాశాలలో సోమవారం ఫ్యాక్టరీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. నాగార్జున యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వి.నరసింహాశర్మ హాజరయ్యారు. 'ఇంపార్టెన్స్ ఆఫ్ నాక్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ది రిజర్వ్‌డ్ నాక్ ఫార్మెట్' అంశంపై నూతనంగా రూపొందించిన విధానాలపై ప్రసంగించారు. నాక్ కొత్త ఆన్‌లైన్ ఫార్మెట్ విధానాన్ని జూలై 2017 నుంచి అమలు పరిచారని, ముందుగా ఏఐఎస్‌హెచ్‌ఐలో ప్రిఫరెన్స్ కోడ్‌లను తప్పనిసరిగా తెచ్చుకోవాలని సూచించారు. ఈ ఏడాదిలోనే ఐక్యూఏకు అప్లై చేసుకోవచ్చని అది కూడా మే, జూన్, నవంబరు, డిసెంబరు నెలల్లో రెండుసార్లు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. ఐక్యూఏసీ కన్వీనర్ ఎం.సరళాదేవి, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మంగళవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న మంగళవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్ (Click.. Post)

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

వక్రతుండ మహాకాయ..

చిట్టినగర్ /వన్‌టౌన్ : వినాయక చవితి ఉత్సవాల్లో నాలుగో రోజు సోమవారం కొత్తపేట, చిట్టినగర్, వించిపేట పరిసర ప్రాంతాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కేఎల్‌రావునగర్‌లో సోమవారం విఘ్నేశ్వర ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన పందిరిలో కార్పొరేటర్ నాగోతి నాగమణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

టైలర్‌పేట జయరామ్ వీధిలో..

మహాగణపతి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యాన టైలర్‌పేట జయరామ్ వీధిలో జరుగుతున్న వేడుకల్లో గణనాథుడికి నిర్వాహకులు చింతలపూడి పవన్‌కుమార్, ఎం.సురేష్, దినేష్, రాజశేఖర్, నాగిరెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోలాహలంగా ఊరేగింపులు

వినాయక నిమజ్జన ఊరేగింపులు సోమవారం కోలాహలంగా జరిగాయి. ఈశ్వర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యాన వీరాంజనేయ మార్కెట్‌లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం యువకులు గులాములు చల్లుకుంటూ కోలాటం, డప్పు విన్యాసాల మధ్య నిమజ్జన ఊరేగింపు జరిగింది. కార్యక్రమంలో నిర్వాహకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్ష గణపతిగా

పూజారి వారి వీధిలోని బాలగణపతి స్వామి ఆలయంలో జరుగుతున్న చవితి నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు సోమవారం భక్తులకు అక్ష గణపతిగా దర్శనమిచ్చారు. సాయంత్రం బాలగణపతి మందిర సమాజం ఆధ్వర్యంలో గణనాథుని చిన్న గొడుగులు అలంకరణ పోటీలు జరిగాయి. మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ ఆకృతుల్లో గొడుగులు తయారు చేసి పోటీల్లో ప్రదర్శించారు. రెండు అడుగుల్లో పుష్పాలు, వివిధ రంగుల పేపర్లు, చెంకీలు, పూసలు, స్ట్రాస్, తగరపు కాగితాలతో గొడుగులను తయారు చేశారు. గెలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అనంతరం ప్రార్థనా సంఘం ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం జరిగింది. రాత్రి స్వామివారికి సహస్ర నామార్చన, విశేష పంచహారతులు, దర్బారు సేవ చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రంధి శ్రీనివాసరావు, ఎం.లక్ష్మివెంకట కృష్ణారావు, ఎం.వేణుగోపాలు, బాలగణపతి మందిర మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కేఎల్‌రావునగర్‌లో వినాయకుడికి ప్రత్యేక పూజలు



అక్షగణపతి

బాధిత కుటుంబానికి చేయూత



బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందజేస్తున్న ఎంపీ కేశినేని నాని, మేయర్ కోనేరు శ్రీధర్ తదితరులు

చిట్టినగర్ : ఆంజనేయవాగులో ఇటీవల దంపతులు మృతి చెందారు. వారి కుటుంబీకులకు ఎంపీ కేశినేని నాని సోమవారం ఆయన కార్యాలయంలో బాధిత కుటుంబానికి రూ.5లక్షల చంద్రన్న బీమా చెక్కును అందజేశారు. అదే ప్రాంతంలో అనారోగ్యానికి గురై మృతి చెందిన వరికుప్పల కృష్ణ కుటుంబానికి రూ.50వేలు అందజేశారు. కార్యక్రమంలో మేయర్ కోనేరు శ్రీధర్, కార్పొరేటర్ కొరికాని అనురాధ, మాజీ మహిళా అధ్యక్షురాలు బొంత సీత, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చెన్నుపాటి ఉషారాణి, నగర ఉపాధ్యాక్షులు ఆర్.మాధవ తదితరులు పాల్గొన్నారు.

కుంగిన తారు రోడ్డు



కుంగిన క్రాంబ్వే రోడ్డు

కబేళా : ప్రియదర్శిని కాలనీ ఎదురుగా ఉన్న క్రాంబ్వే రోడ్డు కుంగింది. మూడు నెలల క్రితం అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనుల కోసం రోడ్డు పొడవునా గోతులు తవ్వి పనులు చేసిన తర్వాత పూడ్చారు. వాటిని సరిగా పూడ్చకపోవడంతో, వాహనాల తాకిడికి తారు రోడ్డు కుంగింది. దీన్ని పూడ్చి ఇరవై రోజుల తర్వాత రోడ్డు బీటలిచ్చి కుంగింది. దీన్ని చూస్తే నాణ్యతా ప్రమాణాలు ఎలా ఉన్నాయో అర్థమవుతుంది. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

చిట్టినగర్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు పాతబస్తీలోని పలు ప్రవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సోమవారం తట్టు-రుబెల్లా టీకాలను వేశారు. కొత్తపేట తేలప్రోలు రాజా హైస్కూల్లో, బంగారయ్య కొట్టు సెంటర్ సెయింట్ థామస్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ కొరికాని అనురాధ, తేలప్రోలు రాజా హైస్కూల్ ప్రిన్సిపాల్ గంగాధర్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొలగిన మంచినీటి ఇక్కట్లు

చిట్టినగర్ : ఎట్టకేలకు టైలర్‌పేట వాసుల మంచినీటి కష్టాలు తొలగిపోయాయి. నాలుగు రోజుల క్రితం రామాలయం రోడ్డులో సైడ్ డ్రెయిన్లలో పూడికతీత పనులు చేపడుతుండగా కాల్వలోని ప్రధాన వాటర్‌లైన్ దెబ్బతింది. దీంతో శ్రీనివాసరావు వీధి, పెనుమాక దేవదాస్ వీధి, తిరుమలరావు వీధిలో నీటి సరఫరా నిలిచిపోయింది. ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడ్డారు. నాలుగు రోజులుగా నగరపాలకసంస్థ ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తోంది. రెండు రోజుల క్రితం పైపులైన్ దెబ్బతిన్న చోట వీఎంసీ సిబ్బంది గొయ్యి తవ్వి మరమ్మతులు చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఆ పైపు డ్రెయిన్ మధ్యలో భూమిలోపల ఉండటంతో సాధ్యపడలేదు. సోమవారం నగరపాలక సంస్థ సిబ్బంది నూతన పైపును వేశారు. దీంతో నీటి సమస్య పరిష్కారమైంది.



రామాలయం రోడ్డులో పైప్‌లైన్ ఏర్పాటు

తెలుగును పరిరక్షించుకోవాలి..

చిట్టినగర్ : తెలుగును పరిరక్షించుకోవాలని విద్యాంజలి ఇంగ్లీషు మీడియం స్కూల్ డైరెక్టర్ కోనాల వంశీకృష్ణరెడ్డి అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని సోమవారం నైజాంగేటు సమీపంలోని స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలన్నారు. కేబీఎన్ కళాశాల తెలుగు అధ్యాపకుడు జి.చలపతిరావు, విద్యాంజలి స్కూల్ వాసుదేవరావు, సుందరమ్మ నగరపాలక సంస్థ పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు కె.రాజేశ్వరి, గాంధీజీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు నాగభూషణం, తేలప్రోలు రాజా హై స్కూల్ ఉపాధ్యాయులు ప్రసాద్, అన్నపూర్ణదేవి నగరపాలక సంస్థ పాఠశాల ఉపాధ్యాయురాలు సునీత, 15మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సత్కారం పొందిన ఉపాధ్యాయులు



కె.బి.ఎన్ తెలుగు అధ్యాపకుడు చలపతిరావుకు సత్కారం

కోదండ రామాలయంలోశ్రీమద్భగవద్గీత పోటీలు

సత్యనారాయణపురం : ముత్యాలంపాడులోని కోదండ రామాలయంలో త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి షష్టబ్ధి , వికాసతరంగిణి రజతోత్సవంలో భాగంగా సోమవారం వికాసతరంగిణి ప్రజ్ఞ ఆధ్వర్యాన అర్బన్ శ్రీమద్భగవద్గీత పోటీలు జరిగాయి. వీటిని నాలుగు విభాగాలుగా నిర్వహించారు. ఎల్‌కేజీ నుంచి నుంచి ఒకటో తరగతి వరకూ మొదటి విభాగంగా, రెండు నుంచి నాలుగు వరకూ రెండో విభాగం, ఐదు నుంచి ఏడు వరకూ మూడో విభాగం, ఎనిమిది నుంచి పది వరకూ నాలుగో విభాగంగా పోటీలు జరిగాయి. నగరంలో స్కూల్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.


జలీల్‌ఖాన్‌కు మిఠాయి తినిపిస్తున్న చంద్రబాబు

సీఎం చంద్రబాబుకు సత్కారం

వన్‌టౌన్ : నంద్యాల ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ అభ్యర్థిని గెలిపించిన సందర్భంగా వెలగపూడిలోని సచి వాలయంలో మర్యాద పూర్వకంగా పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ సోమవారం కలిశారు. ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాం క్షలు తెలియజేశారు. ముస్లిం మైనార్టీ వర్గాలు టీడీపీ నాయకత్వాన్ని బలపరచటం నంద్యాల విజయంలో పాలు పంచుకోవడం శుభపరి ణామమని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు వేమూరి మల్లికార్జునరావు, అర్బన్ అధికార ప్రతినిధి ఆర్.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు షేక్ అల్లావుద్దీన్, సయ్యద్ అల్తాఫ్ సయ్యద్ అస్లాం, షేక్ ఖాజా, ఎ.బెనర్జీ, షేక్ అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


రహదారిపై గోతులు

గోతులమయం..!

కబేళా: హెచ్‌బీ కాలనీకి వెళ్లే రోడ్డు మలుపులో గోతులు పడి ప్రమాదకరంగా మారింది. హెచ్‌బీ కాలనీ సమీపంలో హౌసింగ్ బోర్డు కార్యాలయం మలుపు వద్ద రోడ్డు గోతులమయంగా మారడంతో అందులో వర్షం నీరు చేరి ఉండటంతో వాహన చోదకులు అదుపు తప్పి కింద పడిపోతున్నారు. భవానీపురం శివాలయం నుంచి హెచ్‌బీ కాలనీలోకి రావాలంటే ఇటుగానే వాహనదారులు వస్తారు. కానీ ఈమలుపు వద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు రావాలంటే భయభ్రాంతులు చెందుతు న్నారు. దానికి తోడు కొద్దిపాటి వర్షానికి నీరు చేరడంతో ద్విచక్రవాహనదారులకు గోతులు ఉన్నాయని తెలియక అదుపు తప్పి కింద పడి ప్రమాదల బారిన పడుతున్నారు. కనీసం రెండు నెలలుగా ఇలాగే ఉన్నా దానికి సంబంధించిన అధికార యం త్రాంగం పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు. రాత్రి సమ యంలో వాహనచోదకులు ఈ మలుపులో గుంతలు ఉన్నాయని గమనించకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధి కారులు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కూల్చేసిన మసీదులను పునర్నిర్మించండి

గాంధీనగర్ : రోడ్ల విస్తరణలో భాగంగా కూల్చివేసిన మసీదులను పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ మజ్లిస్ పార్టీ నగర శాఖ సోమవారం ధర్నా చేసింది. గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద జరిగిన ధర్నాలో నేతలు ఎస్.కె.కరీముల్లా, ఎస్.కె. అల్తాఫ్, రెహమాన్, మస్తాన్, జానీ, ఇక్బాల్ తదితరులు నిరసన వ్యక్తం చేశారు. కూల్చివేసిన మసీదులను తిరిగి నిర్మించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

టీడీపీ శ్రేణుల సంబరాలు

వన్‌టౌన్ : పాతబస్తీ భవానీపురం ప్రాంతాల్లో సోమవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మొదటి రౌండ్ నుంచి మెజార్టీ ఓట్లు రావటం టీడీపీ అభ్యర్థి గెలుపు ఖాయమని పార్టీ శ్రేణులు ఆయా ప్రాం తాల్లో టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. పాతబస్తీ తారాపేటలో పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తన కార్యాలయం వద్ద భారీ స్థాయిలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు. భవానీపురం లారీ స్టాండ్ ఆవరణలో 27వ డివిజన్ అధ్యక్షుడు పి.వి. సుబ్బయ్య, స్వాతి సెంటర్ మసీదు రోడ్డులో 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా, భవానీపురం కాంబ్వే రోడ్డులోని టీడీపీ నాయకులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. పాతబస్తీ రమణయ్య కూల్ డ్రింక్ షాపు వద్ద ఎమ్మెల్సీ కార్యాలయం ఇన్‌చార్జ్ కె.రవీంద్ర ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి.


స్వాతి సెంటర్ మసీదు రోడ్డులో

చిట్టినగర్‌లో..

చిట్టినగర్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడాన్ని హర్షిస్తూ పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో టీడీపీ శ్రేణులు సోమవారం కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

30వ డివిజన్ కేటీరోడ్డులో టీడీపీ నాయకులు గుర్రం కొండా ఆధ్వర్యంలో యువకులు బస్సుల్లో , ఆటోల్లో వెళ్లే వారికి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు పోతినేడి లోకేష్, విజయ్, సాధిక్ పాల్గొన్నారు.

వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌లో.....

వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌లో టీడీపీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్. హుస్సేన్ బాషా(బాషి) ఆధ్వర్యంలో మైనార్టీ కార్యాలయం టీడీపీ విజయానికి హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి స్థానికులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాంబాబు, వెంకటేశ్వరరావు తదిరులు పాల్గొన్నారు.

పలుచోట్ల సందడి...

పాతరాజరాజేశ్వరి పేట : నంద్యాల ఎన్నికల్లో భారీ మెజారిటీతో టీడీపీ గెలుపొం దడంతో పలు డివిజన్లలో తెలుగు తమ్ముళ్లు సందడి చేశారు. 41,48,49,50 డివిజన్లలోని టీడీపీ కార్యకర్తలు కేకు కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు 49వ డివిజన్ కార్పొరేటర్ అల్లు జయలక్ష్మి కంసాలి పేటలోని డివిజన్ కార్యాలయం వద్ద కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల వలనే విజయం లభించిందన్నారు.


కేటీరోడ్డులో స్వీట్లు పంచుతున్న టీడీపీ నేతలు


కేకు కోస్తున్న కార్పొరేటర్ జయలక్ష్మి


వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌లో..

తాగునీటి సరఫరాలో అలసత్వం వద్దు

నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్

కార్పొరేషన్ : తాగునీటి సరఫరాలో అలసత్వం వద్దని నగరపాలక సంస్థ కమిషనర్ జె. నివాస్ అధికారులను హెచ్చరించారు. నగర పర్యటనలో భాగంగా సోమవారం 49వ డివిజన్‌లోని పాతరాజరాజేశ్వరి పేట ప్రాంతాలను సందర్శించారు. పేటలోని జ్యుడిషియల్ కాలనీలో పర్యటిస్తుండగా కలుషిత నీరు సరఫరా అవుతుందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో ఆయన స్వయంగా అక్కడ సరఫరా అయిన నీటి శాంపిల్స్‌ను సేకరించి, ల్యాబ్‌కు పంపించారు. అక్కడ నుంచి వచ్చే రిపోర్టుల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. తాగునీటి విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైల్వే ట్రాక్ వెంట ఉన్న కచ్చా డ్రెయిన్‌ను శుభ్రపరచాలని సూచించారు. అదే విధంగా డివిజన్‌లో మురుగు పారుదల సక్రమంగా లేకపోవడంపై, వాటిని అండర్ గ్రౌండ్ డ్రెయినేజికి అనుసంధానం చేయాలని ఆదేశించారు. అదే విధంగా డివిజన్‌లో జరుగుతున్న డ్రెయిన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మహంకాళమ్మ గుడి రోడ్డులో ఉన్న మట్టిరోడ్డును, సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక కార్పొరేటర్ అల్లు జయలక్ష్మి, సూపరింటెండెంట్ ఇంజనీరు ఆదిశేషు, ఈఈ కె.కోటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాసన్, బయాలజిస్ట్ ఎ. నూక రాజు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


నీటి శ్యాంపిల్స్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ జె.నివాస్



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు మంగళవారం నగరంలో ఉంటారు. పలు డివిజన్లలో కార్యక్రమాలకు హాజరవుతారు. సాయంత్రం ప్రజలకు అందుబాటులో ఉంటారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

మెరక.. మరిచారా..

శివారులో ఖాళీ స్థలాలు ప్రజారోగ్యానికి భంగం కలిగించేలా మారాయి. ఏళ్ల క్రితం కొని అలా వదిలేసిన స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవుల్లా కనిపిస్తున్నాయి. వీటిని మెరక చేయించాలని స్థల యజమానులను వీఎంసీ అధికారులు హెచ్చరిస్తున్నా వారు స్పందించడం లేదు. ఇవి దోమల ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి. దోమలతో కుట్టి వ్యాధులు ప్రబలుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీంతో శివారు ప్రాంతాలు మలేరియా విభాగానికి సవాలుగా మారుతున్నాయి. వీటిని మెరక చేయిస్తే ఈప్రాంతాలు అభివృద్ధి బాట పడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



నందమూరినగర్‌లో అపార్టుమెంట్ల మధ్య ఖాళీ స్థలాలు

అజిత్‌సింగ్‌నగర్ : శివారు చకచకా అభివృద్ధి చెందుతున్నా ఇక్కడ ఉన్న ఖాళీ స్థలాలు ఈ ప్రాంత ఉన్నతికి అవరోధంగా మారుతున్నాయి. ఇన్నర్ రింగ్‌రోడ్డుతో శివారు ప్రాంతాల దశదిశ మారడంతో బహుళ అంతస్తుల భవనాలు ఈ ప్రాంతంలో నిర్మాణాలు జరిగాయి.. జరుగుతున్నాయి. అయితే ఇక్కడ ఉన్న ఖాళీ స్థలాలను మెరకచేయించడంలో ఇటు యజమానులు, అటు కార్పొరేషన్ చిత్తశుద్ధి కనపరచడంలేదు.

వర్షం నీటితో పాటు మురుగు చేరి కొన్ని ప్లాట్లు చెరువులను తలపిస్తుంటే మరి కొన్ని ప్లాట్లలో ముళ్ల చెట్లు, జున్నుగడ్డి పెరిగి అడవులను తలపిస్తున్నాయి. ఇవే స్థానికులకు శాపంగా మారి మలేరియా విభాగానికి సవాల్‌గా మారాయి. అజిత్‌సింగ్‌నగర్ పరిసరాల్లో ప్రయివేట్, కార్పొరేషన్, రైల్వేకు సంబంధించి 8 డివిజన్లలో 5,750 వరకు ఉన్న ఖాళీ స్థలాలు దోమలకు ఉత్పత్తి కేంద్రంగా మారినట్లు కార్పొరేషన్ గుర్తించింది. సింగ్‌నగర్ రైల్వేట్రాక్ వెంట స్థలాలతోపాటు సత్యనారాయణపురం రైల్వే లైన్ తొలగించినప్పుడు రైల్వేకు కార్పొరేషన్ కేటాయించిన స్థలం గడ్డిపాటదారులకు వరంగా ఉంటే స్థానికులకు ఇబ్బందికరంగా మారింది. వీటిని లీజుకు ఇవ్వడంతో రైల్వేకు వచ్చే ఆదాయం అంతంతమాత్రంగా ఉన్నా దోమల స్వైరవిహారంతో ప్రజలకు కొండంత భారమవుతోంది. శ్రీరాం ఎనర్జీ ప్లాంటు, ఎక్సైల్ ఇండస్ట్రీస్, చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్, బయోమిథనైజేషన్ ప్లాంట్ మూసేసి ఏళ్లు గడుస్తున్నా కార్పొరేషన్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు సంబంధిత స్థలాలను డంపింగ్‌యార్డుగా మార్చేయడం ఈ ప్రాంత ప్రజలకు గోరు చుట్టుపై రోకలిపోటులాంటిందే.. నాడు శివారైన సింగ్‌నగర్ పరిసరాల్లో పలు సంస్థల ఉద్యోగులు సొసైటీలుగా ఏర్పడి ప్లాట్లు కొనుగోలు చేశారు. వారిలో అనేక మంది ఇళ్ల నిర్మించుకున్నా కొందరు వాటిని మెరక చేయించలేదు.

మూడు కిలోమీటర్ల మేర..

మూడు కిలోమీటర్ల మేర దోమ స్వైరవిహారం చేస్తుందని మలేరియా అధికారులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో శివారులో ఎటు చూసినా మూడు కిలో మీటర్ల మేర స్థలాలు నిరూపయోగంగా ఉండటంతో వాటిని దోమలు ఆవాసంగా మార్చుకున్నాయి. పదేళ్లుగా శివారులో తరచూ వ్యాధులు ప్రబలుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నా శాశ్వత పరిష్కారం చూపడం లేదు. దోమల నివారణకు వీఎంసీ కంటే ప్రజలే ఎక్కువ ఖర్చు చేస్తున్నట్లున్నారు. ఎందుకంటే రాత్రి పూట ఏ దుకాణం వద్ద చూసినా మస్కిటో కాయిల్స్ కొనుగోలు చేసే వారు కనిపిస్తుంటారు. దోమల నివారణ చర్యల్లో అధికారులు తీరు అంతంతమాత్రంగా ఉంది. ఖాళీ స్థలాల్లో ఆయిల్‌బాల్స్ ఏర్పాటు చేయడం, స్ప్రే యంత్రాలు మోయలేమంటూ మలేరియా సిబ్బంది డిప్యుటేషన్లపై కార్పొరేషన్ పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలకు అటెండర్లుగా వెళ్లి పోతుండటం గమనార్హం. సింగ్‌నగర్ పరిధిలో మలేరియా విభాగానికి సంబంధించి మొత్తం 60 మంది ఉండగా వీరిలో 13 మంది డిప్యుటేషన్లపై జారుకున్నారు. దీంతో సిబ్బంది కొరత వెంటాడుతోంది.



- పట్టించుకోని స్థల యజమానులు
- కార్పొరేషన్ హెచ్చరికలు బేఖాతర్
- దోమలకు ఉత్పత్తి కేంద్రంగా శివారు
- ఎనిమిది డివిజన్ల పరిధిలో 5,750 ఖాళీ స్థలాలు



ఇందిరానాయక్ నగర్‌లో..

ఇది చేస్తే చాలు..

తొలుత కార్పొరేషన్ తనకు సంబంధించిన స్థలాలు మెరక చేసి, రైల్వే అధికారులకు నోటీసులు పంపించాలి. స్థల యజమానుల సమాచారం సేకరించి వారు మెరక చేయించకపోతే భవిష్యత్తులో ఇళ్ల ప్లాన్లు, మంచినీటి కనెక్షన్లు ఇవ్వబోమని ఆదేశాలు జారీ చేస్తే స్థలాల మెరకకు మోక్షం కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

దిష్టిబొమ్మల్లా హెచ్చరిక బోర్డులు



రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా వేసే కార్పొరేషన్ అధికారులు రోడ్డు వెంట స్థలాలు చెత్త డంపింగ్‌యార్డుల్లా మారుతున్నా పట్టించుకోవడం లేదు. మెరక చేయాలంటూ ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తున్న హెచ్చరిక బోర్డులు దిష్టిబొమ్మలా మారుతున్నాయే కానీ ఉపయోగం ఉండటం లేదు. అధికారులు కఠిన చర్యలు తీసుకుంటేనే మెరక చేస్తారు.

-కె.రామరాజు, వాంబేకాలనీ

పగలు, రాత్రి దోమల విహారం



ఖాళీ స్థలాలు దోమల ఉత్పత్తి కేంద్రంగా మారడంతో పగలు, రాత్రి ఇళ్లలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. నివాసాల మధ్య అడవిని తలపించే విధంగా ఉంటున్న ఖాళీ స్థలాల్లో విషకీటకాలు, పాములు చేరుతున్నాయి. ప్రజలపై దోమలు యుద్ధం చేస్తున్నాయి.

-జాస్తి ప్రసాద్, ఆంధ్రపత్రిక కాలనీ

కోదండ రామాలయంలో శ్రీమద్భగవద్గీత పోటీలు

- విజేతలకు బహుమతి ప్రదానం



విజేతలతో పోటీల నిర్వాహకులు

సత్యనారాయణపురం : ముత్యాలంపాడులోని కోదండ రామాలయంలో త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి షష్ట్యబ్ధి, వికాసతరంగిణి రజతోత్సవంలో భాగంగా సోమవారం వికాసతరంగిణి ప్రజ్ఞ ఆధ్వర్యాన అర్బన్ శ్రీమద్భగవద్గీత పోటీలు జరిగాయి. వీటిని నాలుగు విభాగాలుగా నిర్వహించారు. ఎల్‌కేజీ నుంచి నుంచి ఒకటో తరగతి వరకూ మొదటి విభాగంగా, రెండు నుంచి నాలుగు వరకూ రెండో విభాగం, ఐదు నుంచి ఏడు వరకూ మూడో విభాగం, ఎనిమిది నుంచి పది వరకూ నాలుగో విభాగంగా పోటీలు జరిగాయి. నగరంలో స్కూల్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. నగరంలోని 60 స్కూళ్లకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి విభాగంలో విజ్ఞాన్ స్కూల్‌కు చెందిన పి.ప్రణిత ప్రథమ స్థానంలో, రెండో విభాగంలో విజ్ఞాన విహార స్కూల్‌కు చెందిన కె.భవిత, మూడో విభాగంలో మహితా పబ్లిక్ స్కూల్‌కు చెందిన డి.సాయిప్రణీత, నాలుగో విభాగంలో నిర్మల హైస్కూల్‌కు చెందిన ఎస్.అజయ్‌కుమార్ ప్రథమ స్థానం సాధించారు. ఈ పోటీల్లో విజేతలు వచ్చేనెల ఒకటో తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించారని తరంగిణి కో-ఆర్డినేటర్ వెంకట్రావమ్మ తెలిపారు. విజేతలకు ఉడయివర్ల స్వామి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వికాసతరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

సమాచారం

● రేపు కానుకల లెక్కింపు



సత్యనారాయణపురం : శివాలయం వీధిలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని హుండీల్లో కానుకలను 30వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షంలో లెక్కిస్తున్నామని ఈవో పి.వి.కె సీతారావమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లెక్కింపులో పాల్గొనాలనుకునే భక్తులు కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవాలని, వచ్చేవారు సంప్రదాయ దుస్తులు ధరించాలని సూచించారు.

● కొబ్బరి చిప్పల వేలం

కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో దేవతా మూర్తుల వద్ద భక్తులు వదిలిన కొబ్బరి చిప్పలను పోగు చేసుకొనేందుకు ఆలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం 11గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నామని ఈవో సీతారావమ్మ తెలిపారు. వేలం పాటలో పాల్గొనాలనుకొనే వారు రూ.5000 డిపాజిట్ చేసి పాల్గొనాలని సూచించారు. వివరాలకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని వివరించారు.

కూల్చేసిన మసీదులను పునర్నిర్మించండి

గాంధీనగర్ : రోడ్ల విస్తరణలో భాగంగా కూల్చివేసిన మసీదులను పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ మజ్లిస్ పార్టీ నగర శాఖ సోమవారం ధర్నా చేసింది. గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద జరిగిన ధర్నాలో నేతలు ఎస్.కె.కరీముల్లా, ఎస్.కె. అల్తాఫ్, రెహమాన్, మస్తాన్, జానీ, ఇక్బాల్ తదితరులు నిరసన వ్యక్తం చేశారు. కూల్చివేసిన మసీదులను తిరిగి నిర్మించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు పక్కనే కాంక్రీట్ దిమ్మెలు



నూజివీడు రహదారి పక్కన దిమ్మెలు

పాయకాపురం : పాయకాపురంలో నూజివీడు రహదారి పక్కన భారీ కాంక్రిట్ దిమ్మెలు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. ఏవీఎస్‌రెడ్డి రోడ్డు నుంచి కండ్రిక కాలనీ ముఖద్వారం వరకు రోడ్డుకు ఎడమవైపు సుమారు కిలోమీటరు మేర ఉన్న కాంక్రిట్ దిమ్మెలు ఉన్నాయి. ఏడాది క్రితం స్థానికంగా రూ.1.50కోట్లతో ఔట్ ఫాల్ డ్రెయిన్ నిర్మించారు. పనుల్లో భాగంగా పాత డ్రెయిన్‌ను తొలగించి కొత్తది నిర్మించాల్సి ఉంది. దీంతో కాల్వలను పూర్తిగా తొలగించారు. వీటికి సంబంధించి కాంక్రిట్ దిమ్మెలను రోడ్డు పక్కనే పడవేశారు. తర్వాత వాటిని తొలగించకుండా వదిలేశారు. వాహనాలు అదుపు తప్పి మార్జిన్ దిగితే పరిస్థితి ఏంటని ఇప్పటికైనా వాటిని తీయించాలని స్థానికులు కోరుతున్నారు.

పగిలిపోతోందండి.. కల్వర్టు



ఫైర్‌స్టేషన్ రోడ్డులో కల్వర్టు

పాయకాపురం : ప్రకాష్‌నగర్ ఫైర్ స్టేషన్‌రోడ్డులో కాలువపై కల్వర్టు పగిలిపోతోంది. ఇనుప చువ్వలు బయటపడుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. స్థానికంగా కాలువలపై కల్వర్టులు నిర్మించి ఏడాది గడవకముందే ఇలా పగిలిపోవడంపై వాటి నాణ్యతను పలువురు ప్రశ్నిస్తున్నారు. భారీ వాహనాలు కూడా రాని ఈ ప్రాంతంలో ఇలా జరగడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణం కల్వర్టుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఆటలకూ సమయం కేటాయించండి


బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

సత్యనారాయణపురం : చదువుతోపాటు ఆటలకూ సమయం కేటాయించాలని ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.జి.పి కుమార్ అన్నారు. దుర్గాపురం టీవీఆర్ పాఠశాల విద్యార్థులు బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ కలిదిండి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ జిల్లాటీమ్ (16 ఏళ్లు) సెలక్షన్స్‌కి టెన్త్ విద్యార్థులు కె.మౌనిక, ఎ.రామాంజనేయులు, స్టాండ్‌బైగా కె.భవాని ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ జె.వెంకటేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నంద్యాల' విజయం.. నగరంలో విజయోత్సవం


ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండ వేస్తున్న ఎమ్మెల్యే ఉమా, కార్పొరేటర్లు శివరంజని, నాగశేషారాణి తదితరులు


లెనిన్‌సెంటర్‌లో మిఠాయిలు పంచుతున్న నేతలు


టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ జగదీష్ ఆధ్వర్యాన కార్యకర్తల సందడి

విజయవాడ సెంట్రల్ : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘనవిజయం సాధించడంతో నగరంలో టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. చంద్రబాబు చేసిన అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని నేతలు పేర్కొన్నారు. ఫలితాలు వచ్చిన వెంటనే టీడీపీ శ్రేణులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. సూర్యారావుపేటలోని టీడీపీ కార్యాలయం వద్ద అర్బన్ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు, 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. టీడీపీ అనుబంధ సంఘాల అర్బన్ అధ్యక్షుడు కోగంటి రామారావు, అర్బన్ జాయింట్ సెక్రటరీ తుమ్మలపెంట శ్రీనివాస్, డివిజన్ సెక్రటరీ చింతా దుర్గారావు, బీసీ సెల్ నేత దాకరపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

● టీఎన్‌టీయూ ఆధ్వర్యాన సోమవారం లెనిన్ సెంటర్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టి.ఎన్.టి.యు. అర్బన్ అధ్యక్షుడు రఘురామరాజు, కోగంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

బొండా ఉమా ఆధ్వర్యాన

గుణదల/మాచవరం : నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం సాధించడంతో సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా ఆధ్వర్యాన పలుచోట్ల విజయోత్సవాలు జరిగాయి. ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఎన్‌టీఆర్ విగ్రహానికి బొండా ఉమా పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నంద్యాలలో టీడీపీ గెలుపుతోనైనా వైసీపీ నేతలు తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే ఉమా హితవు పలికారు. ఆయన ఏలూరు రోడ్డులో ప్రయాణిస్తున్న వారిని ఆపి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఒకటో డివిజన్ కార్పొరేటర్ పిన్నమనేని శివరంజని, ఐదో డివిజన్ కార్పొరేటర్ కంచర్ల నాగశేషారాణి, టీడీపీ సీనియర్ నేత గన్నే వెంకటనారాయణ ప్రసాద్(అన్నా) తదితరులు పాల్గొన్నారు.

● **గాంధీనగర్ :** గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే బొండా ఉమా కార్యాలయంలో తెలుగు యువత రాష్ట్ర నేతలు మిఠాయిలు పంచుకున్నారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పోలవరపు చంద్రబాబు ఆధ్వర్యాన కార్యకర్తలు, అభిమానులు సందడి చేశారు. బీసీ నేతలు టి.పుల్లయ్య, ప్రసాద్, తిరుపతి, రాము తదితరులు పాల్గొన్నారు.

● **అజిత్‌సింగ్‌నగర్ :** నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో సెంట్రల్ టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పైపులరోడ్డు సెంటర్‌లో మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో టీడీపీ 55వ డివిజన్ అధ్యక్షుడు చాగర్లమూడి శ్రీనివాసరావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పిరియా సోమేశ్వరరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

● 53వ డివిజన్ టీడీపీ నేతలు రామకృష్ణాపురంలో సంబరాలు చేసుకున్నారు. టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు గంటా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షుడు గొట్టుముక్కల శేషంరాజు, డివిజన్ నేతలు ఫణికుమార్, కొండా తదితరులు పాల్గొన్నారు.

● **పాయకాపురం :** నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు ఆ పార్టీ నేతల్లో ఆనందోత్సాహాలను నింపింది. సోమవారం టీవీల్లో పార్టీ గెలుపు ప్రకటన వెలువడిన వెంటనే పాయకాపురం ప్రాంతంలోని దేశం నేతలు రోడ్లపైకి వచ్చి సంబరాలు జరుపుకున్నారు.

● కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ నందెపు జగదీష్ ఆధ్వర్యాన ప్రకాష్‌నగర్ సెంటర్‌లో సంబరాలు జరిగాయి. 57వ డివిజన్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన నాయకులు బాణసంచా కాల్చారు.

● రాజీవ్‌నగర్‌లో నేతలు పైడి శ్రీను, డివిజన్ అధ్యక్షుడు మోతుకూరి ఖాసిం ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేతలకు మిఠాయిలు పంచారు.

● **మధురానగర్ :** 44వ డివిజన్ టీడీపీ కార్యాలయం వద్ద కార్పొరేటర్ కాకు మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యాన బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో అర్బన్ టీడీపీ కార్యదర్శి కొండా, అర్బన్ కార్యదర్శి పాములపాటి మాధవ ప్రసాద్, ఆకుల రాము, బాజీ తదితరులు పాల్గొన్నారు

● 45వ డివిజన్‌లో మెయిన్ రోడ్డులో టీడీపీ దిమ్మె వద్ద డివిజన్ డివిజన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు (పి.వి.ఆర్) ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో బాణసంచా కాల్చారు. అర్బన్ ఉపాధ్యక్షుడు ఎస్.పి. యాదవ్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్వర్, ఏఎంజీ మాజీ వైస్ చైర్మన్ సింగం వెంకన్న, డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండా మాలక్ష్మయ్య, కోశాధికారి రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.


44వ డివిజన్ కార్యాలయం వద్ద


రామకృష్ణాపురంలో..


45వ డివిజన్‌లో..

వక్రతుండ మహాకాయ..


బాబూరావు మేడ వద్ద కీర్తనలు పాడుతున్న ప్రియా సిస్టర్స్


రాణాప్రతాప్ వీధిలో ..


సింగ్‌నగర్ రైతుబజార్‌లో అన్నదానం

సత్యనారాయణపురం/అజిత్‌సింగ్‌నగర్ : చవితి పందిళ్లలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సత్యనారాయణపురం, బావాజీ పేట, దుర్గాపురం, ముత్యాలంపాడు, శ్రీనగర్ కాలనీలో వినాయకుడు కొలువు దీరాడు. రాణాప్రతాప్ వీధిలోని పందిరిలో నిర్వాహకులు దీనదయాళ్, ప్రసాద్, జి.సుమాదేవి, ఉదయరవికిరణ్, ఫణి, మహాలక్ష్మి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యనారాయణపురం రామమందిరం వీధిలో చిలువేరు శ్రీను ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యాన, శ్రీనగర్ కాలనీ ఒకటో లైన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు కొండామాలకొండయ్య, దేవరపు మాల్యాద్రి పూజలు చేశారు.

● అజిత్‌సింగ్‌నగర్ రైతుబజార్‌లో వినియోగారులు, స్థానికులకు రైతులు అన్నదానం చేశారు. రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ బి. శ్రీనివాసరావు రైతుబజార్‌లో గణనాథుడికి పూజలు చేసి, అన్నదానం ప్రారంభించారు.

● **విజయవాడ కల్చరల్ :** సత్యనారాయణపురం బాబూరావు మేడ వద్ద సోమవారం గణేష్ ఉత్సవాలలో ప్రియా సిస్టర్స్ ఆలపించిన భక్తి కీర్తనలు ఓలలాడించాయి. కప్పగంతుల హరిప్రియ, షణ్ముఖప్రియ 15 కీర్తనలు ఆలపించారు.



ఎమ్మెల్యే డైరీ

గద్దెరామ్మోహన్ మంగళవారం సీఎం ఇంటి వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే కాకినాడ ఎన్నికలపై జరిగే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మంగళ వారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9985411602



కృష్ణలంక గుండుకోటయ్య వీధిలో
వినాయకునికి శాకాంబరీ అలంకారం

శాకంబరీ అలంకారంలో గణనాథుడు

కృష్ణలంక : కృష్ణలంక గుండుకోటయ్య వీధిలోని వినాయక చవితి పందిరిలో గణనాథునికి సోమవారం నిర్వాహకులు శాకం బరీ (కూరగాయలతో) అలంకారాన్ని చేశారు. చల్లా గణేష్, మాధవి, వెన్నా శంకరరావు, విజయలక్ష్మి, ఉండి రవి, గంగాభ వానీ దంపతులు లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలు, పూజలతో ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చల్లా గణేష్ తెలిపారు. అనంతరం మహిళలు విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ పారాయణ చేశారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



పంటకాల్వ రోడ్డు మధ్యలో ధ్వంసం చేసిన డివైడర్

నడక దారి కోసం డివైడర్ ధ్వంసం

పటమట : ఫన్‌టైమ్స్ రోడ్డు ఎదురుగా, పంటకాల్వ రోడ్డు మధ్యలోని డివైడర్‌ను నడకదారి కోసం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో వర్షం కురిసినప్పుడల్లా డివైడర్ మధ్య లోని మట్టి నీటితోపాటు జారి రోడ్డుపై చేరుతోంది. డివైడర్ ధ్వంసం చేసిన సమీపంలోనే కుడి, ఎడమ వైపున నడక దారి కోసం కార్పొరేషన్ అధికారులు ఇంతకుముందే డివైడర్ కట్ చేశారు. అయినప్పటికీ అవసరంలేకున్నా తిరిగి ధ్వంసం చేయ డంపై స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డుకు అడ్డుగా బిల్డింగ్ మెటీరియల్

భారతీనగర్ : కాలనీ అంతర్గత, ప్రధాన రహదారులపై ఇష్టానుసారం బిల్డింగ్ మెటిరీయల్ అడ్డుగా వేయడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరెన్సీనగర్ కాలనీ లోని సరిహద్దు రోడ్డులో బిల్డింగ్ మెటిరీయల్‌ను రోడ్డుపై అడ్డుగా వేశారు. ఈ రోజుల తరబడి నిల్వ వుండడంతో వాహనాల రాక పోకలకు ఇబ్బందిగా వుందని వాహనదారులు వాపోతున్నారు. లక్షలు పెట్టి రోడ్లను నిర్మించేది ప్రజల కోసం తప్ప బిల్డింగ్ మెటీ రియల్ వేయడానికి కాదని పలువురు విమర్శిస్తున్నారు. అధికా రులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలు

పటమట : నంద్యాలలో ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టారని కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ అన్నారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సోమవారం ఆయన బాణాసంచ కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, నజీర్ హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు అన్నాబత్తుని బాబి, పాలడుగు దుర్గాప్రసాద్, మెరకనపల్లి నాగేశ్వరరావు, కోనేరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లో...

అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కార్యాలయంలో సోమవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ కేక్ కట్‌చేసి పారీ నేతలు, కార్యకర్తలకు పంచారు. కార్యాలయం ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్.కె.నజీరు, సహేరాభాను, దాసరి మల్లీశ్వరి, ముమ్మనేని ప్రసాద్, గద్దె ప్రసాద్, చలసాని రమణ, శాయన సత్యనారాయణ పాల్గొన్నారు.

కృష్ణలంకలో...

కృష్ణలంక/రాణిగారితోట : కృష్ణలంకలోని పలు డివిజన్లలో నంద్యాల ఉప ఎన్నిక విజ యోత్సవ సంబరాలను టీడీపీ నేతలు, కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాణిగారితోట సెంటర్‌లో 15, 16 డివిజన్లలో టీడీపీ నేతలు ఇస్త్రం దానియేలు, వేముల దుర్గారావు, ఎం.పీరుబాబు అధ్వర్యంలో స్వీట్లు పంచి టపాసులు కాల్చారు. కార్యక్రమంలో ఎస్.కె.బాజి, ముని పోలిపల్లి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, బలగాని శ్రీను, కొండా గురవయ్య, ఉప్పు ప్రసాద్, సిహెచ్.బుచ్చిబాబు పాల్గొన్నారు.

రాణిగారితోట పార్టీ కార్యాలయం వద్ద ...

రాణిగారితోట పార్టీ కార్యాలయం వద్ద పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆరేపల్లి వెంకటేశ్వర రావు అధ్వర్యంలో నేతలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పి.వెంక టేశ్వరరెడ్డి, కొక్కిరి తిరుపతయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సత్యం హోటల్ సెంటర్ వద్ద...

సత్యం హోటల్ సెంటర్ వద్ద పార్టీ డివిజన్ అధ్యక్షుడు వేములపల్లి రంగారావు, నేతలు తుర్లపాటి మల్లేశ్వరరావు అధ్వర్యంలో స్వీట్లు పంచి టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గొరిపర్తి నర్సింహారావు మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి మొగ్గుచూపారన్నారు. కార్యక్రమంలో వల్లూరు మధు, వెన్నా శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

వాసవీ సేవా సంఘం అధ్వర్యంలో...

కృష్ణలంక వాసవీ సేవా సంఘం అధ్వర్యంలో సభ్యులు మిఠాయిలు పంచిపెట్టారు. రేపాల నాగేశ్వరరావు, చేగు తిరుపతిరావు కార్పొరేటర్‌కు మిఠాయి తినిపించారు. కార్యక్ర మంలో పోడూరి పవన్, నందమూరి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలు తెలుగుదేశం వెంటే...

మొగల్రాజపురం : మొగల్రాజపురం బందిలదొడ్డి వద్ద ఏడో డివిజన్ కార్పొరేటర్ దొమ కొండ జ్యోతి ఆధ్వర్యంలో నంద్యాల ఉప ఎన్నిక విజయోత్సవం జరిగింది. వేడుకల్లో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ అర్బన్ నేతలు గుమ్మడి గురుప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, నాగుమోతు రాజా, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికే ప్రజలు జై కొట్టారు : కార్పొరేటర్ దేవినేని అపర్ణ

భారతీనగర్ : నంద్యాల ఉప ఎన్నికల్లో అభివృద్ధికే ప్రజలు జై కొట్టారని కార్పొరేటర్ దేవినేని అపర్ణ అన్నారు. రెండో డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ సర్వీస్‌రోడ్డు, రామవ రప్పాడురింగ్ సెంటర్‌లోని ఇన్‌హోటల్ వద్ద సోమవారం టీడీపీ నేతలు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకుని, మిఠాయిలు పంచిపెట్టారు. తెలుగు యువత దేవినేని చంద్రశే ఖర్ ఆధ్వర్యంలో విజయుత్సవ వేడుకలు జరిగాయి. కాలనీ సెక్రటరీ యలమంచిలి రాజేష్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ దేవినేని అపర్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో యల మంచలి రాజేంద్రప్రసాద్, యలమంచలి రాజేష్, గల్లా సదాశివరావు, దాసరి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చేసిన అభివృద్ధే : అర్బన్ ఉపాధ్యక్షుడు గొల్లపూడి



గొల్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో
బాణాసంచా కాలుస్తున కార్యకర్తలు

ఆటోనగర్ : నంద్యాలలో విజయా నికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధేనని టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావు అన్నారు. ఏపీఐఐసీ కాలనీలో విజయో త్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్ర మంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివ రావు, తెలుగుయువత ఉపాధ్యక్షుడు బెజవాడ నజీర్, తెలుగు మహిళ అధ్య క్షురాలు చలసాని రోజా పాల్గొన్నారు.



అశోక్‌నగర్ టీడీపీ కార్యాలయంలో
కేక్ కట్ చేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ



రామవరప్పాడురింగ్ ఇన్ హోటల్ వద్ద
తెలుగుయువత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు



సంబరాలు చేసుకుంటున్న కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, తదితరులు



మెట్లబజారులో రిక్షా కార్మికునికి స్వీటు తినిపిస్తున్న
కార్పొరేటర్ నర్సింహారావు, పక్కన వాసవీ సంఘ సభ్యులు



బందెలదొడ్డి వద్ద కేక్ కట్ చేస్తున్న టీడీపీ నేతలు

బాబోయ్! ఎంత కంపో....

మాచవరం : గుణదల గంగిరెద్దుల దిబ్బ హనుమంతుని దేవాలయం వద్ద ఉన్న డంపర్ బిన్ నిండి దుర్గంధం వెదజల్లుతోంది. కార్పొరేషన్ సిబ్బంది వీధుల్లో సేకరించిన చెత్తను బిన్‌లో వేయకుండా పక్కన వేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతం దుర్గంధం వెదజల్లుతోంది. సమీపంలోనే ఉన్న ఆంజనేయ స్వామి గుడికి వచ్చే భక్తులు దుర్గంధం భరించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపర్‌బిన్‌లోని చెత్తను వెంటనే తొలగించాలని కోరుతున్నారు.



నిండిన డంపర్‌బిన్



అసోసియేషన్‌సభ్యులతో మాట్లాడుతున్న నగర కమిషనర్ నివాస్

వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయండి

● నగర కమిషనర్ నివాస్

కార్పొరేషన్ : కృష్ణానది పరీవాహక ప్రాంతమైన పద్మావతి ఘాట్ వద్ద వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ జె.నివాస్ ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా సోమవారం అమరావతి వాకర్స్ అండ్ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వాకింగ్ విధానాన్ని పరిశీలించారు. కనదుర్గమ్మ వారధి అవతల వైపు ఉన్న బెజవాడ క్లబ్ నుంచి వాకింగ్ చేస్తూ వ్యర్థాలు ఏరి వేయడంలో భాగస్వాములయ్యారు. బహిరంగ ప్రాంతాల్లో మల మూత్ర విసర్జనను నిషేధిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తెచ్చారు. కమిషనర్ వారిని అందుకు అభినందించారు. అధికసంఖ్యలో విజయవాడ నుంచి వచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు. వాకర్స్‌కు అందుబాటులో బస్‌స్టేషన్ ఎదురుగా పద్మావతి ఘాట్‌లో మొదటగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అజయ్ కాట్రగడ్డ, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ప్రదీప్‌కుమార్, పుండరీకాక్షుడు పాల్గొన్నారు.



కోటేశ్వరరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

కమ్యూనిస్టు నేత అనిరెళ్ల మృతి

రాణిగారితోట : సీనియర్ కమ్యూనిస్టు సభ్యుడు అనిరెళ్ల కోటేశ్వరరావు (75) సోమవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని మాజీఎమ్మెల్యే షేక్ నజర్‌వలీ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన మృతి తీరనిలోటని అన్నారు. మృతదేహానికి 15వ డివిజన్ పార్టీ కార్యదర్శి ప్రభాకరావు, ఇతర సభ్యులు నివాళులర్పించారు.

15న ఐలా పాలక కమిటీ సమావేశం

ఆటోనగర్ : ఐలా మేనేజింగ్ కమిటీ సమావేశం సెప్టెంబరు 15వ తేదీ నిర్వహించాలని పాలకవర్గం నిర్ణయించింది. సమావేశంలో ప్రధానంగా ఐలా పరిపాలన భవనం నిర్మాణానికి స్థలం కేటాయింపు, పోలీస్‌స్టేషన్ రోడ్డు నిర్మాణం, ఆటోనగర్ అభివృద్ధికి తీసుకోవాల్సినచర్యలు, అజెండాలోని అంశాలు చర్చించనున్నారు.

వసతి గృహానికి మెరుగులు

విజయవాడ : గుణదల గంగిరెద్దుల దిబ్బ బాలుర వసతి గృహానికి రంగులు వేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నాలుగు రోజుల్లో రంగులు వేసే ప్రక్రియ పూర్తి చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. వాటితోపాటు వసతి గృహం గదుల్లో అదనంగా ట్యూబులైట్లు ఏర్పాటు చేసి కార్పొరేట్ తరహాలో ఆధునీకరించాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నివసతి గృహాల అభివృద్ధికి దాతల సహకారం తీసుకొని ఆధునీకరణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



కమర్షియల్ టాక్స్ కాలనీ సూపర్‌మార్కెట్ రోడ్డులో వర్షంనీరు



పూడుకు పోయిన కాల్వలు

కదలని మురుగుతో ఇక్కట్లు

● కమర్షియల్ టాక్స్‌కాలనీ వాసుల ఇబ్బందులు

భారతీనగర్ : కాల్వలు వ్యర్థాలతో నిండిపోవడంతో కమర్షియల్ టాక్స్‌కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ గురునానక్ రోడ్డు సమీపంలో ఉంది. కాలనీలో మురుగు,వర్షం నీరు మళ్లించడానికి కాల్వలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మురుగుకాల్వ రోడ్డును సిమెంట్‌రోడ్డుగా నిర్మించారు. ఆ సమయంలో కాల్వలోని తూములు పూడుకుపోయాయి. కాలనీ అంతర్గత రోడ్డులోని కాల్వలు కూడా మట్టితో నిండిపోయాయి. దీం తో చిన్నిపాటి వర్షానికే రోడ్డు జలమయమవుతోంది. నీరు వెళ్లే దారిలేక రోజుల తరబడి నిల్వ వుండి, దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు కూడా దాడి చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ విషజ్వరాలు వస్తాయోనని భయపడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రిఫరెన్స్ కోడ్ తప్పనిసరిగా తెచ్చుకోవాలి

● నాగార్జున వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ నరసింహాశర్మ



సదస్సులో ప్రసంగిస్తున్న నరసింహ శర్మ

లబ్బీపేట : సిద్ధార్థ మహిళ కళాశాలలో సోమవారం ఫ్యాక్టరీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జున యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వి.నరసింహాశర్మ హాజరయ్యారు. 'ఇంపార్టెన్స్ ఆఫ్ నాక్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ది రిజర్వ్‌డ్ నాక్ ఫార్మెట్' అంశంపై నూతనంగా రూపొందించిన విధానాలపై ప్రసంగించారు. నాక్ కొత్త ఆన్‌లైన్ ఫార్మెట్ విధానాన్ని జూలై 2017 నుంచి అమలు పరిచారని, ముందుగా ఏఐఎస్‌హెచ్‌ఐలో ప్రిఫరెన్స్ కోడ్‌లను తప్పనిసరిగా తెచ్చుకోవాలని సూచించారు. ఈ ఏడాదిలోనే ఐక్యూఏకు అప్లై చేసుకోవచ్చని అది కూడా మే, జూన్, నవంబరు, డిసెంబరు నెలల్లో రెండుసార్లు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కన్వీనర్ ఎం.సరళాదేవి, సభ్యులు పాల్గొన్నారు.



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ బ్రాంచి అధ్యక్షుడు కేశవరావుబాబుకు జ్ఞాపిక అందజేస్తున్న డాక్టర్ సమరం, చెన్నుపాటి విద్య

నేత్రదానం ప్రతి ఒక్కరి చివరి కోరిక కావాలి

బెంజ్‌సర్కిల్ : నేత్రదానం ప్రతి ఒక్కరి చివరి కోరిక కావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.కేశవరావు బాబు అన్నారు. స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం వాసవ్య మహిళా మండలిలో నేత్రదాన అవగాహన ప్రదర్శన శాల ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేత్రదానం విషయంలో అపోహలు వీడి నల్లగుడ్డు అంధత్వ నివారణకు ముందుకు రావాలన్నారు. నేత్రదానం మనిషిలోని మానవత్వానికి ప్రతీక అన్నారు. నేత్రదానం పక్షోత్సవాల్లో భాగంగా ఈనెల 30న వ్యాసరచన, 31న పెయింటింగ్, సెప్టెంబరు రెండో తేదీన క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సమరం తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య పాల్గొన్నారు.



సమీక్ష చేసిన విద్యార్థి నాగవంశిని సత్కరిస్తున్న గుమ్మా సాంబశివరావు, విజయబాబు తదితరులు

ప్రపంచ మార్పునకు ప్రేమే కారణం

● లయోల కళాశాల డిగ్రీ విద్యార్థి నాగవంశి

విజయవాడ కల్చరల్ : ప్రపంచ మార్పునకు ప్రేమే కారణమని, మనల్ని మనం తెలుసుకోవడమే జీవితమని ఆంధ్ర లయోల కళాశాల డిగ్రీ విద్యార్థి ఎన్.నాగవంశి అన్నారు. కళాశాలలో ప్రతినెలా నిర్వహించే పుస్తక సమీక్షలో భాగంగా సోమవారం డాక్టర్ జిడ్డు కృష్ణమూర్తి రచించిన 'థింక్ ఆఫ్ దిజ్ థింగ్స్' పుస్తకంపై సమీక్ష నిర్వహించారు. నాగవంశి చక్కని సమీక్ష చేసి ప్రశంసలందుకున్నాడు. 27 అధ్యాయాలుగా ఉన్న ఈ పుస్తకం ఏడు ప్రధానాంశాలుగా విభజించవచ్చని, ప్రేమ, స్వేచ్ఛ, పేదరికం, జీవితం, విద్య, కోరికలు, సంతోషం, విప్లవం అంశాలుగా ప్రస్తావిస్తూ రచన సాగిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మా సాంబశివరావు విద్యార్థి నాగవంశిని అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కె.వి.విజయబాబు, జి.ఎ.ప్రసాదరావు, బి.వెంకటేశ్వరరావు, తుమ్మల శ్రీకుమార్ పాల్గొన్నారు.